RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:258 హైదరాబాద్, గురువారం, 15 మే 2025 పేజీలు: 12 వెల: 1.00

## పాక్ ఆర్మీ కుంభస్థలంపై దాడి వెనుక..

## ఐఏఎఫ్ చీఫ్ వ్యూహం..

పాక్ మిలిటరీకి కుంభస్థలం వంటిది రావల్పిండి సమీపంలోని చక్లాలా స్థావరం. ఇక్కడి ఆర్మీ చీఫ్ ప్రధాన కార్యాలయంతోపాటు.. వాయుసేన బేస్ కూడా ఉంది. దీనికి అత్యంత సమీపంలోనే కీలకమైన న్యూక్లియర్ ప్లానింగ్ కమాండ్ కూడా ఉంది. ఇలాంటి చోట భారత వాయుసేన దాడి చేసి.. పాక్ నైతిక స్థైర్యాన్ని తుత్తునియలు చేసింది.



సైనిక నగరమైన రావల్పిండి పేలుళ్లతో కంపించిపోయింది. క్షిపణులు, విమానాల హోరుతో అక్కడున్నవారు కంపించిపోయారు. ఇక్కడ మొత్తం మూడు ప్రదేశాలపై భారత్ క్షిపణులు, డ్రోన్లు విరుచుకుపడినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారని ఆంగ్ల వార్తా సంస్థ రాయిటార్స్ కథనంలో పేర్కొంది. రెండు భవనాల పైకప్పులు, ఓ రీఫ్యూయలర్ ట్యాంకర్ హ్యాంగర్‌ను క్షిపణులు తాకినట్లు చెబుతన్నారు. ఆ సమయంలో అక్కడి విమానం గాల్లో ఉందని అంటున్నారు. ఈ దాడి జరిగిన ప్రదేశానికి పాక్ న్యూక్లియర్ ప్లానింగ్ విభాగం కేవలం మైలు దూరం మాత్రమే ఉంది. భారత వాయుసేన ఈ దాడికి బ్రహ్మోస్ క్షిపణిని వినియోగించి ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ దాడి తీవ్రతకు పాక్ ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్ బంకర్‌లో మూడు గంటలపాలు తలదాచుకోవాల్సి వచ్చిందట. ప్రస్తుతం ఆయన అధికారిక నివాసాన్ని కూడా ఓ సేఫ్ హౌస్‌కు మార్చుకోవాల్సి వచ్చిందని ప్రచారం జరుగుతోంది.

రావల్పిండిలోని నూర్‌ఖాన్ వైమానిక స్థావరంపై దాడికి సంబంధించిన ప్లానింగ్‌ను ఎయిర్ ఫోర్స్ చీఫ్, ఎయిర్ చీఫ్‌మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ (ఏపీ సింగ్) స్వయంగా పర్యవేక్షించారట. ఆయన ప్లానింగ్‌కు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు సమాచారం.

ఈ దాడికి వ్యూహాన్ని అమలు చేయడానికి అవసరమైన పైలట్లను ఏపీ సింగ్ స్వయంగా ఎంపిక చేశారు. ఇక దాడికి సంబంధించిన నియమనిబంధనలు వారికి స్పష్టంగా వెల్లడించి దాడికి పంపారట.

శనివారం అర్ధరాత్రి దాటాక 2 గంటల సమయంలో పాక్

అమర్‌ప్రీత్‌కు ఘనమైన చరిత్ర

1964లో జన్మించిన అమర్ ప్రీత్ సింగ్ 1984లో వాయుసేనలో పైలట్‌గా చేరారు. ఆయన నేషనల్ డిఫెన్స్ అకాడమీ, డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్, నేషనల్ డిఫెన్స్ కాలేజీల్లో విద్యాభ్యాసం చేశారు. ఆయన క్వాలిఫైడ్ ఇన్‌స్ట్రక్టర్. అంతేకాదు టెస్ట్ పైలట్‌గా కూడా పనిచేశారు. మొత్తం 5,000 ఫ్లయింగ్ అవర్స్ అనుభవం ఆయన సొంతం.

వాయుసేనలో ఆయన 40 ఏళ్ల కెరీర్‌లో వివిధ రకాల కీలక బాధ్యతలను నిర్వహించారు. మాస్కోలో చేపట్టిన మిగ్-29 విమానాల అప్‌గ్రేడ్ ప్రాజెక్టులో కీలక భూమిక పోషించారు. ఇక తేజస్ విమానాల పరీక్షల సమయంలో నేషనల్ ఫ్లైట్ టెస్ట్ సెంటర్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేశారు.

## అణ్వస్త్ర బెదిరింపులకు వ్యతిరేకం: కేంద్రమంత్రి జైశంకర్



ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై భారత్ ఇప్పటికే దౌత్య చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు దాయాది )పై ద్వైపాక్షికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత్ సిద్ధమైంది. ఈ క్రమంలోనే కేంద్రం పలు దేశాల రాయబారులు, విదేశాంగమంత్రులకు ప్రత్యేక బ్రీఫింగ్ ఇస్తోంది. ఇందులో భాగంగా కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఆపరేషన్ సిందూర్‌పై ఆస్ట్రియా విదేశాంగశాఖ మంత్రి బీట్ మెయిన్ల్-రైసింగర్‌తో ఫోన్‌లో చర్చలు జరిపారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడుల గురించి మాట్లాడుతూ..ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం సహించబోదని స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి, అణ్వస్త్ర బెదిరింపులకు వ్యతిరేకమనే అంశాలపై ఇరువురు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు జైశంకర్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం గురించీ తాము చర్చలు జరిపినట్లు వెల్లడించారు.

ఇందులో భాగంగానే మంగళవారం జైశంకర్ ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్‌తోనూ ఫోన్‌లో మాట్లాడారు. భారత్ ఉగ్రవాదాన్ని ఏ మాత్రం సహించదని వారికి తెలియజేశారు. ఇతర ప్రపంచ దేశాల ప్రతినిధులతో చర్చించారు. పాక్‌పై మిలిటరీ చర్యకు కారణాలు చెప్పి.. మద్దతు కొనసాగించాలని కోరారు.

ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్‌పై భారత్ చేపట్టిన చర్యల గురించి చైనా, అమెరికా, జపాన్, జర్మనీ, యూకే, రష్యా వంటి 70 దేశాల దౌత్యాధికారులకు భారత్ వివరించింది. ఉగ్రవాద నిర్మూలనలో భారత్ వేసిన ముందడుగు, అనంతరం చోటుచేసుకున్న పరిణామాల వివరాలను వారికి తెలియజేసింది.

## రాహుల్.. మీకు ఆ కంపెనీతో రహస్య ఒప్పందం ఉందా

హైదరాబాద్, మే 14: రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌మరోసారి విరుచుకుపడ్డారు. మిస్ వరల్డ్ పోటీలో పాల్గొంటున్న వారి పర్యటన కోసం పేదల ఇళ్లు కూల్చుతున్నారంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ విధానంపై ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి (సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పలు ప్రశ్నలు సంధించారు కేటీఆర్. వరంగల్‌లో కూల్చివేతలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన... అందాల పోటీల కోసం పేదల ఇళ్లను ధ్వంసం చేయడమే ప్రజాపాలననా అంటూ ఫైర్ అయ్యారు.

వరంగల్‌లో దారి వెంట ఇళ్ల ధ్వంసంపై కేటీఆర్ మండిపడ్డారు. కూల్చివేతలకు సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేసిన కేటీఆర్.. దీనికి సంబంధించి రాహుల్ గాంధీకి పలు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ప్రభుత్వ అమానవీయ చర్యలపై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'హలో రాహుల్ గాంధీ, బుల్డోజర్ కంపెనీలతో మీకేమైనా రహస్య ఒప్పందం ఉన్నదా. ప్రతిరోజూ పేదల ఇళ్లతో పాటు వారి జీవితాలపై దాడి చేయడం ఏమిటి. అందాల పోటీల కోసం పేదవారి ఇళ్లను ధ్వంసం చేయడమే ప్రజాపాలననా. రూ.200 కోట్ల ప్రజా సొమ్ము ఖర్చుపెట్టి రాజభవనాల్లో విందులు పెట్టడం ప్రజాపాలనా. పేద ప్రజల జీవితాలు రాక్షస బుల్డోజర్ల కింద నలిగిపోతున్నాయి. పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడిపిస్తున్న సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి' అంటూ మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.





## చారిత్రక ఓరుగల్లులో అందాల భామల సందడి



వరంగల్: ప్రపంచ సుందరి పోటీలో పాల్గొనే సుందరీమణులు బుధవారం చారిత్రక ఓరుగల్లు నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా అతిథులకు తెలంగాణ సంప్రదాయం ప్రకారం బతుకమ్మ, మేళతాళాలతో స్థానిక మహిళలు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సీపీ సన్‌ప్రీత్‌సింగ్, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. రామప్ప ఆలయం వద్ద చీరకట్టులో మెరిసిన అందాల భామలు గ్రూప్ ఫొటో షూట్‌లో పాల్గొన్నారు. రామప్ప ఆలయ విశిష్టతను టూరిజం గైడ్లు వారికి వివరించారు. అంతకుముందు హరిత కాకతీయ వద్ద మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు రెండు బృందాలుగా ఏర్పడి వరంగల్ నగరంలో పర్యటిస్తున్నారు.

భారీ పోలీసు భద్రత

మిస్ వరల్డ్ పోటీదారుల పర్యటన నేపథ్యంలో సుమారు వెయ్యి మంది పోలీసులతో భారీ భద్రత ఏర్పాటు చేశారు. ముగ్గురు డీసీపీలు, ఒక అదనపు డీసీపీ, 11 మంది ఏసీపీలు, 32 మంది ఇన్‌స్పెక్టర్లు, 81 మంది ఎస్సైలు, 115 మంది కానిస్టేబుళ్లు, 325 మంది మహిళా పోలీసు సిబ్బంది, 106 మంది హోంగార్డ్సు, 210 ప్రత్యేక పోలీసులు (డిస్ట్రిక్‌గార్డ్స్), బాంబ్ డిస్పోజల్, డాగ్‌స్క్వాడ్ బృందాలు బందోబస్తు విధుల్లో పాల్గొన్నాయి.

## పాక్ షెల్లింగ్‌లో దెబ్బతిన్న ఇళ్లను పునర్నిర్మిస్తాం.. : జమ్ముకశ్మీర్ సీఎం



శ్రీనగర్: నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ బలగాలు జరిపిన షెల్లింగ్)లో ధ్వంసమైన ఇళ్లను జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ( పరిశీలించారు. నష్టానికి సంబంధించి బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న ఇళ్లను పునర్నిర్మించడానికి అవసరమైన సాయాన్ని ప్రభుత్వం తరఫు నుంచి అందిస్తామని ఈ సందర్భంగా బాధితులకు ఆయన హామీ ఇచ్చారు. వారి బాధను తాను అర్థం చేసుకోగలనని అన్నారు.

ఉత్తర కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలోని సలామాబాద్, లాగామా, బందీ, గింగల్ సహా ఉరీలోని షెల్లింగ్ ప్రభావిత ప్రాంతాల్లో ఒమర్ అబ్దుల్లా పర్యటించారు. ఈ ప్రాంతాల్లో వ్యక్తిగత బంకర్లను నిర్మించాలనే డిమాండ్‌ను కేంద్రంతో చర్చిస్తానని చెప్పారు. ఈ ప్రాంతంలో దెబ్బతిన్న ఇళ్లను పునర్‌నిర్మించుకోవడానికి ప్రజలకు సాయం అందించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఉరీ ప్రాంతంలోని ప్రజలు అనేకసార్లు బాధను భరించారని.. అయితే, ప్రతిసారి ఎంతో ధైర్యంతో తిరిగి కోలుకున్నారని అబ్దుల్లా అన్నారు.

ఆపరేషన్ సిందూర్ ( తర్వాత పాక్ దళాలు సరిహద్దుల్లోని ప్రజలకు ఎక్కువ హాని తలపెట్టాలనే ఉద్దేశంతోనే దాడులు చేశాయని ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ప్రస్తుతం కాల్పుల విరమణ ఒప్పందం అమలవుతండటం ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రాంతాలు రెండు రోజులుగా నిశ్శబ్దంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో నష్టాన్ని అంచనా వేస్తున్నామని.. బాధితులందరికీ సాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

## కల్నల్ ఖురేషిపై వ్యాఖ్యలు.. మంత్రికి హైకోర్టు షాక్

భోపాల్: కల్నల్ సోఫియా ఖురేషి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి కున్వర్ విజయ్ షాకు ఆ రాష్ట్ర హైకోర్టు బుధవారంనాడు షాక్ ఇచ్చింది. మంత్రిపై సాయంత్రంలోగా ఎఫ్ఐఅర్ నమోదు చేయాలని డీజీపీని ఆదేశించింది. ఎఫ్ఐఅర్ నమోదు చేయడంలో విఫలమైతే కోర్టు ధిక్కార చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

తమకు మరింత సమయం ఇవ్వాలని ఈ సందర్భంగా అడ్వకేట్ జనరల్ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అందుకు జస్టిస్ అతుల్ శ్రీధరన్ నిరాకరించారు. "ఈ అంశం అర్జెన్సీని గుర్తించుకోండి.. రేపటికి నేను ఉంటానని గ్యారెంటీ ఏదైనా ఉందా" అని ప్రశ్నించారు. మతం పేరుతో ఇరువర్గాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించరాదనే భారతీయ న్యాయసంహిత సెక్షన్ 196కు ఇది వర్తిస్తుందని స్పష్టం చేశారు.

ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేస్తూ వచ్చిన కల్నల్ ఖురేషిపై విజయ్ షా ఇటీవల చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. ఖురేషిని "ఉగ్రవాదుల చెల్లెలు" అంటూ మంత్రి సంబోధించారంటూ కాంగ్రెస్ పార్టీ తప్పుపట్టింది. అందుకు సంబంధించి వీడియో క్లిప్‌ను కూడా షేర్ చేసింది. ''ఉగ్రవాదులు మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచి వేస్తే.. వాళ్ల (ఉగ్రవాదుల) మతానికి చెందిన సోదరిని పంపించి గట్టి గుణపాఠం చెప్పాం'' అని మంత్రి వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) సైతం తీవ్రంగా ఖండించింది.



భారత శక్తి
VOICE OF INDIAN

## ట్రంప్ మధ్యవర్తిత్వం క్రెడిట్

భారతదేశం, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఘనతను అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ తీసుకుంటున్నారు. అమెరికాతో వాణిజ్యం కారణంగానే ఇరుదేశాలు కాల్పుల విరమణ చేశాయని ఆయన ఇప్పుడు కొత్త వాదన చేస్తున్నారు. అయితే ,పాకిస్తాన్‌తో సంఘర్షణ సమయంలో అమెరికాతో జరిపిన చర్చలలో వాణిజ్యం గురించిన ప్రస్తావన రాలేదు. కాల్పుల విరమణకు సంబంధించి ఇండియా ఇప్పటివరకు ఇచ్చిన సమాచారంలో ఎక్కడా అమెరికా పేరు చెప్పలేదు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది పౌరులు మరణించిన తరువాత భారతదేశం, పాకిస్తాన్ మధ్య సంబంధాలు క్షీణించాయి. ఈ దాడుల తర్వాత, భారతదేశం పాకిస్తాన్‌తో అన్నిరకాల వాణిజ్యాన్ని నిషేధించింది. అయితే భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణను ఆదివారం సాయంత్రం సోషల్ మీడియాలో తొలుత ప్రకటించింది అమెరికా అధ్యక్షుడే. దీనితో పాటు, మరుసటి రోజు సోమవారం, రెండు దేశాల సరిహద్దుల్లో శాంతిని నెలకొనడాన్ని ఆయన ప్రశంసించారు. డోనల్డ్ ట్రంప్ ప్రతిరోజూ కొత్త వాదనలు చేస్తున్నారు. సోమవారం వైట్ హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో.. కాల్పుల విరమణ కోసం భారత్, పాకిస్తాన్‌లపై ఒత్తిడి తెచ్చానని, ఇది జరగకపోతే, రెండు దేశాలతో వాణిజ్యాన్ని ముగిస్తానని పేర్కొన్నట్లుగా ట్రంప్ తెలిపారు. వాణిజ్యం కారణంగా ఈ ఘర్షణను ముగించడానికి భారతదేశం, పాకిస్తాన్ అంగీకరించాయని ఆయన పేర్కొన్నారు. చాలా ప్రమాదకరమైన అణ్వాయుధాలు కలిగిన రెండు దేశాల మధ్యన పూర్తి కాల్పుల విరమణ తీసుకురావడానికి నా పరిపాలన సహాయపడింది" అని డోనల్డ్ ట్రంప్ అన్నారు. "మేం వారికి ఎంతో సాయం చేశాం. వాణిజ్యంలోనూ సాయపడ్డాం."మీతో చాలా వ్యాపారం చేయబోతున్నామని చెప్పాను. దీన్ని వెంటనే ఆపండి, మీరు దీన్ని ఆపేస్తే వ్యాపారం జరుగుతుంది. మీరు దీన్ని ఆపకపోతే మేం మీతో ఎలాంటి వ్యాపారం చేయబోం" అని చెప్పానని ట్రంప్ తెలిపారు. వారు ఇది అనేక కారణాల వల్ల చేసి ఉండొచ్చు, కానీ వాణిజ్యమే అతి పెద్ద కారణం" అని ఆయన చెప్పారు. పాకిస్తాన్,భారత్‌లతో వేం చాలా వ్యాపారం చేయబోతున్నాం. ప్రస్తుతం భారతదేశంతో చర్చలు జరుపుతున్నాం. త్వరలో పాకిస్తాన్‌తోనూ చర్చలు జరుపుతాం. వేం అణు యుద్ధాన్ని నివారించామనుకుంటున్నాను.'' అని డోనల్డ్ ట్రంప్ తెలిపారు. రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, డోనల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత చైనా, భారతదేశం సహా అనేక దేశాలపై సుంకాలను విధించారు. ఆ తరువాత ఈ సుంకాలను అమలు చేయడానికి గడువు పొడిగించారు. కాల్పుల విరమణను అంగీకరించడంలో వాణిజ్యం ప్రముఖపాత్ర పోషించిందన్న ట్రంప్ వాదనపై భారత్ ఇంకా అధికారికంగా స్పందించలేదు. పాకిస్తాన్‌తో ఘర్షణ సమయంలో అమెరికా ప్రతినిధులతో భారతదేశం జరిపిన చర్చలన్నింటిలో ఎక్కడా వాణిజ్యం లేదా వ్యాపారం గురించి ప్రస్తావించలేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. మే 6-7 తేదీల మధ్యరాత్రి పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌పై భారతదేశం దాడి చేసిన తర్వాత అమెరికాతో వివిధ స్థాయిలలో చర్చలు జరిగాయని" విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. మే 8న, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి ఎస్. జైశంకర్‌తో మాట్లాడారు. మే 9న, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడారు. మే 10 ఆదివారం , అమెరికా విదేశాంగ మంత్రి రూబియో మొదట పాకిస్తాన్ ఆర్మీ చీఫ్‌తో, తరువాత భారత జాతీయ భద్రతా సలహాదారుతో మాట్లాడారు. ఈ చర్చలన్నింటిలోనూ వాణిజ్యానికి సంబంధించి ఎటువంటి చర్చ జరగలేదని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ సంభాషణ తర్వాతే అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ గురించి తెలియజేశారు. సోమవారం రాత్రి 8 గంటలకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రసంగంలో, పాకిస్తాన్ సైనిక, 'ఉగ్రవాద స్థావరాలపై' చర్య తీసుకోవడాన్ని వాయిదా వేశామని ప్రధాని మోదీ అన్నారు. ఉగ్రవాదం కొనసాగుతున్నంత కాలం పాకిస్తాన్‌తో చర్చలు జరపలేమని, పాకిస్తాన్‌తో వాణిజ్యం చేయలేమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా స్పష్టం చేశారుఅమెరికా అధ్యక్షుడైన తర్వాత, డోనల్డ్ ట్రంప్ ఇతర దేశాలపై పరస్పర సుంకాలను నిరంతరం ప్రకటించారు. ట్రంప్ సుంకాల యుద్ధంలో ఓ కీలక క్షణం సోమవారం ఆయన చైనాతో వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించడం ద్వారా వచ్చింది. అమెరికా కూడా భారతదేశంతో చర్చలు జరుపుతోంది, దీనిని డోనల్డ్ ట్రంప్ కూడా ప్రస్తావించారు. భారతదేశంపై 26 శాతంసుంకం విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. భారతదేశందీనికి ప్రతిగా ఎటువంటి సుంకం విధించలేదు. బదులుగా విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడుతూ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన అంశంపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో చర్చించామని చెప్పారు. భారతదేశం అమెరికాకు మందులు, ఆటో కాంపోనెంట్స్, దుస్తులు వంటివి ఎగుమతి చేస్తుంది. ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, సైనిక పరికరాలు, వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంది. భారతదేశానికి అమెరికా ఐదవ అతిపెద్ద ముడి చమురు, ఎల్ఎన్‌జీ (లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్) సరఫరాదారు. 2030 నాటికి దేశంలో సహజ వాయువు వినియోగ వాటాను 6.3 శాతం నుంచి 15 శాతానికి పెంచాలని భారత ప్రభుత్వం కోరుకుంటోంది. అమెరికా భారతదేశానికి చేసే ఎగుమతులకంటే.. భారతదేశం నుంచి చేసుకునే దిగుమతులు ఎక్కువ. 2023 సంవత్సరంలో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 190.08 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉంది.

# రేషన్ బియ్యం దొంగలకు బిగ్‌షాక్

కాకినాడ, మే 14,

సివిల్ సప్లై వ్యవస్థ ద్వారా పేదలకు చౌకధరకే బియ్యం పంపిణీ చేస్తోంది ప్రభుత్వం. ఇందులో పందికొక్కుల్లా మారిన కొందరు ఈ పేదల బియ్యాన్ని దారి మళ్లిస్తూ జేబులు నింపకుంటున్నారు. ఇప్పటి వరకు ఇలాంటి కేసుల్లో ఇరుక్కున్న వారంతా చిన్న చిన్న జరిమానాలు, శిక్షలతో బయటపడుతున్నారు. ఇకపై అలా చేయడానికి వీల్లేకుండా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రేషన్ బియ్యం దొంగలకు గట్టి దెబ్బే తగలనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే రేషన్ బియ్యం దారి మళ్లించేవారిపై రౌడీషీట్ తెరవాలని ఆదేశించారు. దీంతో ప్రజాపంపిణీ వ్యవస్థ అయిన రేషన్ డిపోల నుంచి, ఇతర మార్గాల నుంచి పీడీఎస్ బియ్యం దారిమళ్లించే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. ఇకపై అయినా పేదలకు చెందాల్సిన పీడీఎస్ బియ్యం దోపిడీకి అడ్డుకట్టపడుతుందంటున్నారు. సివిల్ సప్లై వ్యవస్థ ద్వారా రేషన్‌డిపోలకు చేరుతోన్న రేషన్ బియ్యం పలు రకాలుగా పక్కదారిపడుతోంది. చాలా మంది కార్డుదారులు తమకు అవసరం లేకపోయిన బియ్యాన్ని అదే రేషన్ డీలర్లకు అమ్మేస్తున్నారు. లేదా దళారులుకు అమ్ముతుంటారు. ఈ రకంగానే చాలా వరకు బియ్యం పక్కదారిపడుతోంది. వీటిని భారీ మొత్తంలో నిల్వ చేస్తోన్న దళారులు తిరిగి మిల్లర్లకు అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. దీంతో అసలు ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది.. పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసిన మిల్లర్లు వాటిని రీపాలిష్ చేసి ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లు చేసి మళ్లీ అవే బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో దర్జాగా అమ్ముతున్నారు. భారీ ధరలకు విక్రయాలు చేస్తున్నారు.. చాలా మంది సన్నగా పాలిష్ పెట్టిన బియ్యం అని కొనుగోలు చేస్తున్నారు. కానీ అవి రేషన్ బియ్యమేనని గ్రహించక అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారు. మిల్లర్లు మరో రకమైన మోసాలకు పాల్పడుతున్నారు. తమ వద్ద నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యం



తిరిగి ప్రభుత్వానికే విక్రయిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు. కొందరు బడా బాబులు అయితే భారీ మొత్తంలో నిల్వ చేస్తున్న పీడీఎస్ బియ్యం వేరే ప్యాకింగ్‌ల్లోకి మార్చి వాటిని విదేశాలకు తరలిస్తున్నారు. కాకినాడ పోర్టు ద్వారా ఎగుమతి చేస్తున్నారు. అందుకే కాకినాడ పోర్టులో సివిల్ సప్లై శాఖ మంత్రి పలు దఫాలు ఆకస్మిక దాడులు చేసి గొడౌన్లలో ఎగుమతులకు నిల్వచేసిన పెద్దఎత్తున బియ్యంను గుర్తించి సీజ్ చేయించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం కాకినాడ పోర్టులో ఆకస్మిక తనిఖీలుచేసి స్టెల్లా షిప్ గొడౌన్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భారీగా రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు. అత్యవసర సరకుల చట్టం 1955 చట్టం ద్వారా 6ఏ కేసులు నమోదు చేస్తున్నారు అధికారులు. అత్యవసర సరకులను చట్టవిరుద్ధంగా అక్రమ రవాణాచేయడం, లేదా స్వాధీనం చేసుకొని నిల్వ ఉంచడం గుర్తిస్తే ఈ సెక్షన్ కింద కేసులు నమోదు చేస్తున్నారు. అయితే ఈ తరహాలోనే రేషన్ బియ్యం అక్రమంగా నిల్వచేయడం, అక్రమంగా రవాణా చేస్తు చిక్కుతున్న సందర్భాల్లో 6ఏ కేసులు అధికారులు నమోదు చేస్తున్నారు. ఈ నేరం రుజువైతే మూడు నెలల పాటు జైలు, లేదా జరిమానా శిక్ష పడుతుంది. నేర తీవ్రత ఎక్కువైనా శిక్షలు తక్కువగా ఉండడం, ఏ మాత్రం భయపడని అక్రమార్కులు మళ్లీ పీడీఎస్ బియ్యం దోపిడీలకు పాల్పడుతున్నారు. నిందితుడు మళ్లీ ఇలాంటి నేరాలకు పాల్పడితే శిక్ష తీవ్రత పెరిగి ఆరు నెలల నుంచి ఏడు సంవత్సరాల వరకు జైలు, జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయి. కేసులు నమోదుల సమయంలో రాజకీయ ఒత్తిళ్లు తదితర కారణాలతో వేరే కొత్త వ్యక్తులపై కేసులు నమోదు చేయడంతో శిక్షలు పడకుండా అక్రమార్కులు తప్పించుకుంటున్నారు. దీంతో చాలా ఈజీగా డబ్బులు సంపాదించుకుంటున్న అక్రమార్కులు మళ్లీమళ్లీ పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్నారు.. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రేషన్ అక్రమ బియ్యం మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటోంది.. ఇందులో భాగంగా 2024 డిసెంబర్ నాటికి 1066 కేసులు నమోదు కాగా 729 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.. ఇందులో కాకినాడ జిల్లా, ప్రకాశం జిల్లాలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయి. 729 మందిని ఈ కేసుల్లో అదపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపారు. 60 టన్నుల వరకు పీడీఎస్ బియ్యం స్వాధీనంచేసుకోగా కాకినాడ జిల్లాలో 25, 386 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కాకినాడలో గుర్తించిన 50,000 మెట్రిక్ టన్నుల బియ్యంలో ఇది ఒక భాగంగా అధికారులు చెబుతున్నారు. పేదలకు చెందాల్సిన పీడీఎస్ బియ్యం అక్రమార్కుల పాలవ్వడంపై కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముందు నుంచి సీరియస్‌గా తీసుకుంది. ఈనేపథ్యంలోనే కాకినాడ పోర్టు కేంద్రంగా జరుగుతోన్న అక్రమ పీడీఎస్ బియ్యం ఎగుమతులపై దృష్టిసారించి పలు కేసులు నమోదు చేసింది. తాజాగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, ఎగుమతులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరింత కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. ఈనేపథ్యంలోనే పీడీఎస్ బియ్యం అక్రమంగా దోచుకుంటున్న వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేయాలని ఆదేశించడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఇంతవరకు 6ఏ కేసులతో ఏం ఫరవాలేదని భావించి తమ అక్రమ దందా చేస్తోన్నవారికి ముఖ్యమంత్రి తాజా ఆదేశాలతో కంటిమీద కునుకు కరువైన పరిస్థితి తలెత్తుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు..

# సామినేని సైలెంట్ అయిపోయారే...

విజయవాడ, మే 14,

కాంగ్రెస్ లోనూ, వైసీపీలోనూ ఒక వెలుగు వెలిగిన మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ఇప్పుడు వెదికినా కనిపించడం లేదు. రాజకీయంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారో? లేక తనకు ఇక పొలిటికల్ గా కష్టమని భావిస్తున్నారో తెలియదు కానీ దూరంగా ఉన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం అంటే సామినేని ఉదయభాను అందరికీ గుర్తుకు వస్తారు. కృష్ణా జిల్లాలో కాపు సామాజికవర్గం నేతగా ఎంతో పాపులర్. వైఎస్ రాజశేఖర్ రెడ్డి భాను లో ఉన్న ఫైర్ ను చూసి టిక్కెట్ వచ్చేలా చేశారు. దీంతో ఆయన జగ్గయ్య పేట ఎమ్మెల్యే అయి కూర్చున్నారు. అప్పటి నుంచి కాంగ్రెస్, వైసీపీలో ఒకసారి ఓడినా, మరొకసారి గెలుస్తూ తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అయితే 2019లో గెలిచిన తర్వాత మంత్రి పదవి వస్తుందని ఆశించినా సామినేని ఉదయభాను కు జగన్ కేబినెట్ లో స్థానం దక్కలేదు. రెండుదఫాలుగా కూడా జగన్ ఆయన పక్కన పెట్టారు. తాను నమ్ముకుని వైసీపీలో ఉంటే కనీసం జగన్ తనను పట్టించుకోకపోవడంపై సామినేని ఉదయభాను కొంత రగిలిపోతూనే ఉన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత సామినేని ఉదయభానులో కొంత ఆలోచన బయలుదేరింది. వైసీపీలో ఉంటే తనకు పొలిటికల్ కెరీర్ ఉండదని భావించి జనసేన పార్టీని ఎంచుకున్నారు. జనసేనపార్టీలో చేరినప్పటికీ సామినేని ఉదయ భాను అక్కడ ఇమడ లేకపోతున్నారు. ఎందుకంటే 2024లో జగ్గయ్యపేట నియోజకవర్గంలో టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా శ్రీరాం తాతయ్య గెలుపొందారు. శ్రీరాం తాతయ్య తన పార్టీకి సంబంధించిన వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు. అంతేకాదు వైసీపీ నుంచి వచ్చి జనసేనలో చేరిన వారిని కూడా పక్కన పెడుతున్నారు. 2004లో జగ్గయ్యపేట నియోజకవర్గం నుంచి గెలిచిన సామినేని ఉదయ భాను 2009, 2014 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2019 లో గెలిచినా ఫలితం లేకుండా పోయింది. ఏ పదవులు లేకుండానే ఐదేళ్లు గడిచిపోయాయి. ఇక జనసేనలో చేరిన తర్వాత కూడా సామినేని ఉ దయ భాను సంతృప్తికరంగా లేరని తెలుస్తుంది. పార్టీలో చేరిన రోజు తప్పించి తర్వాత జనసేన కేంద్ర కార్యాలయానికి వచ్చిన సంఘటనలు కూడా అరుదు అని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి కాదని జనసేనకు కూడా టిక్కెట్ ఇచ్చే అవకాశం లేదన్నది సామినేని ఉదయ భానుకు అర్థమయిందంటున్నారు. తనకు ఇక మళ్లీ వైసీపీకి వెళ్లడమే మంచిదన్న సూచనలు కార్యకర్తలు, నేతలు నుంచి అందుతున్నాయి. దీంతో నసామినేని ఉదయ భాను పునరాలోచనలో పడ్డారని



చెబుతున్నారు. అయితే ఒకసారి పార్టీని వీడి వచ్చిన తర్వాత తిరిగి చేరడంపై ఆయన ఆలోచనలు సాగుతున్నాయట. ఒకవేళ తిరిగి వైసీపీలోకి వెళ్లినా గతంలో మాదిరిగా ప్రాధాన్యత లభిస్తుందన్న గ్యారంటీ లేదు. అలాగని జనసేనలో ఉంటే పూర్తిగా పొలిటికల్ కెరీర్ క్లోజ్ చేసుకున్నట్లే అవుతుంది. అందుకే ఇప్పుడు సామినేని ఉదయ భాను అడ్డరోడ్డులో అదను కోసం వేచి ఉండటం తప్ప వేరే దారిలేదంటున్నారు. మొత్తం మీద ఒక సీనియర్ నేత పార్టీ మారినా ఫలితం లేకపోవడంతో రాజకీయంగా ఇబ్బందులు పడుతున్నారు.

# సైలెంట్ గా మారిపోయిన నందిగం

గుంటూరు, మే 14,

మాజీ పార్లమెంటు సభ్యుడు నందిగం సురేష్ ఒక్క కేసుతో ఒక పెదవులకు తాళం వేసుకున్నట్లుంది. అధికారంలో లేనప్పుడు అంటే 2019 నుంచి 2024 వరకూ ఒక వెలుగు వెలిగిన నందిగం సురేష్ ఇప్పుడు పార్టీ నేతలకు కూడా దొరకడం లేదు. జగన్ బెంగళూరు నుంచి తాడేపల్లికి వచ్చినప్పుడు అలా హాజరు వేయించుకోవడం మినహా ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. నందిగం సురేష్ పై వరస కేసులు నమోదయ్యాయి. హత్య కేసుతో పాటు మరికొన్ని కేసులు నందిగం సురేష్ మెడకు చుట్టుకున్నాయి. దీంతో కొన్ని నెలల పాటు జైలు ఊచలను లెక్కపెట్టాల్సి వచ్చింది. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత నందిగం సురేష్ మాత్రం మౌనంగానే ఉ ంటున్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో ఉండే ఈ యువనాయకుడు తొలిసారి బాపట్ల నియోజవర్గం నుంచి పోటీ చేసి పార్లమెంటులోకి అడుగుపెట్టాడు. చిన్నవయసులో పార్లమెంటు లోకి కాలు పెట్టడం అంటే ఎవరికీ రాని ఛాన్స్ జగన్ నందిగం సురేష్ కు ఇచ్చారు. 2019 ఎన్నికలకు ముందు వరకూ నందిగం సురేష్ అంటే ఎవరో పెద్దగా తెలియదు. రాజధాని అమరావతి ప్రాంతంలో పంటపొలాలు దగ్ధం అయిన కేసులో నందిగం సురేష్ వెలుగులోకి వచ్చారు. రాజధాని ప్రాంతానికి చెందిన నందిగం సురేష్ కు జగన్ బాపట్ల పార్లమెంటు స్థానం టిక్కెట్ ఇచ్చారు. అనూహ్యంగా గెలుపొందిన సురేష్ తర్వాత పార్టీలో కీలకంగా మారాడు. చంద్రబాబుపైనా, లోకేశ్ పైనా మీడియా డిస్కషన్స్ లో విమర్శలు చేసి మరింత పాపులారిటీ సంపాదించుకున్నారు. బాపట్ల నియోజకవర్గం ఎంపీగా ఉన్న జగన్ కు అత్యంత ఇష్టమైన నేతగా ముద్రదపడ్డారు నందిగం సురేష్. చివరకు టిక్కెట్ల విషయంలో అభ్యర్థుల ప్రకటన కూడా నందిగం సురేష్ చేత జగన్ చేయించారు. జగన్ అంటే ప్రాణం ఇచ్చేందుకైనా సిద్ధమని అనేక సార్లు కామెంట్స్ చేసిన నందిగం సురేష్ మరోసారి బాపట్ల ఎంపీగా పోటీ చేసి 2024 ఎన్నికలలో దారుణ ఓటమిని చవి చూశారు. దీనికితోడు గతంలో తాను చేసిన విమర్శలతో పాటు పలు కేసుల్లో నిందితుడిగా భావించి కూటమి ప్రభుత్వం నందిగం సురేష్ ను అరెస్ట్ చేయించింది. నెలల పాటు జైల్లో ఉండటంతో నందిగంలో ఫైర్ చల్లబడిందని అంటున్నారు. నాలుగేళ్ల పాటు మౌనంగానే ఉండటం మంచిదన్న భావనలో ఉన్నారు. నందిగం సురేష్ గతంలో ఎప్పుడూ ఇలా సైలెంట్ గా లేరు. కనీసం తాను ప్రాతినిధ్యం వహించిన బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం వైపు కూడా కన్నెత్తి చూడటం లేదు. రాజధాని ప్రాంతంలో ఉన్న తన ఇంటికే ఆయన పరిమితమయ్యారు. జగన్ తాడేపల్లికి వచ్చినప్పుడు కలవడం మినహా పెద్దగా యాక్టివ్ గా లేరని, హైదరాబాద్ టు అమరావతి ఎక్కువగా తిరుగుతున్నారని అంటున్నారు. అలాగే కూటమి ప్రభుత్వంపై విమర్శల జోరు కూడా నందిగం సురేష్ తగ్గించారు. ఎందుకంటే మళ్లీ జైలు ఊచలు పిలుస్తాయేమోనన్నభయం ఆయనను వెంటాడుతుందని అంటున్నారు. అందుకే నందిగం సురేష్ లో నాటి ఫైర్ ఏదంటూ కొందరు వైసీపీ నేతలే ప్రశ్నిస్తున్నారు. రాజకీయాలకు దూరంగా ఉండటమేంటని నిలదీస్తున్నారు.

# కోట్ల ఇంటి పేరు కనుమరుగునా

కర్నూలు, మే 14,

మాజీ ముఖ్యమంత్రి కుమారుడు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి రాజకీయాల్లో ఉన్నారా? లేదా? అని అనిపించేలా ఉంది. గతంలో ఏ పదవీ లేనప్పుడే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి యాక్టివ్ గా తిరిగే వారు. అంతేకాదు నిరంతరం ప్రజల్లో తిరుగుతూ ఇంటిపేరు తెరమరుగు కాకుండా సూర్యప్రకాశ్ రెడ్డి ప్రయత్నించేవారు. కానీ 2024 ఎన్నికల నాటి నుంచి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఎందుకో మౌనంగా ఉండటంతో పాటు ఒక శాసనసభ నియోజకవర్గానికే పరిమితయ్యారు. ఒకప్పుడు కర్నూలు జిల్లాను శాసించిన కోట్ల కుటుంబం ఇప్పుడు కేవలం ఒక నియోజకవర్గానికే పరిమితమయింది. ఇక పార్టీలోనూ ఆయనకు పెద్దగా ప్రయారిటీ కనిపించకపోవడంతో తాను పార్టీ మారి తప్పు చేశానా? అన్న ఆలోచనలో పడిపోయారంటారు. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి కుమారుడు. ఇప్పటికీ కోట్ల ఫ్యామిలీకి కర్నూలు జిల్లాలో మంచి పేరుంది. కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం అంటే ఆయనకు ఎనలేని ప్రేమ. అక్కడి నుంచి గెలిచి కాంగ్రెస్ హయాంలో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కేంద్ర మంత్రి పదవి కూడా దక్కించుకోగలిగారు. మాజీ ముఖ్యమంత్రి కుమారుడిగానే కాకుండా తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అయితే 2024 ఎన్నికలకు ముందు ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీలో చేరిపోయారు. ఎన్నో ఆశలు పెట్టుకుని పార్టీలో చేరిన కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి తర్వాత జరుగుతున్న పరిణామాలు రాజకీయంగా నీరసం తెప్పించాయని చెప్పాలిడోన్ నియోజకవర్గం నుంచి కూటమి హవాలో గెలుపొందిన కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి తనకు మంత్రి పదవి దక్కుతుందని భావించినా అది జరగలేదు. దీంతో ఆయన సాధారణ ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి చాలా రోజుల తర్వాత శాసనసభకు పోటీ చేశారు. నిజానికి ఆయన కర్నూలు పార్లమెంటుకు పోటీ చేయాలని ఉన్నా చంద్రబాబు డోన్ టిక్కెట్ ఇవ్వడంతో తప్పని సరి పరిస్థితుల్లో ఆయన శాసనసభకు పోటీ చేయాల్సి వచ్చింది. ఆయన ఎన్నికల వేళ నేరుగా కూడా ప్రజలతో చెప్పారు. తాను కర్నూలు పార్లమెంటుకు పోటీ చేయాల్సి ఉందని, అయితే అనివార్య కారణాలతో పోటీ చేయలేకపోయానని కన్నీటి పర్యంతమయ్యారు. నిజానికి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఎప్పుడూ శాసనసభ వైపు చూడలేదు. ఢిల్లీ వైపు ఆయన చూపు ఉంటుంది. పార్లమెంటు సభ్యుడిగా ఉంటే ఆ గౌరవం వేరు అని ఆయన భావిస్తారు. కుటుంబానికి ఉన్న ప్రతిష్టతో పాటు గౌరవం కూడా నిలబడుతుందని ఆయన అనుకుంటారు. కర్నూలు జిల్లా నుంచి టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డిలు మంత్రులుగా ఎంపిక చే?సుకోవడంతో కోట్ల సాధారణ ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తే కేఈ కుటుంబానికి కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఎందుకంటే రెండు కుటుంబాలకు రాజకీయ వైరం ఈ నాటిది కాదు. అందుకే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డిని చంద్రబాబు పక్కన పెట్టారన్న వాదనల్లో కూడా నిజముంది. పార్టీ కార్యక్రమాలకు కూడా ఆయన పెద్దగా హాజరు కావడం లేదు అని చెబుతున్నారు. డోన్ లో అప్పుడప్పుడు పర్యటిస్తూ తాను ఎమ్మెల్యే అనేకంటే మాజీ ఎంపీగానే ఆయన చెలామణి అవుతూ తిరుగుతున్నారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. మొత్తం మీద కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాత్రం ఏం చేయలేని పరిస్థితుల్లో మౌనంగానే ఉంటూ ఈ నాలుగేళ్లు గడిస్తే చాలు అని అనుకుంటున్నారట.

# బీజేపీలో చేరిన మండలి డిప్యూటీ ఛైర్ పర్సన్ జకీయా ఖానమ్

విజయవాడ

శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ మయానా జకీయా ఖానమ్ బిజెపి రాష్ట్ర కార్యాలయం చేరుకుని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు



దగ్గుబాటి పురంధేశ్వరి తో భేటీ అయ్యారు

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కాషాయ కండువా కప్పి పార్టీలోకి జకియాను ఆహ్వానించారు. రాష్ట్ర మంత్రి వై సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్ , కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమార్ స్వామి, ఆర్టీసీ ఛైర్మన్ సురేష్ రెడ్డి తదితరులు వేదిక మీద ఉండగా జకీయా పార్టీ లో చేరారు.

# రేపే నెల్లూరు రూరల్ లో 339 అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల జాతర.

నెల్లూరు

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. చెప్పిన మాటకు కట్టుబడి 5 రోజుల ముందే మే 15వ తేదీన ఉదయం 09:00 గం.లకు ఒకేరోజు ఒకే సమయానికి 339 చోట్ల ప్రజల సాక్షిగా 678 మంది పార్టీ నాయకుల, కార్యకర్తల చేత ఒక్కొక్క చోట ఇద్దరు ఉండే విధముగా ప్రారంభోత్సవ మహోత్సవాన్ని చేపట్టడం జరుగుతుందని అన్నారు. 24వ డివిజన్, కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్డు లో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి మునిసిపల్ శాఖామంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర పాల్గొంటారు.

ఇంతటి అద్భుత అవకాశం నాకు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకుడు నారా లోకేష్, ఓటువేసి 3వసారి ఎమ్.ఎల్.ఏగా చేసిన నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలకు, కష్టం చేసిన పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలని అన్నారు.

# బుడమేరు గండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

ఇబ్రహీం పట్నం

గత బుడమేరు వరదకు గండ్లు పడిన ప్రాంతాలను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. గతంలో అత్యవసరంగా పూడ్చిన 3 గండ్లు కలిపి రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం పనులు మొదలు పెట్టబోతున్నాం. సీజన్ మొదలయ్యేలోగా 3 గండ్ల నిర్మాణ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

మంత్రి నిమ్మల మాట్లాడుతూ బుడమేరు డైవర్షన్ కెనాల్ ను 37,500 క్యూసెక్కులకు పెంచేలా, పెండింగ్ పనులు పూర్తి చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేశాం. బుడమేరు వరద, ఎనికేపాడు మీదుగా కొల్లేరు, ఉప్పుటేరు నుండి సముద్రంలో కలిసేలా, డీపీఆర్ తయారీ దశలో ఉంది. బుడమేరు ఓల్డ్ ఛానెల్ కు సమాంతరంగా, మరొక కొత్త ఛానెల్ ను కూడా 20 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. బుడమేరు వరదల నియంత్రణకు డిజాస్టర్ మానేజ్మెంట్ కింద, కేంద్రం సహకారం తో ముందుకు వెళ్ళేలా ప్రపోజల్స్ తయారు చేసాం. మున్సిపల్, రెవెన్యూ, డిజాస్టర్ మానేజ్మెంట్ శాఖలు సమన్వయం చేసి ప్రతిపాదన ముఖ్యమంత్రి ముందు ఉంచుతామని అన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి గుడి కి విరాళం అందజేత

కమాన్ పూర్ మే 14,

రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోనిగుంటూరు పల్లెప్రశాంత్ నగర్లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి మరియు గణపతి, నవగ్రహాలు, అలాగే శ్రీ రామచంద్రస్వామి వారి ఉత్సవ మూర్తుల విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి విరాళం బుధవారం అందజేశారు. స్వయంగా ఆగ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గుడి దగ్గరికి వెళ్లి ఖీబ.10564/-(పది వేల ఐదు వందల అరువై నాలుగు) రూపాయల నగదును కమిటీ సభ్యలకు అందజేశారు. గ్రామ ఆంజనేయ కమిటీ సభ్యులు విరాళం కోసం ఫోన్ చేసిన వెంటనే స్పందించి వెంకటస్వామి గుడి దగ్గరికి వచ్చి విరాళం అందజేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని కమిటీ సభ్యులు తెలియజేసారు. ముందు ముందు ఏ కార్యక్రమాలు చేసినా సుందరం ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తుందని సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఈ సందర్భంగా తెలియజేసారు. ఈకార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త నాయిని గంగాధర్ తో పాటు కిషన్ రావ్, రామకృష్ణ, వెంకటేశ్వర్ రావ్, సత్తిబాబు, శ్రీనివాస్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిమ్స్‌లో రోబోటిక్ సర్జరీలు

అమరావతి, మే 14, (న్యూస్ పల్స్)

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలో ఉన్న మంగళగిరి ఎయిమ్స్ ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందిస్తోంది. ఎయిమ్స్‌లో ఉన్న విభాగాలతోపాటు తాజాగా గుండెకు సంబంధించి సర్జరీ విభాగాన్ని ప్రారంభించినట్లు ఎయిమ్స్ డైరెక్టర్ అహంథెం సాంతా సింగ్ తెలిపారు. ఎయిమ్స్‌లో గుండెకు సంబంధించిన అన్ని పరీక్షల నిర్వహణకు అవసరమైన పరికరాలూ అందుబాటులోకి రాగా.. ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీని కూడా విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. ఎయిమ్స్‌లో రోబోటిక్ సర్జరీలను ప్రారంభించామన్నారు.ఎయిమ్స్‌లో నర్సింగ్ కళాశాల విద్యార్థులతో ప్రపంచ నర్సింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాక్‌థాన్‌ను నిర్వహించారు. ఎయిమ్స్ నుంచి మంగళగిరి అంబేద్కర్ విగ్రహం కూడలి వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కార్డియాక్ అరెస్ట్ సమయంలో అత్యవసరంగా నిర్వహించాల్సిన సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. మంగళగిరిలోని ఎయిమ్స్‌ని ముఖ్యమంత్రికి అత్యవసర వైద్యసేవల నిమిత్తం కంటింజెన్సీ ఆసుపత్రిగా కూడా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇప్పటి వరకు మణిపాల్ ఆసుపత్రి ఒక్కటే కంటింజెన్సీ ఆస్పత్రిగా ఉంది.కేంద్రం విభజన చట్టం ప్రకారం అమరావతి పరిధిలోని గుంటూరు జిల్లా మంగళగిరిలో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు అక్కడ పనుల్ని వేగవంతం చేస్తూ ఒక్కో విభాగాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఇప్పటికే ఎయిమ్స్‌లో ప్రజలకు సేవలు కూడా అందుతున్నాయి. ఈ మేరకు ఇటీవల ఎయిమ్స్‌లో ట్రామా కేర్ సెంటర్ నిర్మాణం కోసం భూమిని కేటాయించారు. నేషనల్ హైవే పక్కన 10ఎకరాల భూమి కోసం ప్రతిపాదనలు పంపించారు. 183 ఎకరాల్లో నిర్మించిన ఎయిమ్స్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కాలేదు.. ఈ విషయాన్ని గమనించి, అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ చొరవతో.. ఎయిమ్స్‌కు వెళ్లే దారిలో నేషనల్ హైవే పక్కన కొలనుకొండలో 10 ఎకరాల భూమిని కేటాయించేందుకు ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు అక్కడ ట్రామా కేర్ ఏర్పాటుకు అడుగులుపడుతున్నాయి. ఎయిమ్స్‌కు 965 పడకలు మంజూరు కాగా.. ప్రస్తుతం 650 ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచడంతో పాటు ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు

విమ్స్ లో మోకాళ్ల ఆస్పత్రికి ఆపరేషన్లు

విశాఖపట్నంవాసులకు తీపికబురు.. రూపాయి ఖర్చు లేకుండా మోకాళ్ల నొప్పులకు ఫ్రీగా ట్రీట్మెంట్ అందుతోందని మీకు తెలుసా. అవును నగరంలో విమ్స్ ఆస్పత్రిలో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. విమ్స్‌లోని ఎముకల విభాగానికి ఎక్కువ మంది వస్తుండగా.. మోకాళ్ల నొప్పులకు అత్యాధునిక ప్లాస్మా చికిత్స ఉచితంగా అందుబాటులో ఉంది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేలల్లో ఖర్చయ్యే ఈ చికిత్సను విమ్స్‌లో ఉచితంగా అందిస్తున్నారు. దీని ద్వారా చాలా మంది నొప్పుల నుంచి ఉపశమనం పొందుతున్నారు. విమ్స్ ఆసుపత్రి ఇప్పుడు కేజీహెచ్‌కి మరో ఆసుపత్రిలా ఉపయోగపడుతుంది. కేజీహెచ్ దూరంగా ఉన్నవాళ్లు, శివారు ప్రాంతాల వాళ్లు ఇక్కడికి వస్తున్నారు. ప్రతిరోజు 500 నుంచి 700 మంది ఓపీకి వస్తుంటారు. అందులో 180 నుంచి 225 మంది వరకు ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటారు. అన్ని విభాగాలకన్నా ఎముకల సమస్యలతో వచ్చేవాళ్లే ఎక్కువ.విమ్స్‌లో మోకాళ్ల నొప్పులకు సరికొత్త ప్లాస్మా ట్రీట్‌మెంట్ ఉంది. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ ట్రీట్‌మెంట్ చేయించుకుంటే చాలా డబ్బులు అవుతాయి. కానీ విమ్స్‌లో మాత్రం ఉచితంగా చేస్తున్నారు. దీని ద్వారా ఏటా వేల మంది నొప్పులు తగ్గిపోతున్నాయి. 50 ఏళ్లు దాటకుండానే చాలామంది మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నారని.. కొంతమందికి మోకాళ్ల చిప్పలు అరిగిపోయి నడవలేని పరిస్థితి వస్తుంది. దీనికి ప్లాస్మా థెరపీ అనే కొత్త వైద్యం అందుబాటులో ఉంది.బయట ఆసుపత్రుల్లో ఈ ట్రీట్మెంట్ ఖరీదైనది కావడంతో పేదలు, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు



పడుతున్నారు. అలాంటి వారికి విమ్స్‌లో ఉచితంగా ప్లాస్మా చికిత్స అందిస్తున్నాము అన్నారు. ఈ ట్రీట్‌మెంట్‌లో మోకాళ్లలోని రక్తాన్ని తీసి, దాని బదులు ప్లాస్మాను ఎక్కిస్తారు. ఇలా రెండు మూడు సార్లు చేస్తే రోగులు నార్మల్‌గా నడవగలుగుతారు. ఈ విభాగంలో 5 మంది డాక్టర్లు, 10 మంది సిబ్బంది పనిచేస్తున్నారు.

తీవ్రమైన మోకాళ్ల నొప్పులతో బాధపడేవాళ్లకు పీఆర్‌పీ విధానంలో ట్రీట్‌మెంట్ చేస్తున్నారు అక్కడి డాక్టర్లు. దీనివల్ల రోగులు నొప్పి లేకుండా నడవగలుగుతారని.. ఈ తరహా చికిత్స రాష్ట్రంలో మరే ఇతర ప్రభుత్వాసుపత్రిలో లేదని.. ఆ ఘనత విమ్స్‌కే దక్కుతుందంటున్నారు. ఎముకల విభాగం ఓపీకి ఎక్కువ మంది వస్తుండగా.. ఫిజియోథెరపీతోనే చాలామందికి నొప్పులు తగ్గుతున్నాయట.. అవసరమైన వాళ్లకు ఆపరేషన్లు కూడా చేస్తున్నారు డాక్టర్లు. విమ్స్‌లో ఏడాదిలో మోకాళ్ల చిప్పల మార్పిడి - 38, తుంటి ఎముక - 22, ప్లేట్లెట్ రిచ్ ప్లాస్మా థెరపి(పీఆర్‌పీ) (మోకాళ్ల నొప్పులు ఉన్న వారికి) - 1800, ఫిజియో థెరపి - 18,000 పూర్తిచేశామంటున్నారు. విశాఖవాసులు ఈ చక్కటి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతున్నారు విమ్స్ డాక్టర్లు.

====================================

# వైజాగ్‌లో గాజు వంతెన

విశాఖపట్టణం, మే 14,

విశాఖపట్నం పర్యాటక రంగానికి మరింత ఊతమిచ్చేలా కైలాసగిరి వద్ద దేశంలోనే అతి పొడవైన గాజు వంతెన నిర్మాణం దాదాపు పూర్తయింది. 50 మీటర్ల పొడవుతో నిర్మితమవుతున్న ఈ కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ వంతెన పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది. దీనితో పాటు జిప్-లైన్‌లు, స్కై-సైక్లింగ్ ట్రాక్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ వంతెన పూర్తయితే, ప్రస్తుతం కేరళలోని వాగమోన్ గ్లాస్ బ్రిడ్జి రికార్డును కైలాసగిరి గాజు వంతెన బద్దలు కొడుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగం అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతాలను టూరిస్ట్ స్పాట్‌లుగా అభివృద్ధి చేసి ఏపీలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉంది. ఈ క్రమంలోనే సముద్ర తీర ప్రాంతం వెంబడి అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఏపీలో బెస్ట్ టూరిస్ట్ స్పాట్ ఏంటంటే ప్రతి ఒక్కరూ ఠక్కున చెప్పేమాట .. విశాఖపట్నం. సాగర హోరు.. అలల జోరు.. ప్రకృతి అందాలతో వైజాగ్ పర్యాటకులను కట్టిపడేస్తూ ఉంటుంది. పోర్టు నుంచి మ్యూజియం వరకూ.. సింహాచలం దేవస్థానం, బీచ్‌లు, కైలాసగిరి ఇలా ఒక్కటేమిటి ఎన్నో అందాలు విశాఖ సొంతం. అలాంటి విశాఖ సిగలో మరో మణిహారం చేరనుంది.విశాఖపట్నంలో భారతదేశంలోనే అత్యంత పొడవైన గాజు వంతెన నిర్మితమవుతోంది. నిర్మాణం కూడా దాదాపుగా పూర్తి కావొచ్చింది. విశాఖపట్నంలో పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించడంలో భాగంగా భారతదేశంలోనే అతి పొడవైన కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ వంతెనను నిర్మిస్తున్నారు. 50 మీటర్ల పొడవు ఉండే ఈ గాజు వంతెనను విశాఖపట్నం కైలాసగిరి వద్ద టైటానిక్ వ్యూపాయింట్‌కు దగ్గరగా ఏర్పాటు చేస్తున్నారు. సముద్రపు అందాలు, ప్రకృతి సౌందర్యాలను ఆకాశం నుంచి వీక్షించేలా.. సాహస ప్రియులకు, ప్రకృతి ప్రేమికులకు ఈ గ్లాస్ స్కైవాక్ మరపురాని అనుభవాన్ని అందించనుంది.ఈ ప్రాజెక్టు కోసం సుమారుగా 6 కోట్లు ఖర్చవుతుందని అంచనా. 2024 నవంబర్‌లో గాజు వంతెన నిర్మాణం ప్రారంభమైంది. ప్రస్తుతం నిర్మాణ పనులు పూర్తి కావొచ్చాయి. ఈ గాజు వంతెన నిర్మాణం పూర్తి అయితే భారతదేశంలోనే అతి పొడవైన కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ వంతెనగా విశాఖ గాజు వంతెన నిలవనుంది. ఓవైపు సముద్రం, మరోవైపు కొండల అద్భుతమైన దృశ్యాలతో, నేల నుంచి ఎత్తులో నడుస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించవచ్చు. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంలో దీనిని నిర్మిస్తున్నారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీతో పాటు ప్రైవేట్ సంస్థలు ఈ గాజు వంతెన నిర్మాణంలో పాలుపంచుకుంటున్నాయి.ఒకేసారి 40 మంది వరకూ దీనిపై నిల్చునేలా ఈ గాజు వంతెన నిర్మిస్తున్నారు. స్కైవాక్‌తో పాటు, రెండు జిప్-లైన్‌లు, స్కై-సైక్లింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కొక్కటి 150 మీటర్లు విస్తరించి ఉన్నాయి. ప్రస్తుతం కేరళలోని వాగమోన్ గ్లాస్ బ్రిడ్జి భారతదేశంలోనే అత్యంత పొడవైన గాజు వంతెనగా పేరొందింది. ఇది 40 మీటర్ల పొడవు ఉంటుంది. కైలాసగిరి స్కైవాక్ నిర్మాణం పూర్తి అయితే ఆ రికార్డును విశాఖపట్నం స్కైవాక్ బద్ధలు కొట్టనుంది. భారతదేశంలోనే పొడవైన గాజు వంతెనగా కైలాసగిరి గ్లాస్ స్కైవాక్ నిలుస్తుంది.

# అర్జీ.1 ఏరియాలో " మెగా జాబ్ మేళా"

గోదావరి ఖని: మే 14,

గోదావరిఖని మరియు పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశములు కల్పించుటకు తెలంగాణా రాష్ట్ర డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం - సింగరేణి సిఎం.డి ఎన్. బలరాం ఐ ఆర్ ఎస్ సూచనల మేరకు రామగుండం ఏరియా1లో తేది.18.05.2025, ఆదివారం రోజున "మెగా జాబ్ మేళా" నిర్వహణ కొరకు అర్జి.1 జియం శ్రీ లలిత్ కుమార్ గారి సారధ్యంలో అధికారుల బృందం కమ్యూనిటి హాలు మరియు జవహర్ లాల నెహ్రు స్టేడియం నందు స్థల పరిశీలన చేసి బస్టాండ్ కు మరియు మెయిన్ రోడ్ కు దగ్గర ఉన్నందున కమ్యూనిటీ హాల్ ను ఎంపిక చేయడం జరిగినది. ఈ మెగా జాబ్ మేళా తేదీ 18.05.2025 రోజున గోదావరిఖని కమ్యూనిటీ హాల్ నందు పెద్ద ఎత్తున నిర్వహించుటకు తగిన ఏర్పాట్లు చేయాలనీ ఇందులో 100 కంపెనీలు రానున్నాయని ఈ మెగా జాబ్ మేళాలో రామగుండం 1,2,3 ఏరియాలు మరియు పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుండి సుమారు 10 వేల మంది నిరుద్యోగ యువతి యువకులు పాల్గొంటారని వారికి సరిపడు షామియానాలు, చల్లదనం కొరకు కూలర్స్, త్రాగు నీరు, హెల్ప్ డెస్క్ కౌంటర్లు, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, ఇంటర్వ్యూల కొరకు ప్రత్యేక సేల్స్ వచ్చే కంపెనీల వారికి ప్రత్యేక వసతి, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, అత్యున్నత అధికారులకు సరిపడు స్టేజి ఏర్పాట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయడంలో అధికారులు తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, అన్ని గనుల సంక్షేమాధికారులు పెద్ద ఎత్తున ఉద్యోగుల పిల్లలు పాల్గొనేల చూడాలని తెలిపారు మరియు వివిధ డిపార్ట్ మెంట్ల ఉన్నతాధికారులు వారికి నిర్దేశించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారి చేసారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, ఎన్విరాన్ మెంట్ డిజియం ఆంజనేయ ప్రసాద్, డిజీ.ఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, డిజియం వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, అధికారులు డెనిల్ కుమార్, వీరారెడ్డి, మరియు నాయకులు రంగు శ్రీనివాస్, పొలసాని శ్రీనివాస్, మహంకాళీ స్వామి, దీటి బాలరాజు గట్ల రమేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పల్లెలకు హెచ్ ఎఎం విధానంలో కొత్త రోడ్లు

కరీంనగర్, మే 14,

సిరిసిల్ల జిల్లాలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. మొదటి దశలో 136.2 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణానికి ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా మండల కేంద్రాలను జిల్లా కేంద్రంతో అనుసంధానించేలా హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ విధానంలో రహదారులను నిర్మిస్తారు. దీంతో ఆయా కేంద్రాల నుంచి నిర్మించే రహదారుల వల్ల పల్లెల రూపు రేఖలు మారనున్నాయి. ఏ ఏ ప్రాంతాల్లో ఈ కొత్త రహదారులను అభివృద్ధి చేయనున్నారో ఇక్కడ తెలుసుకోండి.సిరిసిల్ల జిల్లాలో రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రభుత్వం అనేక రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో భాగంగా.. వివిధ మండల కేంద్రాలను జిల్లా కేంద్రంతో అనుసంధానించే లక్ష్యంతో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో రహదారులను నిర్మించనున్నారు.ఈ ప్రాజెక్టులో భాగంగా బోయినపల్లి మండలం శాబాష్‌పల్లి నుండి నమిలికొండ వరకు 17.3 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ఇది ఈ ప్రాంతంలోని గ్రామాల మధ్య అనుసంధానతను మెరుగుపరుస్తుంది. తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల కూడలి నుండి ఇల్లంతకుంట వరకు 16.0 కిలోమీటర్ల రహదారిని నిర్మించనున్నారు.

# చెంప తొలగింపుతో ముగిసిన తిరుపతి తల్లి గంగమ్మతల్లి జాతర

## వారం రోజులుగా వైభవంగా జాతర ఉత్సవాలు...

## విశ్వరూప దర్శనం చూస్తే సకల సౌభాగ్యం

తిరుపతి మే 14,

శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతర వేడుకగా ముగిసాయి. అమ్మవారి చెంప తొలగింపు కార్యక్రమంతో ఎనిమిది రోజుల పాటు వైభవంగా సాగిన జాతర పరిసమాప్తం అయ్యింది. అమ్మవారి విశ్వరూప దర్శనాన్ని చూసేందుకు రాయలసీమ ప్రాంత ప్రజలు పోటెత్తారు. ఆలయం ముందు బాగంగలో గంగమ్మ బొమ్మ తయారీలో దళితులు, కుమ్మరి, కంసాలి, చాకలి, మంగళి, గొల్ల వంటి మిరాశిదార్లు పాల్గొంటారు. గంగమ్మ బొమ్మకు కావలసినంత బంకమట్టిని పక్కనే ఉన్న కుమ్మరి వాళ్ళు బాగా పిసికి పక్కనున్న ఆచ్చారులకు అందించడం ఆనవాయితీ. అచ్చారులు నీలిమందునూనెను రంగరించి గంగమ్మ ముఖానికి నీలిరంగును



అద్దారు. బంగారు పూతపూసిన చేప ఆకారంలో చెక్కబడిన ముక్కెరను అలంకరించారు. బంగారం రంగురేకుల చెవులను గంగమ్మ బొమ్మకు జోడించారు. చెవులకు బంగారంలా మెరి సే సింగపూరు రేకుతో చేయబడిన కమ్మలు, జుంకీలను అలంకరిస్తారుమంగళి వాళ్ళు గంగమ్మ బొమ్మ తలమీదతలవెనుక తెల్ల వెంట్రుకలను దారాల్లాగా పేడి, పొడవుగా వేలాడదీశారు. బంగారంలా ధగధగ మెరిసే సింగపూరు రేకుతోనే చేయబడి నగిషీలు చెక్కబడిన కిరీటాన్ని అమ్మవారికి అలంకరించారు. కిరీటం క్రింద మల్లెపూలతోను., కనకంబరాలతోను అలంకరిస్తారు. గంగమ్మ నుదురు భాగమంతా ఎర్రని కుంకుమను పట్టీలా పెట్టారు. నుదురు భాగం మధ్యలో వెండితో చేసిన అడ్డనామాలను అమర్చారు. కనుబొమ్మల మధ్య గంధంతో పెద్ద బొట్టును పెట్టారు. గంగమ్మ బొమ్మ నోరు తెరుచుకొని ఉన్నట్లుగా రూపాని పెట్టారు. నోటినిండా ఎర్రకుంకుమను నింపారు. వెదురు దెబ్బలతో చేసిన పళ్ళను పెట్టారు. చాకలి వాళ్ళు తెచ్చిన చీరను గంగమ్మ బొమ్మకు చుట్టారు. గొల్లవాళ్లే తెచ్చిన మంగళసూత్రాలను గంగమ్మ మెళ్ళో వేశారు. గంగమ్మ చీరకు ఒడిబాలును గొల్లవాళ్లే తెచ్చి పెట్టారు. కొద్దిసేపు బంగారు తాళిబొట్లును గంగమ్మ బొమ్మకు కట్టి తీశారు. కింద వెండితో చేసిన కన్నులను అమర్చుతారు. వెండి కన్నుల మధ్యలో నల్లని కనుగుడ్లు పెట్టడానికి ఖాళీ ప్రదేశం ఉంటుంది. కనుగుడ్లను మాత్రం చివరలో పెడ్తారు. నల్లగుడ్లను పెడితే గంగమ్మ బొమ్మకు ప్రాణం వచ్చినట్లు భావిస్తారు. తెల్లవారు జామున పేరంటాలు తాతయ్య గుంట గంగమ్మ గుడికి పేరంటాలు చేరుకున్నాయి. గుడి ముందున్న గంగమ్మ బొమ్మను చూస్తూనే పేరంటాలు వేషానికి పూనకం వచ్చి చిందులేసిచేటితో హారతి సమర్పించింది. గంగమ్మ బొమ్మ దగ్గరుండే వారు పేరంటాలు వేషానికి హారతిచ్చిగంగమ్మ పూలహారాన్ని తీసి పేరంటాలు వేషానికి వేస్తారుతర్వాత చుట్టూ ఉన్న జనం, అరుపులు, కేకలు, కిలారింపులు అధికమౌతాయి.

## మద్యం మాఫియా.. ఏజెన్సీలో అడ్డగోలు దందా...

భద్రాద్రి కొత్తగూడెం మే 14,

ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గం లోమద్యం మాఫియాకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని,లక్షల్లో మద్యాన్ని కొనుగోలు చేస్తున్న వ్యాపారులు అక్రమంగా కోట్ల రూపాయలకుపడగలెత్తేందుకు మాఫియాకు తెరలేపారని, ఎమ్మార్పీ కంటే అధిక ధరలతో అడ్డగోలుగా దందా చేస్తున్నారని, సామాజిక సేవకులు కర్నే బాబురావు ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో మద్యం షాపుల వ్యాపారులు సిండికేట్ తో విచ్చలవిడి అమ్మకాలకు తెర లేపారన్నారు.అధికారుల కనుసన్నల్లోనే 24 గంటల పాటు బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. ఓవైపు ప్రభుత్వ వైన్ షాపులలో మరో వైపు బెల్ట్ షాపులలో అధిక రేట్లకు మద్యం విక్రయాలు జరుగుతున్నా, ఎక్సైజు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు చేపట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అధిక ధరలపై మద్యం ఆగడాలపై ఫిర్యాదు చేసేందుకు ఎవరైనా ఎక్సైజ్ కార్యాలయానికి వెళితే మాత్రం అక్కడ అధికారులు అందుబాటులో ఉండరని, కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి ఎవరైనా మద్యం ఆగడాలపై ప్రశ్నిస్తే.. 'నిజమా? మా దృష్టికి రాలేదే'.? అంటూ? అమాయకపు చూపులు చూడటం అధికారులకు పరిపాటిగా మారిందన్నారు. మండల కేంద్రంలో ఎక్కడపడితే అక్కడ తాగినోడుకి తాగినంత...మందు మస్తుగా దొరుకుతున్నదని, ఏ ఊర్లె చూసినా, ఏ సందులో చూసినా బెల్టుషాపులు పుట్టగొడుగుల్లెక్క వెలుస్తున్నాయన్నారు. పగలు రాత్రి తేడా లేకుండా వాటిలో మద్యం బహిరంగంగా విక్రయిస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడ చూసిన వైన్ షాప్ టు వయా బెల్టు షాప్ ల అక్రమ రవాణా ఆర్టీసీ కార్గో రవాణాను తలపిస్తుందన్నారు. ఏజెన్సీలో అధిక ధరలతో అక్రమ దందా, మూడు పువ్వులు ఆరు కాయలుగా తేజరిల్లుతోందన్నారు. ఈ విషయంలో సంబంధిత ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతోందన్నారు. పట్టపగలే బెల్టు షాపులకు మద్యం తరలివెళ్తున్న, తెలిపినప్పటికీ, మద్యం అక్రమ విక్రయాల పట్ల ఎక్సైజ్ అధికారులు తమకేమీ పట్టవు అన్నట్టు గాఢ నిద్రలో మునిగి పోయారని విమర్శించారు.మరోవైపు బెల్ట్ షాపుల వల్ల మద్యపానం వినియోగం పెరగడమే కాకుండా నియంత్రణ లేని మద్యం అమ్మకాలతో అనేకమంది అప్పుల పాలవుతున్నారని, మహిళలు వేధింపులకు గురవుతారని,అల్లరి మూకలు పెట్రేగి పోతాన్నారని అందువల్ల బెల్ట్ షాపులను ఎక్కడకక్కడ కట్టడి చేయాలన్నారు. ప్రజల ఫిర్యాదులకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి వీటిపై కఠినంగా వ్యవహరించాలని కోరారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మద్యం అక్రమ దందాను నియంత్రించి, నిబంధనలను పాటించని వైన్ దుకాణాలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## డ్రైనేజీ సంపులో మృతదేహం

సికింద్రాబాద్.. మే 14, (

మహంకాళి పీఎస్ పరిధిలో డ్రైనేజీ సంపులో మృతదేహం లభ్యం అయింది. గ్రాండ్ మినర్వా హోటల్ డ్రైనేజి మ్యాన్ హోల్ లో గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని డ్రైనేజీ సంపు నుండి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న మహంకాళి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డ్రైనేజీ సంపులో ఆ వ్యక్తి ప్రమాదవశాత్తు పడ్డాడా లేక మరేదైనా జరిగిందా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.

## చిరు వ్యాపారాల షాపులను తొలగించిన అధికారులు

నాగర్ కర్నూలు మే 14

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రోడ్డు పక్కన చిరు వ్యాపారుల షాపులను అధికారులు కూల్చివేసారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న షాపులను కూల్చివేసారని వ్యాపారస్తులు ఆరోపించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు కొనసాగాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి విదేశీ పర్యటనలో వున్నారు. పథకం ప్రకారమే ఎమ్మెల్యే వెళ్లాక షాపులు కూల్చివేసి, తమ పొట్ట కొడుతున్నారంటూ చిరు వ్యాపారుల ఆవేదన వ్యక్తం చేసారు.

## ఈతకు వెళ్లి ఐదుగురు చిన్నారులు మృతి

కడప మే 14, (

కడప జిల్లాలో విషాదం అలుముకుంది. ఈతకు వెళ్లి ఐదుగురు చిన్నారులు మృతి చెందారు. బ్రహ్మంగారి మఠం మండలం మల్లేపల్లి చెరువులో ఈతకి దిగిన చిన్నారులు నీటిలో మునిగి మరణించారు. వేసవి సెలవులు కావడంతో ఐదుగురు విద్యార్థులు ఈతకు వెళ్లి గల్లంతయ్యారు. ఈతకు వెళ్లిన వారు ఎంతసేపూ తిరిగిరాకపోవడంతో సాయంత్రం వరకూ చూసిన తల్లిదండ్రులు తర్వాత వెదుకులాటను ప్రారంభించారు.అయితే బంధువుల ఇళ్లలోనూ లేకపోవడంతో సమీపంలోని చెరువు వద్దకు వెళ్లి వెతకగా పిల్లల దుస్తులు కనిపించాయి. దీంతో ఐదుగురు చిన్నారులు మరణించినట్లు తెలిసిన కుటుంబసభ్యుల రోదన వర్ణనాతీతంగా ఉంది. గజ ఈతగాళ్లను పిలిపించి చెరువులో వెతికించిన తర్వాత ఐదుగురి మృతదేహాలు లభ్యమయినట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పిల్లర్ గుంతలో పడి ఇద్దరు చిన్నారుల మృతి

మేడ్చల్ మే 14, ( హైదరాబాద్ నగరంలో విషాదం చోటుచేసుకుంది. ఉప్పల్ భాగాయత్ దగ్గర నిర్మాణంలో ఉన్న ఓ భవన స్థలంలో పిల్లర్ కోసం తవ్విన గుంతలో పడి ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మృతి చెందిన బాలురు అర్జున్ , మణికంఠ గా గుర్తించారు.

# తెలంగాణ బాటలో ఆంధ్రా...

విజయవాడ, మే 14,

నాన్‌లోకల్ కోటా రిజర్వేషన్లపై తెలంగాణ బాటలో ఏపీ పయనిస్తోంది. ఇప్పటికే తెలంగాణలో 15శాతం నాన్ లోకల్ కోటాను తెలంగాణ స్థానికత కలిగిన వారికి పరిమితం చేయగా తాజాగా ఏపీలో కూడా అదే విధానాన్ని అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్థానికేతర కోటాకు కొత్త నిర్వచనాలపై స్పష్టత ఇచ్చింది.ఏపీలో 15శాతం నాన్ లోకల్ కోటా రిజర్వేషన్లను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాజా నిర్ణయంతో ప్రొఫెషనల్ కోర్సులు, డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్య కోర్సుల్లో ప్రస్తుతం అమలవుతున్న 15% నాన్ లోకల్, జనరల్ కోటా సీట్లను ఇకపై పూర్తిగా ఏపీ వారికే కేటాయిస్తారు. 2025-26 విద్యా సంవత్సరంలో నాన్ లోకల్ కోటా 15% సీట్లు ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగిన విద్యార్థులకే దక్కుతాయి. నాన్ లోకల్ సీట్లలో తెలంగాణకు చెందిన వారికి కూడా అవకాశం ఉండేది. ప్రభుత్వ ఉత్తర్వులతో తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల వారికి ఈ అవకాశం ఉండదు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఉన్నత విద్యలో ప్రొఫెషనల్ కోర్సుల్లో అడ్మిషన్లు, ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిబంధనల్లో స్థానిక, స్థానికేతర నిర్వచనాలను స్పష్టం చేస్తూ ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ జీవో-20, 21, 22లను జారీ చేశారు. తెలంగాణలో స్థానికతపై ఆ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్థానికులకే వర్తింప చేయాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో కన్వీనర్ కోటా సీట్లు 10%లో 85% సీట్లను స్థానికులకు కేటాయిస్తారు.

రెండు రీజియన్ల పరిధిలో ప్రవేశాలు..

ఏపీలో స్థానికత రెండు రీజి యన్లుగా అమలు చేస్తారు. ఆంధ్ర యూనివర్శిటీ, శ్రీవేంకటేశ్వర వర్సిటీ రీజియన్లుగా స్థానికతను నిర్ణయిస్తారు. విభజన తర్వాత 10 ఏళ్లుగా ఏపీలో ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర, ఉస్మానియా రీజియన్లుగా సీట్ల భర్తీ చేసేవారు. తాజాగా ఉస్మానియా రీజియన్ ఏపీలో తొలగించారు. ఇకపై ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర రీజియన్ల వారీగా సీట్లను భర్తీ చేస్తారు.

ఆంధ్ర రీజియన్‌లో ఈ జిల్లాలు..

ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు ఏయూ పరిధిలో ఉంటాయి. ఈ జిల్లాల్లో చదివే విద్యార్థులను ఏయూ రీజియన్ స్థానికులుగా పరిగణిస్తారు.

శ్రీ వేంకటేశ్వర పరిధిలో జిల్లాలు...

ఉమ్మడి అనంతపురం, కర్నూలు, చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాలు ఎస్వీయూ పరిధిలో ఉంటాయి. ఈ జిల్లాల వారిని ఎస్వీ లోకల్‌గా పరిగణిస్తారు.స్థానికేతర, జనరల్ కోటా 15% సీట్ల కేటాయింపునకు కొన్ని నిబంధనలు విధించారు. ఆంధ్ర వర్సిటీ రీజియన్ అభ్యర్థులు.. శ్రీవేంకటే శ్వర రీజియన్‌లో 15% సీట్లకు పోటీ పడొచ్చు. శ్రీవేంకటేశ్వర రీజియన్ విద్యార్థులు.. ఆంధ్రా ప్రాంతంలో 15% స్థానికేతర సీట్లకు అర్హులవుతారు.

ఉద్యోగ ఉపాధి కారణాల రీత్యా తల్లిదండ్రులు ఇతర రాష్ట్రాల్లో ఉంటున్నా.. ఇద్దరిలో ఎవరైనా ఒకరు గతంలో పదేళ్ల పాటు ఏపీలో నివసించిన వారై ఉంటే వారి పిల్లలు ఈ కోటాలో పోటీ పడొచ్చు.

అభ్యర్థి ఏపీలో కనీసం 10 ఏళ్లు నివసించి ఉండాలి. రాష్ట్రం బయట చదువుకున్న కాలాన్ని మినహాయించిన తర్వాత పదేళ్లు ఏపీలో నివాసం ఉండాలి.

అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులకు గతంలో మాదిరిగానే రీజియన్ల వారీగా ఆరు నుంచి ఇంటర్మీడి యట్ చదువును ప్రామాణికంగా తీసుకుంటారు. బీటెక్, బీఫార్మసీ, బీఎస్సీ తదితర కోర్సులకు మొదట తొమ్మిదో తరగతి నుంచి ఇంట ర్మీడియట్ వరకు వరసగా నాలుగేళ్ల చదువును పరిగణలోకి తీసుకుంటారు.9 నుంచి ఇంటర్మీడియట్ వరకు వరసగా నాలుగేళ్లు ఆయా రీజియన్లలో చదవకపోయినా.. ఏడేళ్లలో నాలుగేళ్లు చదివి ఉండాలి. ఏడేళ్ల కాలంలో ఎక్కువ కాలం చదివిన ప్రాంతాన్ని వారి స్థానికతకు ప్రామాణికంగా తీసుకుంటారు.

స్థానిక ప్రాంతంలో ఏ విద్యా సంస్థల్లోనూ నాలుగేళ్లు చదవకపోయినా.. అభ్యర్థి హాజరయ్యే అర్హత పరీక్షకు ముందు నాలుగేళ్లు ఏ ప్రాంతంలో నివాసం ఉంటే దాన్ని స్థానికతగా పరిగణిస్తారు.

రెండు లేదా అంత కంటే ఎక్కువ ప్రాంతాల్లో చదివిన కాలం సమానంగా ఉంటే చివరిగా చదివిన ప్రాంతాన్ని స్థానికతగా తీసుకుంటారు.

రాష్ట్రంలో ఏడేళ్లు ఏ విద్యాసంస్థల్లో చదవకపోయినా.. అర్హత పరీక్ష రాయక ముందు నుంచి ఏడేళ్ల పాటు ఏపీలో నివసించి ఉంటే స్థానిక అభ్యర్థులుగా లెక్కిస్తారు. ఏపీలో ఉన్న ఏడేళ్లలో ఎక్కడ ఎక్కువ కాలం నివసించి ఉంటారో అక్కడ స్థానికులుగా పరిగణనలోకి వస్తారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, విశ్వవిద్యాల యాలు, ఇతర అనుబంధ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యో గుల పిల్లలు ఏ రాష్ట్రానికి చెందిన వారైనా నాన్ లోకల్ సీట్లకు పోటీ పడొచ్చు.

రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల జీవిత భాగస్వాములు కూడా నాన్‌లోకల్ కోటాకు అర్హులు అవుతారు. ఇతర రాష్ట్రాల వారు ఇక్కడ పనిచేస్తుంటే వారి భాగస్వామి భార్య లేదా భర్త స్థానికేతర కోటాకు దరఖాస్తు చేసుకోవచ్చు.

## పీవీని సొంతం చేసుకొనే పనిలో కమలం...

### గతేడాది భారత రత్న.. ఈ ఏడాది విగ్రహం...

హైదరాబాద్, మే 14, (

దేశ రాజధానిలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటుకు అనుమతులు వచ్చాయి.ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలలకే పీవీ విగ్రహం ఏర్పాటుకు లైన్ క్లియర్ కావడం చర్చనీయాంశంగా మారింది.జూన్ 28న పీవీ జయంతి. ఈలోగా తెలంగాణ భవన్ వద్ద పీవీ విగ్రహం ఏర్పాటుకు ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ అనుమతి ఇచ్చింది.అయితే, విగ్రహ ఏర్పాటుపై ఇప్పటివరకు తమకు ఎలాంటి సమాచారం లేదని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది.మార్చి 27వ తేదీన ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ సమావేశం జరిగింది.

ఇందులో 'అదనపు వివరాలు' కింద న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్డీఎంసీ) పంపించిన ఆన్‌లైన్ దరఖాస్తుపై కమిషన్ చర్చించినట్లుగా మినిట్స్ లో ఉంది.ఇందులో పీవీ నరసింహారావు విగ్రహం తెలంగాణ భవన్ వద్ద ఏర్పాటు చేసేందుకు అనుమతించింది కమిషన్.చుట్టూ ఉన్న పచ్చదనం, ఫుట్‌పాత్‌లకు ఇబ్బంది లేకుండా చూడాలని స్పష్టం చేసింది."రాత్రిళ్లు కూడా విగ్రహం స్పష్టంగా కనిపించేలా లైటింగ్ ఉండాలి. కాంతి కాలుష్యం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి" అని సమావేశం మినిట్స్ లో పేర్కొంది.ఢిల్లీలో పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటు చేస్తామంటూ పీవీ నరసింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు 2024 ఏప్రిల్ 24న న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకుంది."ఏపీ భవన్ లేదా తెలంగాణ భవన్ వద్ద కాంస్య విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి" అని కోరింది.ఇప్పటికే ఢిల్లీలోని ఏపీ భవన్ వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం ఉంది. ఇది ఏపీ భవన్ (కాంపౌండ్ వాల్) బయట ఫుట్‌పాత్ పక్కన ఉంది. టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పని చేశారు.ప్రకాశం పంతులు విగ్రహాన్ని 1992 నవంబరు 8న అప్పుడు ప్రధానిగా ఉన్న పీవీ నరసింహారావు ఆవిష్కరించారు.పీవీ నరసింహారావు విగ్రహ ఏర్పాటుకు ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ అనుమతించగా, కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావాల్సి ఉంటుందని తెలంగాణ ప్రభుత్వ అధికారి ఒకరు బీబీసీతో చెప్పారు"పీవీ విగ్రహం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌ది కాదు. దీనిపై పాలకమండలి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది" అని కార్పొరేషన్ చైర్ పర్సన్ కేశవ్ చంద్ర చెప్పినట్లుగా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రాసింది."పీవీ విగ్రహం ఏర్పాటుపై తెలంగాణ ప్రభుత్వానికి ఇంకా ఎలాంటి అధికారిక సమాచారం లేదు" అని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి చెప్పారు.ఒకవేళ ప్రకాశం పంతులు విగ్రహం వద్ద పెట్టుకుంటే, అది ఏపీ లేదా తెలంగాణ భవన్ పరిధిలోకి రాదని చెప్పారాయన.ఢిల్లీ ఆర్ట్ కమిషన్ పీవీ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడంతో, తెలంగాణ ప్రభుత్వం తరఫున విగ్రహం పెడతామంటే స్వాగతిస్తామని పీవీ నరసింహారావు మనవడు ఎన్వీ సుభాష్ చెప్పారు.ఢిల్లీలో పీవీ విగ్రహం ఏర్పాటుకు 2005 నుంచి ప్రతిపాదిస్తూ వచ్చినట్లు ఎన్వీ సుభాష్ చెప్పారు.'యూపీఏ ప్రభుత్వంలో అనుమతులు రాలేదు. పీవీకి భారతరత్న ఇచ్చాక మా కుటుంబం ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమైంది. ఆ సందర్భంలో కూడా పీవీ విగ్రహం ఏర్పాటు అంశం చర్చకు వచ్చింది'' అని బీబీసీతో చెప్పారు ఎన్వీ సుభాష్.మొదటి నుంచి గాంధీ కుటుంబానికి విధేయుడిగా పీవీకీ గుర్తింపు ఉంది. 2004డిసెంబరులో గార్డియన్ పత్రిక దీనికి ఒక ఉదాహరణను తన కథనంలో పేర్కొంది."1984లో ఇందిరా గాంధీ హత్య జరిగినప్పుడు ఆయన కేంద్ర హోం శాఖ మంత్రిగా ఉన్నారు. సాంకేతికంగా చూస్తే భద్రత వైఫల్యానికి బాధ్యులయ్యేవారు. కానీ, తర్వాత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ.. ఆయన్ను రక్షణ మంత్రిగా కేబినెట్ లోకి తీసుకున్నారు" అని గార్డియన్ పత్రిక కథనంలో పేర్కొంది.పీవీ మరణించినప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని యూపీఏ సంకీర్ణ కూటమి కేంద్రంలో అధికారంలో ఉంది.నాటి సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంది.ప్రధానిగా పని చేసిన పీవీకి ఢిల్లీలో అంత్యక్రియలు నిర్వహించకుండా హైదరాబాద్ తరలించడం, భౌతిక కాయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకి అనుమతించకపోవడం, ఢిల్లీలో స్మారకం ఏర్పాటుచేయకపోవడంపైన అప్పట్లో విమర్శలు వచ్చాయి. సోనియాతో పీవీ నరసింహారావుతో సరైన సంబంధాలు ఉండేవి కావని, ఒకరి పట్ల మరొకరు అనుమానంతోనే ఉండేవారని కాంగ్రెస్ సీనియర్ నేత మార్గరెట్ అల్వా స్వీయ చరిత్రలో ప్రస్తావించారు. పీవీ ప్రభుత్వంలో ఆమె సిబ్బంది వ్యవహారాల మంత్రిగా పనిచేశారు.'కరేజ్ అండ్ కమిట్‌మెంట్' పేరుతో ఆమె రాసుకున్న ఆత్మకథలో సోనియా, పీవీలకు సంబంధించిన ఆసక్తికర అంశాలను వెల్లడించారు."1992లో బోఫోర్స్ కేసులో పోలీసు ఫిర్యాదును కొట్టివేస్తూ ఢిల్లీ హైకోర్టు తీర్పునిచ్చింది. ఆ ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాలు చేయాలని పీవీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంపై సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబ్రీ మసీదు ఘటన తర్వాత ఇద్దరి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం మొదలైంది" అని ఆ పుస్తకంలో మార్గరెట్ అల్వా పేర్కొన్నారు.2024 ఫిబ్రవరిలో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించింది. పీవీ శత జయంతి ఉత్సవాలను తెలంగాణలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించింది.నెక్లెస్ రోడ్డులో పీవీ విగ్రహం ఏర్పాటు చేయడంతోపాటు నెక్లెస్ రోడ్డు పేరును 'పీవీ నరసింహారావు మార్గ్' అని పేరు మార్చింది.ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. గాంధీల కుటుంబంతో పీవీకి సత్సంబంధాలు లేవన్న వాదనలు ఉన్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పీవీ నరసింహారావు విగ్రహ ఏర్పాటు విషయంలో ఎలా వ్యవహరిస్తోందో చూడాల్సి ఉంది."పీవీ తెలంగాణకు చెందిన వ్యక్తి. ఆయన విగ్రహం ఢిల్లీలో పెట్టాలనుకుంటే పెట్టుకోవచ్చు" అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు .అయితే, పీవీ విగ్రహం తెలంగాణ భవన్ వద్ద ఏర్పాటు చేసేందుకు ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ అనుమతించినా, విగ్రహ ఏర్పాటుకు స్థలం ఎక్కడనే విషయంపై స్పష్టత లేదు.ఆంధ్రప్రదేశ్ భవన్ ఉన్న ప్రాంతాన్ని విభజించి.. ఏపీ, తెలంగాణకు విడిగా భవనాలు నిర్మించనున్నారు.ఇప్పటికే ఉన్న ప్రకాశం పంతులు విగ్రహం పక్కన ఏర్పాటు చేస్తారా, మరో ప్రదేశం గుర్తిస్తారా, మరొకచోటైతే అది ఏపీ భవన్ నిర్మించే వైపు వస్తుందా లేదా తెలంగాణ భవన్ వైపు ఉంటుందా..అనే విషయంపైనా స్పష్టత రావాల్సి ఉంది.

===============

## స్టీల్ ప్లాంట్ ఎదుట అఖిల పక్ష కార్మిక సంఘాల అందోళన

విశాఖపట్నం

విశాఖ స్టీల్ యాజమాన్యం క్రమ శిక్షణ పేరుతో స్టీల్ కార్మికుల పై సస్పెన్షన్, షో కాజ్ నోటీసులు తక్షణం ఎత్తివేయాలని స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు యాజమాన్యం డిమాండ్ చేశారు.స్టీల్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఏఐటియుసి అధ్యక్షు లు కె ఎస్ ఎన్ రావు అధ్యక్షత వహించారు.ఈ ధర్నాను ఉద్దేశించి స్టీల్ సిఐటియు గౌరవ అధ్యక్షులు జె అయోధ్యరామ్ మాట్లాడుతూ స్టీల్ యాజమాన్యం క్రమశిక్షణ పేరుతో నియంతృత్వాన్ని ప్రదర్శిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మికులను వారి హక్కులను కూడా కాలరాస్తూ నేడు యాజమాన్యం కార్మిక వర్గాన్ని తీవ్ర భయభ్రాంతు లోకి నెడుతోందని ఆయన వివరించారు. ఈ స్థితి కొనసాగదని యాజమాన్యం పునరాలోచించి తగు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి వార్షికోత్సవం

బద్వేలు మే 14, బద్వేలు నియోజకవర్గ పోరుమామిళ్ల రంగసముద్రం పంచాయతీలోని టీటీడీ కళ్యాణ మండపం సమీపంలో వెలిసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ వారి దేవాలయ దేశము వార్షికోత్సవం పురస్కరించుకుని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి సతీమణి తులసిమ్మ పట్టు వస్త్రాలు సమర్పించారు అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి , రంగసముద్రం వైస్ సర్పంచ్ రుద్రవరం ప్రసాద్ జగన్మోహన్ ఆచారి, శ్రీనివాసులు ఆచారి, బాలుడు ఆచారి, ఆలయ కమిటీ సభ్యులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బదిలీపై వెళుతున్న అధికారికి ఘన సన్మానం

కమాన్ పూర్ మే 14,

సింగరేణి సంస్థ ఆర్జీ టు పరిధిలోనివకీల్ పల్లి గనిలో గ్రూప్ ఇంజనీర్ గా విధులు నిర్వహించి బదిలీపై కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ కు వెళుతున్న చంద్రశేఖర్ ని వకీల్ పల్లి గని మేనేజర్ రవి కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మరియు ఇతర



అధికారులు, ఉద్యోగులు అన్ని యూనియన్ల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు ఉద్యోగులు వారితో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ తిరుపతి, డివైపిఎం శ్యాంప్రసాద్ అన్ని యూనియన్ల నాయకులు, వకీల్ పల్లి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ మృతి

ఏలూరు మే 14,

ఏలూరు జిల్లా పోలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం చోటుచేసుకుంది.కుంకాల గ్రామానికి చెందిన గిరిజన మహిళ శిరీష ప్రసవం కోసం ఆసుపత్రిలో చేరింది. కొంతసేపటికే మహిళ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. నర్సులు చికిత్స అందించడంతోనే శిరీష మృతి చెందిందని ఆమె భర్త ఆరోపిస్తున్నాడు. శిరీష మృతదేహంతో ఆసుపత్రి బయట ఘోరంగా విలపిస్తున్నాడు. దీనికి సంబంధించిన వీడియో నెటిజన్లను కంటతడి పెట్టిస్తోంది.

## శ్రీ శివరామ నంద సరస్వతి స్వామిని కలిసిన బద్వేలు సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు

బద్వేలు మే 14,

శ్రీ శ్రీ శ్రీ శివరామానంద సరస్వతి స్వామి ( బద్వేల్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివరామకృష్ణ రావు ) వారిని బద్వేల్ మండలము బద్వేల్ మున్సిపాలిటీకి చెందిన సర్పంచులు, మాజీ సర్పంచులు, బద్వేల్ మండల ఉపాధ్యక్షులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డ్ ఇన్చార్జులు, తదితరులు బుధవారం పోరుమామిళ్ళ వారి నివాసం నందు మర్యాదపూర్వకముగా కలిసి స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగినది. ఈ సందర్భముగా బద్వేల్ నియోజకవర్గ రాజకీయ స్థితిగతుల గురించి కూడా స్వామివారికి వివరించడం జరిగినది×శ్రీ శ్రీ శ్రీ శివరామానంద సరస్వతి స్వామి వారిని బద్వేల్ మండలము మరియు బద్వేల్ మున్సిపాలిటీకి చెందిన సర్పంచులు, మాజీ సర్పంచులు, బద్వేల్ మండల ఉపాధ్యక్షులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డ్ ఇన్చార్జులు, తదితరులు పోరుమామిళ్ళ వారి నివాసం నందు మర్యాదపూర్వకముగా కలిసి స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగినది. ఈ సందర్భముగా బద్వేల్ నియోజకవర్గ రాజకీయ స్థితిగతుల గురించి కూడా స్వామివారికి వివరించడం జరిగినది

# భారత్, పాకిస్తాన్... వాణిజ్యం ఎవరికి లాస్

న్యూఢిల్లీ, మే 14, (

భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను తానే ఆపినట్లు అమెకా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుగా ప్రకటించారు. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని వెల్లడించారు. రెండు రోజుల తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య అణు యుద్ధాన్ని కూడా తానే ఆపినట్లు తెలిపారు. యుద్ధం ఆపకుంటే రెండు దేశాలతో వాణిజ్యం నిలిపివేస్తామని హెచ్చరించడంతో రెండు దేశాలు యుద్ధం ఆపాయని మరో ప్రకటన చేశారు. దీంతో ఇప్పుడు దీనిపై భారత్ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. అమెరికా భారత్ పాకిస్థాన్‌లతో వాణిజ్య సంబంధాలను పూర్తిగా నిలిపివేస్తే నష్టపోయేది ఎవరు, లాభ పడేది ఎవరు అన్న అంశాలపై చర్చలు జరుగుతున్నాయి.

భారత్‌పై ప్రభావం

భారత్?అమెరికా మధ్య 2021?22లో ద్వైపాక్షిక వాణిజ్యం 119.42 బిలియన్ డాలర్లు దాటింది, ఇందులో 76.11 బిలియన్ డాలర్లు ఎగుమతులు, 43.31 బిలియన్ డాలర్ల దిగుమతులు. అమెరికా భారత్‌కు ప్రధాన ఎగుమతి గమ్యస్థానం, మొత్తం ఎగుమతుల్లో 18% వాటా కలిగి ఉంది.

వాణిజ్యం ఆగిపోతే..

ఎగుమతి నష్టం: ఫార్మాస్యూటికల్స్, సాఫ్ట్‌వేర్ సేవలు, ఆభరణాలు, టెక్స్‌టైల్స్ వంటి రంగాలు భారీగా నష్టపోతాయి.

సేవల రంగం: భారత్ యొక్క ఐటీ మరియు బీపీవో సేవలు అమెరికా మార్కెట్‌పై ఎక్కువగా ఆధారపడతాయి. ఎఅూ, ఇన్ఫోసిస్ వంటి కంపెనీలు గణనీయమైన ఆదాయాన్ని కోల్పోవచ్చు.

వ్యూహాత్మక నష్టం: అమెరికాతో రక్షణ ఒప్పందాలు మరియు సాంకేతిక భాగస్వామ్యం (ఉదా., డిఫెన్స్ టెక్నాలజీ షేరింగ్) ఆగిపోవడం వల్ల భారత్ యొక్క రక్షణ సామర్థ్యాలు దెబ్బతినవచ్చు.

పరోక్ష ప్రభావం: అమెరికా తన వాణిజ్య ఒప్పందాలను రద్దు చేస్తే, భారత్ ఇతర మార్కెట్ల (యూరోపియన్ యూనియన్, ఆసియా) వైపు మళ్లవచ్చు, కానీ ఈ పరివర్తనకు సమయం, వనరులు అవసరం.

భారత్ ప్రత్యామ్నాయ మార్గాలు

భారత్ యొక్క వైవిధ్యమైన ఎగుమతి మార్కెట్లు (యూరోప్, మధ్యప్రాచ్యం, ఆసియా), దేశీయ ఆర్థిక వృద్ధి ఈ నష్టాన్ని కొంతవరకు తగ్గించగలవు. అమెరికా విధించే టారిఫ్‌లను ఎదుర్కోవడానికి భారత్ ఫార్మాస్యూటికల్స్, ఆటోమొబైల్స్ వంటి రంగాలలో తక్కువ టారిఫ్‌లను ప్రతిపాదించవచ్చు.

పాకిస్థాన్‌పై ప్రభావం

పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ భారత్‌తో పోలిస్తే చిన్నది, అమెరికాపై ఎక్కువగా ఆధారపడుతుంది. అమెరికా పాకిస్థాన్‌కు ప్రధాన ఎగుమతి గమ్యస్థానం, ప్రధానంగా టెక్స్‌టైల్స్, కాటన్, లెదర్ ఉత్పత్తులు.

వాణిజ్యం ఆగిపోతే:

ఎగుమతి నష్టం: పాకిస్థాన్ యొక్క టెక్స్‌టైల్ రంగం, దాని ఆర్థిక వ్యవస్థలో 60% వాటా కలిగి ఉంది, తీవ్రంగా దెబ్బతింటుంది.

సైనిక సహాయం: అమెరికా నుండి సైనిక సహాయం (ఆయుధాలు, శిక్షణ) ఆగిపోతే, పాకిస్థాన్ యొక్క రక్షణ సామర్థ్యాలు బలహీనపడతాయి. ఇది భారత్‌తో సైనిక అసమానతను మరింత పెంచుతుంది.

ఆర్థిక సంక్షోభం: పాకిస్థాన్ ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో ఉంది, అమెరికా నుంచి ఆర్థిక సహాయం లేదా వాణిజ్యం ఆగిపోతే, దాని ఆర్థిక వ్యవస్థ మరింత క్షీణిస్తుంది.

చైనా ఆధారం: పాకిస్థాన్ చైనా?పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ ద్వారా చైనాపై ఆధారపడవచ్చు, కానీ ఇది దీర్ఘకాల రుణ భారాన్ని పెంచుతుంది.

రాజకీయ, వ్యూహాత్మక నష్టం..

అమెరికా సహాయం లేకుండా, పాకిస్థాన్ యొక్క భౌగోళిక రాజకీయ ప్రాముఖ్యత (ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ సరిహద్దులు) తగ్గవచ్చు. అమెరికా పాకిస్థాన్‌ను 'మేజర్ నాన్?నాటో అలై'గా గుర్తించినప్పటికీ, ఈ సంబంధం ఆగిపోతే, పాకిస్థాన్ అంతర్జాతీయంగా ఒంటరిగా మిగిలిపోవచ్చు. భారత్ నుండి ఫార్మాస్యూటికల్స్, ఐటీ సేవలు, పాకిస్థాన్ నుండి టెక్స్‌టైల్స్ వంటి దిగుమతులు ఆగిపోతే, అమెరికా సరఫరా గొలుసులు దెబ్బతింటాయి. ఉదాహరణకు, భారత్ నుంచి జనరిక్ ఔషధాలపై అమెరికా ఆధారపడుతుంది.

వ్యూహాత్మక నష్టం: భారత్‌ను ఒక ముఖ్యమైన భాగస్వామిగా (ఇండో?పసిఫిక్ వ్యూహంలో చైనాకు కౌంటర్‌గా) కోల్పోవడం వల్ల అమెరికా, ఆసియా ప్రాంతంలో ప్రభావం తగ్గుతుంది. పాకిస్థాన్‌తో సంబంధాలు ఆగిపోతే, ఆఫ్ఘనిస్థాన్, మధ్య ఆసియాలో అమెరికా యొక్క గూఢచర్య సామర్థ్యాలు దెబ్బతినవచ్చు.

ప్రపంచ వాణిజ్యం: అమెరికా ఈ రెండు దేశాలతో వాణిజ్యాన్ని ఆపితే, ఇతర దేశాలు (చైనా, రష్యా) ఈ శూన్యతను పూరించే అవకాశం ఉంది, దీనివల్ల అమెరికా ప్రపంచ ఆర్థిక ప్రభావం తగ్గవచ్చు.

ఎవరికి ఎక్కువ నష్టం?

పాకిస్థాన్: దాని చిన్న ఆర్థిక వ్యవస్థ, అమెరికాపై ఎక్కువ ఆధారం, ఇప్పటికే ఉన్న ఆర్థిక సంక్షోభం కారణంగా పాకిస్థాన్ అత్యధిక నష్టాన్ని చవిచూస్తుంది. చైనా సహాయం ఉన్నప్పటికీ, దీర్ఘకాల రుణ భారం, సైనిక బలహీనత పాకిస్థాన్‌ను ఎక్కువ ప్రమాదంలోకి నెట్టవచ్చు. భారత్: భారత్ కూడా నష్టపోతుంది, కానీ దాని వైవిధ్యమైన ఆర్థిక వ్యవస్థ, ఇతర మార్కెట్లతో సంబంధాలు, దేశీయ ఉత్పత్తి సామర్థ్యం వల్ల ఈ నష్టాన్ని తట్టుకోగలదు.

అమెరికా: అమెరికా ఆర్థికంగా కొంత నష్టపోతుంది, కానీ దాని ప్రపంచ ఆర్థిక ఆధిపత్యం మరియు ఇతర భాగస్వాములతో సంబంధాలు ఈ ప్రభావాన్ని తగ్గిస్తాయి.

## ట్రాక్టర్, బోలెరో ఢీ.. ఒకరు మృతి

నల్గొండ మే 14, (


మాడుగులపల్లి మండల కేంద్రం శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ ను బొలెరో వాహనం ఢీకొంది. ఘటనలో ఒకరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా వుంది,. నలుగురికి గాయాలు అయ్యాయి. మృతుడు మిర్యాలగూడ (మం) రుద్రారం గ్రామానికి చెందిన రామయ్య గా గుర్తించారు

## నేడు ఆయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

మానవ జాతి వికాసానికి సృష్టి అందించిన వరప్రసాదమే సర్ ఆర్థ్ కాటన్. మదరాసు రాష్ట్రంలో వారు అమలు చేసిన నీటి పారుదల పనులు అద్వితీయమైన విజయాలు సాధించాయి. సర్ ఆర్థర్ కాటన్ దూరదృష్టి, సునిశిత మేధాశక్తి అమోఘం, అద్వితీయం. దక్షిణ భారతావనిలో ఎన్నో నీటి పారుదల రూపకల్పన చేసిన అన్న దాత సర్ ఆర్థర్ కాటన్ ను ప్రభుత్వం సముచితంగా అనేక బిరుదులతో సన్మానించింది.

1803 మే 15వ తేది కాటన్ జన్మించారు. కుటుంబంలో అందరికంటే తల్లి వ్యక్తిత్వ ప్రభావం ఆయనపై పడింది. కాటన్ చిన్నతనం నుంచి మనో వికాసానికి సాహసానికి, ధైర్యానికి, దీక్షకు మారుపేరు. తల్లి ఇచ్చిన శిక్షణ కాటన్ కి ఎంతో ఉపక రించింది. 15 ఏళ్ళ ప్రాయంలో ఇండియాకు వెళ్ళడానికి స్కాలర్ షిప్ పొందారు. 1819 సం?? నికి ఆర్థర్ కాటన్ జాగ్రత్తగా చదువుకొని



మంచి క్రమశిక్షణతో మెలిగి అది స్కాంబి లో చక్కగా విద్యనభ్యసించి ఏ పరీక్షకు హాజరు కాకుండానే రాయల్ ఇంజనీర్ సర్టిఫికేట్ ఆధారంగా ఉద్యోగం సంపాదించారు. 1821 లో 18 సం?? ప్రాయంలో ఇండియాలో ఉద్యోగంలో నియమింపబడ్డారు. 1822 సం??లో అనేక జిల్లాల్లోని చెరువు మరమత్తు పనులను పర్యవేక్షించే పనిని అప్పగించారు. 1824 సం?? వరకు ఈవిధంగా పనిచేసి మద్రాసు దక్షిణాన కొన్ని మైళ్ళ దూరంతో వున్న మిలిటరీ స్థావరమైన థామస్ మౌంట్ దగ్గర భవనాలు నిర్మించడానికి నియమించబడిరి. ఎనిమిదేళ్ళ సర్వీసు అయిన తర్వాత కెప్టెన్ ర్యాంక్ కు ఎదగారు. ఆయల కృషి వల్ల తంజావూరు జిల్లాలోని అనే నిర్మాణపు పనులు పూర్తి అయి రాష్టంతో సంపన్న జిల్లా గా మారింది.

1828 – 29 సం?? లలో అనేక ప్రణాళికలకు రూపకల్పన చేశారు. తరువాత అనారోగ్బ కారణాలవల్ల ఇంగ్లాండు తిరిగి వెళ్ళనలసి వచ్చింది. 1832 లో తిరిగి ఉద్యోగంలో ప్రవేశించారు. శక్తికి మించిన శ్రమ చేయడం వల్ల తరచు అనారోగ్యానికి గురయ్యేవారు. ఈసారి ఆస్ట్రేలియాకు వెళ్ళవలసి వచ్చింది. అక్కడ వుండగా ఒక ధనవంతుని కుమార్తె ఎలిజబెత్ ని ప్రేమించి వివాహమాడారి. 1841 సం?? లో అక్టోబరు 10వ తేదీన వీరి వివాహం జరిగింది. తరువాత తిరిగి టాస్మోనియా వెళ్ళారు. ఆ సమయంలో రాజమండ్రి జిల్లా పరిస్తితి అద్వాహ్నంగా ఉండేది. గోదావరి తో పారే నీటిని వినియోగించి ఆ భూములను సస్యశ్యామలం చేయటం జరిగింది. అప్పటినుంచీ రాజమండ్రి జిల్లా గోదావరి జిల్లా గా పేరు గాంచింది. గోదావరి నదిపై 12 లక్షల ఎకరాల సాగుకు ఉపయోగపడే ఒక ఆనకట్ట నిర్మించబడింది. ఈ ఆనకట నిర్మాణం ద్వారా ఆయన కన్న కలలు నిజమయ్యాయి. కాల్వలు తరువాత కాల్వలు, పిల్లకాత్వతు, పంట కాల్వలు త్రవ్వడం జరిగింది. 1841 నుండి 45 సం??లు నీటి పారుదల పథకాల అమలుకై ఆయన నిర్విరామ కృషి చేశారు. 1881 వ సం??లో ప్రచురించిన "వీలున్నచోట నీటి పారుదలకు కాల్వలను ఏర్పాటు చేయాలి. వర్షపు నీరు, బావి నీరు, ఇతర విధానాల ద్వారా లభించే నీటి కన్నా భూమిని సారవంతం చేసే ఎరువు గల్గిన నీటుని పొలాలలకు కాల్వుల దారా పారించవచ్చును. "ఒక చోటినుండి ఇంకొక చోటికి ఉత్పత్తులను కారు చౌక ఎగుమతి చేయడానికి నీటి కంటే మరొక ఉత్తమ సాధనం లేదు. ఆ కారణంగా నీటి పారుదల కాల్వలను స్టీమ్ బోట్ లు తిరగడానికి వాలుగా నౌకాయాన సౌకర్యాలు కల్పించారు. ధవళేశ్వరం ఆలకట్ట నిర్మాణంలో సర్ ఆర్థర్ కాటన్ చూపిన ప్రతి భాపాటవాలు నేటికి మరువలేనివి. ఈ బ్యారేజి నిర్మాణం వల్ల గోదావరి డెల్టాలో 13,75,000 టన్నులు, ధాన్యము, 16,38,000 చెరుకు, 34,000 టన్నుల పప్పు ధాన్యము, చిరుధాన్యాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ వ్యారేజి నిఢిని 3.6. కి.మీ. దేశంతో కెల్ల అతి పెద్దదైల ధవళేశ్వరం బ్యారేజి సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజిగా పిలువ బడుతున్నది. ఇండియాలో పబ్లిక్ వర్క్స్ అనే పుస్తకాన్ని కూడా ఆయన రాసారు. మానవ జాతి మహోదయానికి ఇంజనీరుగా రచయితగా ఆలోచలా పరులుగా శ్రీ కాటన్ చేసిన కృషి చిరస్మరణీయమైంది.

ఆయన పేదరిక నిర్మూలనకు కరువు నివారణకు అనేక నీటి పథకాలు అమలు చేసి చరిత్ర ప్రసిద్ధుడైయాడు. ఎన్ని పనులు చేసినా ఆయన సామాన్యుడే. ధర్మాన్ని నిర్వర్తించాడు. అభివృద్ధే ఆయన ఆదర్శం. అందుకే ఆయనను అన్నదాతగా పిలిచేవారు. ప్రజల హృదయాలలో శాశ్విత స్థానాన్ని ఏర్పరచుకొని 1899 జులై 24వ తేది పరమపదించారు.

# తారకరాముడికే గులాబీ పగ్గాలు

హైదరాబాద్, మే 14,

తెలంగాణలో ప్రధాన రాజకీయ పార్టీలలో భారత రాష్ట్ర సమితి ఒకటి. ఇది రెండు పర్యాయాలు తెలంగాణలో అధికారాన్ని చలాయించింది. ముఖ్యమంత్రిగా కేసీఆర్ రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించారు.. తెలంగాణ ముఖ్యమంత్రిగా మాత్రమే కాదు.. భారత రాష్ట్ర సమితి కి అధ్యక్షుడిగా కేసీఆర్ కొనసాగారు. అధికారం పోయిన తర్వాత కూడా ఆయన అదే స్థానంలోనే ఉన్నారు. ఇక ఆయన కుమారుడు కేటీఆర్ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. పేరుకు కార్యనిర్వాహక అధ్యక్షుడైనా సరే.. ఇప్పటికీ పార్టీలో పెత్తనం మొత్తం కేటీఆర్ దే. కొన్ని విషయాలు మినహా.. అన్నింటిలోనూ కేటీఆర్ దే పెత్తనం సాగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఇటీవల కాలంలో భారత రాష్ట్ర సమితి పగ్గాలు కేటీఆర్ కు అప్పగిస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై భారత రాష్ట్ర సమితి కీలక నాయకుడు కూడా ఎస్ అనే సమాధానమే చెబుతున్నారు. అయితే కెసిఆర్ కేటీఆర్ ను ఎప్పుడు పార్టీ ప్రెసిడెంట్ చేస్తారు? అనే ప్రశ్నకు మాత్రం ఇంతవరకు సమాధానం లభించడం లేదు. కేటీఆర్ ఒకవేళ పార్టీ ప్రెసిడెంట్ అయితే.. హరీష్ రావు పరిస్థితి ఏమిటి అనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. అయితే దీనిపై స్వయంగా హరీష్ రావే క్లారిటీ ఇచ్చారు. భారత రాష్ట్ర సమితిలో కేటీఆర్ కంటే సీనియర్ నాయకుడు హరీష్ రావు. కేటీఆర్ కంటే కూడా మొదటి నుంచి ఆయన ఉద్యమంలో ఉన్నారు. అయితే ఎప్పుడైతే కేటీఆర్ భారత రాష్ట్ర సమితిలో చేరారో.. అప్పట్నుంచి హరీష్ రావుకు సమాంతర నాయకుడిగా ఎదగడం మొదలుపెట్టారు. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ కీలక శాఖలకు మంత్రిగారి పని చేశారు. ఒకరకంగా షాడో ముఖ్యమంత్రిగా ఉన్నారని ప్రచారం కూడా జరిగింది. అయితే అప్పట్లో అనేక సందర్భాల్లో పార్టీలో విభేదాలు చోటుచేసుకున్నాయని.. హరీష్ రావు వేరు కుంపటి పెడుతున్నారని ఆరోపణలు వినిపించాయి. అయితే దానిని హరీష్ రావు నిర్ద్వంద్వంగా కొట్టి పారేశారు. అయితే ఇప్పుడు మరోసారి హరీష్



రావు విలేకరులకు ముందుకు వచ్చి క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.." కెసిఆర్ పార్టీ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఇబ్బంది లేదు. కేటీఆర్ ను అధ్యక్షుడిని చేస్తే నాకు వచ్చిన నష్టం లేదు. కెసిఆర్ మాటే నాకు శిరోధార్యం. పార్టీలో ఆయన ఎలాంటి పని చేయమన్నా నేను చేస్తాను. పార్టీలో విభేదాలు ఉన్నాయనేది అబద్ధం. ఇలాంటి ప్రచారం ఎప్పటినుంచో సాగుతోంది. ఇలాంటి ప్రచారాలను చూసుకుంటూనే అధికారంలోకి వచ్చాం. ఏకంగా రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించాం. ఇలాంటి వాటిని వినడం మాకు కొత్త కాదు. పార్టీ మొత్తానికి కెసిఆర్ బాస్. ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకున్నా పని చేయడానికి నేను సిద్ధమని" హరీష్ రావు స్పష్టం చేశారు. మొత్తంగా ఆయన పార్టీలో విభేదాలు లేవని స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ జరగాల్సిన ప్రచారం జరుగుతూనే ఉంది.

# సిటీలో ట్రాఫిక్ చెక్..

హైదరాబాద్, మే 14,

బేగంపేట ఫ్లైఓవర్ వద్ద తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి బల్దియా రూ.14.6 కోట్లతో మరమ్మతులు చేపట్టనుంది. ఈ మేరకు టెండరు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అలాగే.. కంటోన్మెంట్‌లోని ఆర్.కె.పురం ఆర్వోబీ మరమ్మతులకు కూడా టెండరు నోటిఫికేషన్ జారీ చేయబడింది. ఈ రెండు పనులను ఏడాదిన్నరలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పనులు జరుగుతున్న సమయంలో వంతెనపై వాహనాల రాకపోకలు నిలిపివేయాల్సి ఉంటుంది.. కాబట్టి ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. బేగంపేట ఫ్లైఓవర్ వద్ద తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి.. బల్దియా రూ.14.6 కోట్లతో మరమ్మతులు చేపట్టనుంది. ఈ మేరకు ప్రాజెక్టుల విభాగం టెండరు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీంతోపాటు.. కంటోన్మెంట్‌లోని ఆర్.కె.పురం ఆర్వోబీ మరమ్మతులకు కూడా టెండరు నోటిఫికేషన్ జారీ చేయబడింది. ఈ రెండు పనులను ఏడాదిన్నరలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పనులు జరుగుతున్న సమయంలో వంతెనపై వాహనాల రాకపోకలు నిలిపివేయాల్సి ఉంటుంది.. కాబట్టి ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాల్సి వస్తుంది. బేగంపేట రైల్వే స్టేషన్ వద్ద ఈ ఫ్లైఓవర్‌కు 1980లో అప్పటి ముఖ్యమంత్రి టి. అంజయ్య శంకుస్థాపన చేశారు. ఇది మూడు సంవత్సరాలలో పూర్తయింది. సికింద్రాబాద్, బేగంపేట మధ్య ప్రయాణ సౌలభ్యం పెరిగినప్పటికీ.. రద్దీ రోజురోజుకూ పెరగడంతో కొన్ని సంవత్సరాల తర్వాత పాత సీఎం క్యాంపు కార్యాలయం నుండి ఆర్వోబీని అనుసంధానం చేస్తూ మరొక వంతెనను నిర్మించారు. అయితే.. 40 సంవత్సరాల నాటి పిల్లర్ల మధ్య స్లాబుల అంచులు దెబ్బతినడం, స్లాబుల మధ్య దూరం పెరగడం .. పిల్లర్లపై బేరింగులు దెబ్బతినడంతో వంతెన ప్రమాదకరంగా మారింది. బేరింగులను మార్చి స్లాబులు.. గడ్డర్లను సరిచేస్తారు, అలాగే ఇంజెక్షన్ విధానంలో ఫైన్ సిమెంటును దెబ్బతిన్న కాంక్రీటు దిమ్మెల్లోకి పంపి మైక్రో కాంక్రీటింగ్‌తో పగుళ్లకు మరమ్మతులు చేస్తారు. బేగంపేట ఆర్వోబీ కింద రెండు నిరాశ్రయుల కేంద్రాలు ఉన్నాయి.. వాటిలో దాదాపు 200 మంది ఆశ్రయం పొందుతున్నారు. మరమ్మతుల సమయంలో వారిని ఇతర కేంద్రాలకు తరలించాలని కోరుతూ బల్దియా ఇంజనీర్లు అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (యుసిడి) అధికారులకు లేఖ రాశారు. రెండేళ్లపాటు ఆ కేంద్రాలను ఇతర ప్రాంతాల్లో నిర్వహించడం లేదా పూర్తిగా తొలగించే మార్గాలను జిహెచ్ఎంసి పరిశీలిస్తోంది. ఈసిఐఎల్ , సైనిక్‌పురిని కంటోన్మెంట్‌తో కలిపే ఆర్.కె.పురం ఆర్వోబీ కూడా చాలా సంవత్సరాల క్రితం నిర్మించినదే. పగుళ్లు , స్లాబుల మధ్య దూరం పెరగడంతో వాహనాల రాకపోకలకు సమస్యగా మారింది. లాలాపేట, అడిక్‌మెట్ ఆర్వోబీల మాదిరిగానే ఆర్.కె.పురం ఆర్వోబీకి కూడా రూ.4.6 కోట్లతో మరమ్మతులు నిర్వహిస్తామని జిహెచ్ఎంసి అధికారులు తెలిపారు. ఈ మరమ్మత్తులు పూర్తయితే.. ఈ ప్రాంతాలలో వాహనాల రాకపోకలు సురక్షితంగా.. సజావుగా సాగుతాయని భావిస్తున్నారు.

## నేడు అంతర్జాతీయ కుంటుబ దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రతి ఏట మే 15న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం నిర్వహిస్తారు. నేటికాలంలో సమాజంలో కుటుంబ వ్యవస్థ బలహీనపడుతున్న ఈ నేపథ్యంలో కుటుంబాల విలువలను తెలియజేయడంకోసం ఈ కుటుంబ దినోత్సవం




నిర్వహించబడుతుంది.

గతంలో మాదిరిగా ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు ఉండడంలేదు. ఈ పరిణామం వల్ల ఒంటరితనం పెరిగిపోయి వ్యసనాలకు బానిసలు కావడం, పట్టించుకునేవారు లేకపోవడంతో మహిళలపై పనిభారం పెరిగి వారి ఆరోగ్యం దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. కుటుంబ వ్యవస్థ బలహీనమవ్వడం మూలంగా సమాజంలో జరిగే దుష్పరిణామాలు గ్రహించిన ఐక్యరాజ్య సమితి కుటుంబ వ్యవస్థను పటిష్టం చేయడంకోసం 1993, మే 15న అంతర్జాతీయ కుంటుబ దినోత్సవం ప్రారంభించింది.

## నేడు భారత స్వాతంత్రోద్యమ విప్లవ వీరుడు సుఖ్ దేవ్ జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారత స్వాతంత్రోద్యమ విప్లవ వీరుడు

సుఖ్ దేవ్ థాపర్ లూధియానాలో 15 మే 1907 జన్మించారు. ఈయన భారత స్వాతంత్ర్య సమర, ఉద్యమకారుడు. ఇతను భగత్ సింగ్, రాజ్‌గురు ల సహచరునిగా ప్రసిద్ధి. 1928 లాలా లజపతి రాయ్ మరణానికి కారణమైన బ్రిటిష్ ప్రభుత్వం పై పగతీర్చుకోవడానికి, ఫిరోజ్ పూర్ లో బ్రిటిష్ పోలీసు అధికారి "జె.పి. సాండర్స్'' ను హతమార్చినందులకు గాను మార్చి 23 1931 న అతి చిన్న వయసులో ఉరితీయబడ్డాడు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ఈ ముగ్గురు




విప్లవకారులను 1931 మార్చి 23న లాహోరు సెంట్రల్ జైలులో సాయంకాలం గం. 7.33 ని.లకు సమయానికి ఉరి తీశారు. అప్పటి నిబంధనల ప్రకారం ఆ సమయంలో ఉరిశిక్ష అమలు జరపడం జరిగేది కాదు. వారి మృత దేహాలను రహస్యంగా, జైలు వెనుక గోడలు పగులగొట్టి తీసికొని వెళ్ళి సట్లెజ్ నది తీరాన హుస్సేన్‌వాలా అనే ఊరిలో దహనం చేసేవారు. మృత దేహాలను చూసిన ప్రజలలో అలజడిని ఎదుర్కోకుండా ఇలా చేశారు.

# ఇందిరమ్మ! ఏమైందమ్మా ఇల్లు!

**ఇందిరమ్మ గృహ నిర్మాణంలో ప్రభుత్వం మెలికలు**

**లబ్ధిదారుల సంఖ్య లక్షలు**

**- అర్హులైన అభ్యర్థులు వందలు:**

**వచ్చేది వర్షాకాలం - శిథిలావస్థలో ఇండ్లు**

**- పూరి గుడిసెలు**

**ఏ పథకం చూసిన అంతే సంగతులు**

**- పలితం శూన్యము.**

**బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ ఆరోపణ**

వనపర్తి మే 14,

ప్రపంచంలోనే అతిపెద్ద భారతదేశం ప్రజాస్వామిక భారతదేశంలో అనేక రాష్ట్రాలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం లో భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు కాలం గడిచినా కూడా ఇప్పటికీ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కూడు. గూడు. గుడ్డ. దిక్కు లేదు. ఏ ప్రభుత్వం వచ్చినా మాయ మాటలు గారడి కథలు చెప్పి ఓట్ల దండుకొని అధికారంలోకి రావడం తప్ప పేద ప్రజలకు కనీస అవసరాలలో ముఖ్యమైన గృహ నిర్మాణం సొంత ఇంటి కల నెరవేర్చలేకపోవడం మన దౌర్భాగ్యం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు 12 సంవత్సరాల కాలం అయినా కూడా గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అత్యాశకే గురయ్యారు.ప్రస్తుతం సొంత ఇంటి కల నెరవేరుస్తామని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు నిర్మిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణానికి గుండు సున్నా చూపిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు కూడా పేద ప్రజలకు గృహ నిర్మాణాన్ని సొంత ఇంటి కల నెరవేర్చలేకపోవడంలో ఘోరంగా విఫలమైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో కొన్ని లక్షల కోట్ల మంది పేద ప్రజలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద గృహ నిర్మాణం చేపడుతున్నాడని ప్రధానమంత్రి గృహ నిర్మాణం పథకం కింద తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం విధులు మంజూరు చేస్తుందని అట్టి నిధులను అడ్డగోలుగా రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని ఆయన ఆరోపించారు. 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటి స్థలం కలిగిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిందని ఆ తర్వాత గృహ నిర్మాణ పథకానికి తూట్లు పొడుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దరఖాస్తులలో దాదాపు 50 లక్షల దరఖాస్తులు ప్రజలు ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం చేతకాక ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ మొక్కుబడిగా గ్రామాలలో ఒక్కరు లేదా ఇద్దరికీ మాత్రమే ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు మొదటి విడత లో ప్రతి మండలంలో కేవలం ఒక గ్రామం మాత్రమే ఎంపిక చేసి ఆ గ్రామంలో కూడా ఒకరిద్దరు లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసిందని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఒకటి తర్వాత ప్రభుత్వం మాట మార్చిందని అన్నారు. ఎల్1. ఎల్ 2. ఎల్ 3. మూడు దశల్లో లబ్ధిదారులను ఎంపిక చేయడంలో అంతర్యం ఏముందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎల్ 1 కింద ఎంపికైన లబ్ధిదారులకు ఇప్పటివరకు బిల్లులు ఇవ్వకుండా నిర్మాణాలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆయన ఆరోపించారు. ఎల్ 1 కింద ఇంటి స్థలం కలిగిన ఇల్లు లేని లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అదేవిధంగా ఎల్ 2 కింద ఇల్లు ఇంటి స్థలం లేని లబ్ధిదారులను గుర్తించింది. అదేవిధంగా ఎల్ 3 లో పక్కా ఇల్లు కలిగిన లబ్ధిదారులు ఇంటి స్థలం కలిగిన లబ్ధిదారులు బ్యాంకుల్లో 50 వేల రుణం అప్పు ఉన్న లబ్ధిదారులు అదేవిధంగా ద్విచక్ర వాహనం రెండున్నర ఎకరాల భూమి ట్రాక్టర్. కార్లు కలిగిన లబ్ధిదారులను గుర్తించారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఈ విషయం చెప్పకుండా ఎన్నికల తర్వాత దొంగ నాటకాలకు చెరలేపుతుందని బిజెపి నాయకుడు మున్నూరు రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రతి నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. ఎలాంటి కొర్రీలు కండిషన్లు లేకుండా ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయలేక ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను గమనించి కేవలం మొక్కుబడిగా ఈ పథకాన్ని ఎక్కడో ఒకచోట కొంతమందికి మాత్రమే లబ్ధి చేకూరే విధంగా అమలు చేస్తుందని అన్నారు. అంతేకాక 400 చదరపు గజాల కంటే తక్కువ 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణం గల ఇంటి స్థలం ఉన్న లబ్ధిదారులు ఈ పథకానికి అర్హత లేదని కేవలం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న లబ్ధిదారులకే ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం చెప్పడం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్నది ?

===========================

# ఆత్మనిర్బర్ నిధి రుణాలకు బ్రేక్...

మెదక్, మే 14,

:పట్టణ ప్రాంతాలలో చిరు, వీధి వ్యాపారులకు అం దించే ప్రధానమంత్రి స్వనిధి (ఆత్మనిర్భర్ నిధి) రుణాల ప్రక్రియలో ప్రధాన భూమిక పోషించే సైట్ మూడు నెలలుగా పని చేయ డం లేదు. దీంతో స్వనిధి రుణాలు అందడంలేదు. తొలి, మలి దశ రుణాల కోసం ఎదురు చూస్తున్న వీధివ్యాపారులు కొంత నిరాశకు గురవుతున్నారు.మున్సిపాలిటీల్లో చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగించే వీధివ్యాపారులకు ఆర్థికంగా చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. 2020లో కరోనా లాక్ డౌన్ నుంచి ఆత్మనిర్బర్ నిధి పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద గుర్తించిన వీధి వ్యాపారులకు మొదటి విడతలో లబ్దిదారుడికి రూ.10 వేల రుణం అందజేశారు. ఈ మొత్తాన్ని బ్యాంకు ల ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమ చేశారు. చిన్న వ్యాపారులకు ప్రభుత్వం అందజేసే ఈ మొత్తం వారి జీవనోపాధికి ఎంతగానో ఉపయోగపడేది. ఐదేళ్ల కిందట ప్రతి వీధి వ్యాపారికి రూ.10 వేలు ఖాతాలో జమ చేయగా ఈ మొత్తాన్ని ఏడాదిలోపు వడ్డీతో సహా బ్యాంకులకు చెల్లించిన వారికి మళ్లీ రుణం తీసుకోవడానికి వీలు కలిగేది. రెండో విడతలో రూ.20 వేలు అందించగా మూడో విడతలో దానిని రూ. 50 వేలకు పెంచారు. రుణం మొత్తం పెరుగుతూ ఉండ టం, వ్యాపారాభివృద్ధికి తోడుగా నిలవడంతో లబ్దిదారులు రుణం తీసుకోవడానికి మళ్లీమళ్లీ ఆసక్తి చూపుతున్నారు. బ్యాంకర్లు సైతం ఈ రుణాలు సక్రమంగా చెల్లించినవారికి అందించేందుకు ముందుకొ చ్చారు. అయితే గత మూడు నెలలుగా రుణాలు అందించడంలేదు. దీంతో వారు కొంత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆత్మనిర్భర్ నిధి పథకం కింద రుణాలు మంజూరు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని విధించి మరీ రుణాలు అందిస్తుండగా ఇటీవల కొత్త పథకం అమలు చేసేందుకు వీలుగా సాంకేతికపరంగా ఆప్షన్ ఇవ్వక పోవడంతో పాతవారితో పాటు కొత్త వారికి కూడా రుణాలు అందించేందుకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లు తెలుస్తోంది.కొత్త పథకం అమలు చేసేంత వరకు పీఎం స్వనిధి పథకం నిలిచిపోయినట్లుగానే భావిస్తున్నారు. అయితే వీధి వ్యాపారులకు రూ. 50 వేల వరకు ఇస్తున్న రుణాన్ని చెల్లించిన వారికి దానిని రూ.లక్షకు పెంచాలని పలువురు కోరు తున్నారు. దీంతో ఆర్థిక అవస రాలు తీరడంతో పాటు ఉపాధి పెరిగి జీవన ప్రమాణాలు మరింత పెరగనున్నాయని పలువురు భావిస్తున్నారు. మెదక్ జిల్లాలోని మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీల పరిధిలో మొత్తం సుమారుగా పది వేల మంది వీధి వ్యాపారులు ఉన్నారు. వారిలో తొలి విడతలో రూ.10 వేల రుణం పొందిన వారు సుమారు పది వేల వరకు ఉండగా రెండవ విడతలో రూ.20 వేల రుణం పొందిన వారు ఐదు వేలలోపు ఉ న్నారు. మూడవ విడతలో రూ. 50 వేల రుణం పొందిన వారు కేవలం 1500 మంది ఉన్నారని సమాచారం. మూడవ విడత రుణం సక్రమంగా చెల్లించిన వారు ఈసారి రూ. లక్ష రుణం అందజేస్తారేమోనని ఆశగా ఎదురు చూస్తున్నారు.

# బయటకు అఘోరి రాసలీలలు

హైదరాబాద్, మే 14,

గత కొన్ని రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో లేడీ అఘోరి పేరు మార్మోగిపోతుంది. ఇప్పటికే తాంత్రిక పూజల పేరుతో ఓ మహిళ వద్ద నుంచి భారీగా డబ్బులు వసూలు చేసిన కేసులో జైలులో రిమాండ్‌లో ఉంది. అంతేకాక అఘోరి శ్రీవర్షిణి కన్నా ముందే తనను పెళ్లి చేసుకుందంటూ మొదటి భార్య రాధిక పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. పైగా ఇప్పటికి కూడా అఘోరి ఆడా.. మగా అనే అంశంపై క్లారిటీ రాలేదు. ఇదిలా ఉంటే ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న అఘోరిపై మరో కేసు నమోదయ్యింది. ఈసారి అత్యాచారం కేసు ఫైల్ కావడం గమనార్హం. ఈ కేసు కరీంగనర్ జిల్లా, కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేశారు.లేడీ అఘోరి రి తనకు బలవంతంగా తాళి కట్టిందని.. అంతేకాక తనపై అత్యాచారం ప్రయత్నం కూడా చేసిందంటూ ఓ యువతి కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సనాతన ధర్మం పేరుతో అఘోరి బాధితురాలితో పరిచయం పెంచుకుంది. ఆ తర్వాత తనను ట్రాప్ చేసి.. ప్రేమించానని మాయ మాటలు చెప్పిందని బాధితురాలు ఆరోపించింది. అంతటితో ఆగక.. తనను బలవంతంగా కొండగట్టు తీసుకెళ్లి మెడలో తాళి కూడా కట్టిందని పోలీసులకు తెలిపింది. ఆపై తనపై అత్యాచారయత్నం చేసేందుకు ప్రయత్నం చేసిందని.. తన ప్రైవేట్ పార్ట్స్‌పై చేతులు వేసిందని బాధితురాలు ఆరోపించింది.

అంతటితో ఆగకుండా తనను బెదిరించి రూ.3 లక్షల రూపాయలు తీసుకుందని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదులో వెల్లడించింది. ఈ విషయాన్ని బయటపెడితే చంపేస్తానంటూ బెదిరించిందని పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు అఘోరీపై 64(1), 87 318(4) 351(2) సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఆర్థిక మోసం కేసులో ఇప్పటికే పోలీసుల రిమాండ్‌లో ఉన్న అఘోరిని ఈ కేసుకు సంబంధించి కూడా విచారించే అవకాశముంది అంటున్నారుహైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ ఇటీవల అఘోరిపై మోకిలా పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. తాంత్రిక పూజల పేరుతో తన వద్ద రూ.9.5 లక్షలు తీసుకొని మోసం చేసినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొంది. దీంతో రంగంలోకి దిగిన మోకీలా పోలీసులు.. అఘోరిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం దీనిపై విచారణ జరుగుతోంది. మరోవైపు అఘోరికి మె?దటి భార్య తానేనంటూ రాధిక అనే మహిళ ఇటీవల మీడియా ముందుకు వచ్చింది. ఇదిలా ఉంటూ.. అఘోరీ.. శ్రీవర్షిణి అనే యువతిని సైతం పెళ్లి చేసుకుంది. అఘోరి లీలలు ఒక్కోటి వెలుగు చూస్తున్నాయి. ఇంకెంతమంది బాధితులు బయటకు వస్తారో చూడాలి మరి అంటున్నారు జనాలు.

==================

# రైతులతో ఆడుకుంటున్న మిల్లర్లు

మహబూబ్ నగర్, మే 14,

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కంటికి రెప్పలా కాపాడుకున్నప్పటికీ అధికారుల అలసత్వం రైతులకు శాపంగా మారుతోంది. ప్రాథమిక సహకార సంఘం, ఐకెపి, సివిల్ సప్లై, రెవెన్యూ శాఖల మధ్య కొరవడిన సమన్వయ లోపంతో వరి కొనుగోలు ఆలస్యం చేస్తూ చివరికి అకాల వర్షానికి ధా న్యం తడిసి అపారమైన నష్టాన్ని మిగులుస్తోంది.చెమటోడ్చి కుటుంబమంతా కష్టపడి పండించిన పంటను అమ్ముకునే దశలోనే అ ధికారులు అలసత్వంతో రెక్కల కష్టం పూర్తి గా వర్షార్పణమవుతుంది. అక్కడక్కడ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కొనుగోలు కేం ద్రాలను సందర్శిస్తూ పలు సూచనలు సలహాలు ఇస్తూనే హెచ్చరికలు సైతం జారీ చేశా రు.అయినప్పటికీ జిల్లా కలెక్టర్ ను సైతం లెక్కచేయకుండా సరైన సమయంలో గన్ని బ్యాగులు, టార్పిలీన్ ల్ల కొరత, ధాన్యం తరలింపు లారీల కొరత మార్కెట్కు ధాన్యాన్ని తీసుకు వచ్చినప్పటికీ కొనుగోలు చేయడం లో అలసత్వం ఇలాంటి కారణాలవల్ల రైతు లు పండించిన ధాన్యం వర్షానికి తడిసి వర ద పాలవుతోంది. జిల్లాలోని 4 నియోజకవర్గాల వారీగా ఈ రబీ సీజన్ వరి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆయా మిల్లులకు తరలించేందుకు లారీల ఏర్పాటుకు టెండర్లను పిలి చారు.రాజకీయ పార్టీల నేతలు తెరవెనుక లారీల తరలింపు అంశంలో కమిషన్లకు కక్కు ర్తి పడి లారీ డ్రైవర్లతో లారీ ఓనర్ అసోసియేషన్ పేర్లతో రాజకీయం చేస్తూ సరైన సం ఖ్యలో లారీలను ఏర్పాటు చేయకపోవడం తో చివరికి రైతులు తీవ్రంగా నష్ట పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినా ఆయా నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా కిందిస్థాయి అ ధికారుల అలసత్వం వెరిసి రైతులకు నష్టాన్ని తెచ్చి పెడుతోంది.అక్కడక్కడ కొ నుగోలు కేంద్రాలను సందర్శించే క్ర మంలోనూ ఫోటోలకు ఫోజులిస్తూ కంటి తు డుపుగా తనిఖీలు చేయడంతో చివరికి ఎక్కడ వేసినగొంగడి అక్కడే అన్న చందంగా ఆయా కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు అక్కడే తిష్ట వేసి ఉన్నాయి. సోమవారం ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, సివిల్ సప్లై ఐకెపి, పిఎసి ఎస్, వంటి శాఖలతో పాటు కిందిస్థాయి సి బ్బందితో కలిసి రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వరి కొనుగోలు అలసత్వంపై ప్రత్యేక సమీక్ష జరిపారు. ధాన్యం సరఫరాకు ఏర్పా టు చేసే లారీల కొరత ఎందుకొస్తుందంటూ ప్రశ్నించారు.గన్ని బ్యాగులను కృత్రిమ కొరత సృష్టించడం ఏంటని నిలదీశారు. లారీలకు జిపిఎస్ ట్రా కింగ్ సిస్టం వెంటనే ఏర్పాటు చేయాలని ధాన్యం సరఫరా కో సం లారీలపై పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చారు. అయి నా సంబంధిత అధికారు లు మాత్రం అలసత్వాన్ని వీడటం లేదు. తే మ, తాలు వంటి సాకులు చూపి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సైతం ఆయా రైస్ మిల్లర్లు అన్లోడింగ్ అనుమతించడం లేదని తద్వారా లారీలన్నీ ఆ యా రైస్ మిల్లర్ల వద్దే పడిగాపులు తప్పడం లేదని ఆయా లారీ కాంట్రాక్టర్లు చెప్తున్నారు.ఆయా రైస్ మిల్లర్లతో అధికారులు కుమ్మక్కై రైతులను ఇబ్బందులు పెడుతున్నా పట్టించుకోవడం లేద నే ఆరోపణలు పెరుగుతున్నాయి. కేవలం కొన్ని మి ల్లుల కు మాత్రమే ఎక్కువ శాతం దాన్యం కేటాయిస్తున్నారని దాని వెనక ఆంతర్యం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా అవకాశాలు

జయశంకర్ భూపాలపల్లి

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారందరికీ తగిన గుర్తింపు లభిస్తుందని, పైరవీలతో పదవులు రావని, అర్హతలు ఉ న్న వారికే పదవులు వస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం రేగొండ మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య అధ్యక్షతన రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల నేతలతో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సంస్థాగత ఎన్నికల జిల్లా పరిశీలకులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మాసంపెల్లి లింగాజి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయి నుండి పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయం పాటించడం ద్వారా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుద్దామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్ అన్నారని గుర్తుచేశారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణే.. కాంగ్రెస్ సిద్ధాంతమని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ ప్రక్షాళనలో పీసీసీ పరిశీలకుల బాధ్యత అత్యంత కీలకమైందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు.పేద ప్రజలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోందిపేద, నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఈరోజు రేగొండ మండల కేంద్రంలో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం అనంతరం రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 55 మందికి సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.19,85,000 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.

# సరస్వతి పుష్కరాలకు స్పెషల్ బస్సులు

హైదరాబాద్, మే 14,

సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని చుఉ ాఖీఅ యాజమాన్యం నిర్ణయించింది. ఏబీ, ఓఉబీ, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోం ప్రత్యేక బస్సులు పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం వెబ్ సైట్ ని సంప్రదించండి.పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారుగ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడుపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక ఖీఅ బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి

పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# మెడికల్ కాలేజీలకు రేటింగ్

హైదరబాద్, మే 14,

దేశంలోని మెడికల్ కాలేజీల ర్యాంకింగ్స్ కోసం ఇప్పటివరకు ప్రత్యేకంగా ఒక వ్యవస్థ అంటూ లేదు. కేంద్ర మానవవనరుల శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ర్యాం కింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) చేసే సర్వేనే ఇన్నాళ్లు దేశంలోని అన్ని విద్యాసంస్థలకు ప్రామాణిక రేటింగ్, ర్యాంకింగ్‌గా ఉంటూ వస్తోంది.అయితే ఇటీవల ఈ ర్యాంకింగ్ విధానంపైనా పలువురు పెదవివిరుస్తున్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాం కింగ్స్ అంత సమగ్రంగా ఉండటం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. పలు ప్రైవేట్ కాలేజీలు ఈ ర్యాంకింగ్ విధానంపై సర్వే చేసే ప్రొఫెసర్లను మేనేజ్ చేస్తూ స్థాయి లేకపోయినా అత్యుత్తమ ర్యాంకింగ్స్ ఉన్నట్లుగా చూయించుకుంటున్నాయనే ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.ఏపీలో ఓ ప్రముఖ ప్రైవేటు ఇంజినీరింగ్ యూనివర్సిటీ ఇదే పంథా అనుసరిస్తూ ర్యాంకింగ్స్ నిర్ధారించేందుకు వచ్చే ప్రొఫెసర్లకు లంచాలు ఇస్తూ సీబీఐకి దొరికిపోయిన ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఎన్ఐఆర్ఎఫ్ ప్రైవేటు మెడికల్ కాలేజీలకు తప్పనిసరి కాదు..ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో తప్పనిసరి అయినా ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఇందులో పాల్గొనాలనే నిబంధన లేదు. అందుకే ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఈ ర్యాంకింగ్ సిస్టంకు దూరంగా కూడా ఉంటున్నాయి. రాష్ట్రం నుంచి ఈ ర్యాంకింగ్ వ్యవస్థలోకి కేవలం 3 ప్రైవేటు మెడికల్ కాలేజీలు మాత్రమే పాల్గొనగా అందులో ఒక్క కాలే జీ కూడా టాప్ 100ర్యాంకింగ్స్‌లో లేదు.ఉస్మానియా మెడికల్ కాలేజీ మాత్రమే దేశంలో 48వ ర్యాంకులో నిలిచి సత్తాచాటింది. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెడికల్ కాలేజీలకు సరిపోయే విధంగా లేవని నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) భావి స్తోంది. దీనికి తోడు కచ్చితంగా ప్రతీ మెడికల్ కాలేజీ కూడా తమ కాలేజీ ర్యాంకింగ్ విధానాన్ని అందరికీ తెలిపేందుకు ఈ సర్వేలో పాల్గొనాలనే నిబంధన ప్రవేశపెట్టడం ద్వారా మెరుగైన వైద్యవిద్యకు అవకా శం ఏర్పడుతుంది.థర్డ్ పార్టీ సర్వే వల్ల డొల్ల కాలేజీలను గురించి విద్యార్థులు తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది. వైద్యవిద్యను మరింత బలోపేతం చేసేందుకు, వైద్య విద్యార్థులు తమ ర్యాంకును బట్టి మరింత మెరుగైన కాలేజీని ఎంపిక చేసుకునేందుకుగాను అత్యుత్తమ ర్యాంకింగ్, రేటింగ్ ఇచ్చేందుకుగాను థర్డ్ పార్టీ విధానాన్ని అత్యంత కచ్చితత్వంతో అమలులోకి తీసుకొచ్చేందుకు ఎన్ఎంసీ నిర్ణయించింది.ఇందుకుగాను 11 ప్రమాణాలు, 78 నిబంధనలతో ర్యాంకింగ్ సిస్టం అభివృద్ధి చేసేందుకు సిద్ధమైంది. దీనికి సంబంధించిన గుర్తింపు, ర్యాంకింగ్, రేటింగ్స్ కోసం విధివిధానాలపై ప్రజాభిప్రాయాన్ని సైతం ఎన్ఎంసీ కోరుతోంది. ఎన్ఎంసీ, కర్రికులం అమలు, క్లినికల్ ఎక్స్‌పోజర్, క్లినికల్ ఫెసిలిటీస్, ఇంటర్న్‌షిప్, సౌకర్యాలు, మానవవనరులు, నీట్ యూజీ, పీజీ ఎంట్రన్స్‌లో విద్యార్థుల ర్యాంకింగ్స్, తదితర అంశాలను థర్డ్ పార్టీ బృందం సర్వే చేసి నిర్ధారించుకుంటుంది. సామర్థ్య ఆధారిత పాఠ్యాంశాల అమలును పరిశీలించి కళాశాలల్లో థియరీ, ప్రాక్టికల్ అనుభవాలను ఎలా సమన్వయం చేస్తున్నారో కూడా అంచనా వేస్తారు.ప్రీ క్లినికల్, పారా క్లినికల్, క్లినికల్ సబ్జెక్టుల మధ్య సమన్వయం ఎలా ఉందో కూడా ఈ థర్డ్ పార్టీ సర్వేలో తేలుతుంది. కళాశాలల్లో పనిచేస్తున్న ఫ్యాకల్టీ రివైజ్డ్ బేసిక్ వర్క్‌షాప్ (ఆర్‌బీసీడబ్ల్యూ)లాంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారో లేదో కూడా ఈ బృందం పరిశీలిస్తుంది. జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఎన్ని ఒప్పందాలు చేసుకు న్నారనే అంశాలకు వెయిటేజీ ఉంటుంది.ఓపీ హాజరు, మైనర్ సర్జరీలు, ల్యాబ్ టెస్టులు, రోజువారీ రోగుల రాక, ఎమర్జెన్సీ వైద్యసేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలు, టీచింగ్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక పరికరాలు, తగినంత టీచింగ్ ఫ్యాకల్టీ, సిబ్బంది సేవలు ఉన్నాయో లేవో కూడా పరిగణలోకి తీసుకుంటారు. ఈ ముసాయిదాపై సలహాలు, సూచనలు, అభిప్రాయా లను 21రోజుల్లోగా ఆన్‌లైన్ ద్వారా పంపించాలని ఎన్ఎంసీ కోరుతోంది.మెడికల్ అసె స్మెంట్ బోర్డు (ఎంఏఆర్‌బీ), క్వాలిటీ కౌన్సి ల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ) మధ్య ఇప్పటికే థర్డ్ పార్టీ రేటింగ్స్ వ్యవస్థ కోసం ఓ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో 11 విభిన్న ప్ర మాణాలు, 92 నిబంధనలపై సర్వే నిర్వహించనున్నారు.వైద్య విద్య ప్రమాణాలు మరింతగా పెంచాలని ఎన్ఎంసీ కో రుకుంటోంది. సరైన రేటింగ్స్ ఉండే కాలేజీలను విద్యార్థులు ఎంచుకునేందుకు అవకాశం లభిస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు.

# సంక్షేమ దృష్టిని పక్కదారి పట్టించడానికి బిజెపి, బిఆర్ఎస్ పరధ్యాన ముఠాలుగా వ్యవహరిస్తున్నాయి: టిపిసిసి



హైదరాబాద్, మే 14(భారత శక్తి): కాంగ్రెస్ ప్రభుత్వానికి పెరుగుతున్న ప్రజాదరణ మరియు దాని కొనసాగుతున్న సంక్షేమ కార్యక్రమాల నుండి దృష్టిని మళ్లించడానికి బిజెపి మరియు బిఆర్ఎస్ "అప్రమత్త ముఠాలు"గా పనిచేస్తున్నాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) అధికార ప్రతినిధి సయ్యద్ నిజాముద్దీన్ ఆరోపించారు. బుధవారం గాంధీ భవన్‌లో జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ ఎండి వాజిద్ హుస్సేన్‌తో కలిసి జరిగిన విలేకరుల సమావేశంలో నిజాముద్దీన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రధాన పథకాలను ప్రకటించినప్పుడల్లా లేదా అమలు చేసినప్పుడల్లా రెండు పార్టీలు సమన్వయంతో కూడిన తప్పుడు సమాచార ప్రచారాలు మరియు వ్యక్తిగత దాడులకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ప్రజా చర్చను హైజాక్ చేయడానికి వారి వ్యూహం "అబద్ధాలు, నాటకాలు మరియు తప్పుడు హెచ్చరికల" చుట్టూ తిరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు కెటి రామారావు, హరీష్ రావు, కవిత, బిజెపి నాయకులు జి. కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, బండి సంజయ్, రఘువేంద్రరావులను పేర్కొంటూ నిజాముద్దీన్ వారు "స్క్రిప్టెడ్ బ్లేమ్ గేమ్"లో పాల్గొన్నారని ఆరోపించారు. ప్రభుత్వంపై వారు పదే పదే చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు లేవని, ఆచరణీయమైన రాజకీయ ప్రత్యామ్నాయాలు లేనప్పుడు శబ్దం సృష్టించడానికి రూపొందించబడ్డాయని ఆయన అన్నారు. రెండు పార్టీలు తీవ్రమైన అంతర్గత అధికార పోరాటాలను ఎదుర్కొంటున్నాయని నిజాముద్దీన్ అన్నారు. పూర్తికాల రాష్ట్ర అధ్యక్షుడిని నియమించడంలో బిజెపి వైఫల్యాన్ని మరియు కవిత, కెటి రామారావు, హరీష్ రావు మరియు సంతోష్ రావులతో కూడిన బిఆర్ఎస్ నాయకత్వ పోరాటం పరిష్కారం కాలేదని ఆయన ఉదహరించారు. అతని ప్రకారం, ఈ అంతర్గత గందరగోళం వారి సంస్థాగత బలాన్ని మరియు కేడర్‌ను నిరుత్సాహపరిచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సమర్థిస్తూ, ఆయనకు పెరుగుతున్న ప్రజాదరణపై అభద్రత వల్లే ప్రతిపక్షాల దాడులు జరిగాయని టీపీసీసీ నాయకుడు అన్నారు. "ఫలితాల ఆధారిత పాలనకు రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రజలతో ఆయనకున్న సంబంధం ప్రతిపక్షాలను భయపెడుతోంది" అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మొదటి ఆరు నెలల్లో తీసుకున్న కీలక కార్యక్రమాలను నిజాముద్దీన్ జాబితా చేశారు, వాటిలో ఉచిత సన్న బియ్యం పథకం, నీటిపారుదల ప్రాజెక్టుల పునరుద్ధరణ మరియు కొత్త నియామక డ్రైవ్‌లు ఉన్నాయి. ప్రభుత్వం ప్రచారం కంటే ప్రత్యక్ష చర్యలపై దృష్టి సారించిందని ఆయన అన్నారు. సీమాంతర ఉగ్రవాదంపై ఆపరేషన్ సిందూర్ సహా జాతీయ భద్రతా సవాళ్ల మధ్య హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ 2025 ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించడం పట్ల ఆయన ప్రశంసలు కురిపించారు. ఐపీఎల్ వాయిదా పడినప్పటికీ తెలంగాణ సురక్షితమైన మరియు స్వాగతించే వేదికగా ఉందని ఆయన అన్నారు. "ఇది భారతీయులందరికీ గర్వకారణమైన క్షణం" అని ఆయన పేర్కొన్నారు, ప్రతిపక్షాలు ఈ విజయాన్ని విస్మరించాయని ఆరోపించారు. ముఖ్యమంత్రిపై "అగౌరవ రహిత" భాషను ఉపయోగించినందుకు బిజెపి నాయకుడు ఈటల రాజేందర్‌ను నిజాముద్దీన్ ఖండించారు, ఇది బిజెపి నిరాశ మరియు రాజకీయ మర్యాద పట్ల నిర్లక్ష్యానికి ప్రతిబింబమని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ రెండూ తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం ద్వారా ఉచిత సన్న బియ్యం పథకాన్ని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించాయని టిపిసిసి నాయకుడు ఆరోపించారు. కాంగ్రెస్ సంక్షేమ కార్యక్రమాలు ఆదరణ పొందడంతో ప్రజల మద్దతు కోల్పోతామనే భయాన్ని ఇటువంటి వ్యూహాలు చూపిస్తున్నాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పెరుగుతున్న ప్రజాదరణ ప్రతిపక్ష పార్టీలను తీవ్ర దాడులలోకి నెడుతోందని ఆయన అన్నారు. "ప్రజలు నిజమైన ప్రయోజనాలను చూస్తున్నారు. అవినీతిని పరిష్కరిస్తున్నారు మరియు పరిపాలన మెరుగుపడుతోంది. దీనికి విరుద్ధంగా, ప్రతిపక్షం పరిష్కారాలను కాదు, నాటకాన్ని మాత్రమే అందిస్తుంది" అని నిజాముద్దీన్ అన్నారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, రాజకీయ నాటకాలను కాదని ఆయన నొక్కి చెప్పారు. "రేవంత్ రెడ్డి మరియు రాహుల్ గాంధీ నాయకత్వంలో, కాంగ్రెస్ రాష్ట్ర రాజకీయాల్లో గౌరవం మరియు పురోగతిని పునరుద్ధరించడంపై దృష్టి సారించింది" అని ఆయన అన్నారు.

# విద్యార్థుల బోధన లో జాగ్రత్తలు పాటించాలి:జిల్లా కలెక్టర్ క్రాంతి



సంగారెడ్డి, భారత శక్తి, ప్రతినిధి, మే 14:సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల వృత్యాంతర శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బోధన విషయంలో జాగ్రత్తలు పాటిస్తూ విద్యార్థులు నమోదు పెంచే ప్రయత్నం చేయాలని సూచించారు. ఇంగ్లీష్ శిక్షణ కార్యక్రమంలో రెగ్యులర్గా అన్ని క్లాసులు తీసుకొని ఇంగ్లీష్ అందరు పిల్లలకుచదవడం,రాయడం,మాట్లాడడం నేర్పించాలని సూచించారు అదేవిధంగా సాంఘిక శాస్త్రం శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ప్లానింగ్ గుర్చి కోర్స్ వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమంలో సమయపాలన పాటించాలని సూచించారు. ఉపాధ్యాయుల వృత్యాంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో జరుగుతున్న మౌలిక ,భాషా ,గణిత సామర్థ్యం అభివృద్ధి, ప్రాథమిక పాఠశాలల ఎమ్మార్పీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతిరెడ్డిపల్లి లో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ప్రారంభించారు.

ఈరోజు మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతిరెడ్డిపల్లి లో 126ఎస్ జి టి ఆర్పి లకుఎస్ ఏ, 62 ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లకుఐఆర్పి లకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు సంగారెడ్డిలో 201 సోషల్ %ఽ% ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్లకు, సెయింట్ ఆర్నాల్డ్ పాఠశాలలో 126 గణితం స్కూల్ అసిస్టెంట్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో 28 మంది డిఆర్పీలు ,ఎ ఎం ఓ బాలయ్య,సిఎంఓ వెంకటేశం కోర్స్ డైరెక్టర్లు విద్యాసాగర్, భాస్కర్, రోజా రాణి పాల్గొన్నారు.

# అత్యాచార కేసులో నిందితుడికి పది సంవత్సరాల జైలు శిక్ష మరియు 1500 రూపాయల జరిమానా

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మే 14:నిర్మల్ జిల్లాలో అత్యాచార కేసులో నిందితుడికి జిల్లా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి పది సంవత్సరాల జైలు శిక్ష మరియు 1500 రూపాయల జరిమానా విధించారు.

2022 జూలై 20 న ఉదయం సమయంలో స్థానిక విద్యుత్ కార్యాలయ ఆవరణలో చెత్త ఏరుకోవడానికి వచ్చిన మహిళ పై సోన్సు అడెళ్ళు తండ్రి లక్ష్మన్, బుధవర్పేట్ లో నివసించే వ్యక్తి ఎవరు లేనిది చూసుకొని ఆమెను బలవంతంగా అత్యాచారం చేశాడు. దీంతో బాధితురాలు అదే రోజు స్థానిక నిర్మల్ టౌన్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఇన్ స్పెక్టర్ కేసు నమోదు చేశారు.

ఇట్టి కేసులో నిర్మల్ పోలీసులు అన్ని సాక్ష్యాలను సకాలంలో కోర్టు లో ప్రవేశ పెట్టిన తరువాత జిల్లా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి పూర్వాపరాలు పరిశీలించి నిందితుడికి పది సంవత్సరాల జైలు శిక్ష మరియు 1500 రూపాయల జరిమానా విధించారు.

ఈ కేసు దర్యాప్తుచేసిన ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ని, కోర్టు పోలీస్ కానిస్టేబుల్ అనిల్, లైసన్ ఆఫీసర్ ప్రభాకర్, దల్లు సింగ్ లను జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల అభినందించినారు.

# మచిలీపట్టణానికి ఆపరేషన్ సింధూర్ తో బంధం

విజయవాడ, మే 14మన సైన్యం చూపిస్తున్న తెగువ, దూకుడు, ధైర్యం ప్రపంచ దేశాలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. అయితే ఉగ్రవాద దేశంపై సాగుతున్న యుద్ధంలో భారత్ డ్రోన్లను కనివిని ఎరుగని రేంజ్ లో వాడింది. ఉగ్రవాద దేశం సైతం అదే స్థాయిలో మనమీదికి ప్రయోగిస్తే.. వాటిని బిఇఎల్ డెవలప్ చేసిన డి-4 వ్యవస్థ నేల కూల్చింది. వాస్తవానికి కొన్ని సంవత్సరాల క్రితం యుద్ధం అంటే విమానాలు ఎక్కువగా కనిపించేవి. ట్యాంకులు ఎక్కువగా దర్శనమిచ్చేవి. శతఘ్నులు, యుద్ధనౌకలు యుద్ధక్షేత్రంలో ఎక్కువగా కనిపించేవి.. అయితే ఉక్రెయిన్ ? రష్యా మధ్య జరిగిన పోరు తర్వాత డ్రోన్ల వాడకం అధికమైపోయింది. ఇక ప్రస్తుతం ఉగ్రవాద దేశంతో మనం సాగిస్తున్న పోరులో డ్రోన్ల వాడకం కానీ విని ఎరుగనిస్తాయికి పెరిగిపోయింది.. అటు ఉగ్రవాద దేశం నుంచి కూడా డ్రోన్లు భారీగానే వస్తున్నాయి. ఇక ఎగిరే బాంబులకైతే లెక్కలేదు. ఇక ఇదే సమయంలో ఉగ్రవాద దేశం మన పైకి సంధిస్తున్న డ్రోన్లను తిప్పికొట్టే ఎయిర్ డిఫెన్స్ ను భారత్ డెవలప్ చేసుకుంది. ఉగ్రవాద దేశం చైనా మీద, తుర్కియే మీద విపరీతంగా డిపెండ్ అయింది. అక్కడినుంచి డ్రోన్స్ ఇంపోర్ట్ చేసుకుంది. అయితే వాటిని పడగొట్టడంలో మన డిఫెన్స్ అదరగొట్టింది. వీటిని నేల నాకించేలా చేయడంలో ఎస్ 400, ఆకాష్ వంటి మిసైల్స్ కీ రోల్ ప్లే చేశాయి. ఇక వీటితోపాటు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ డెవలప్ చేసిన డీ4 వంటి వ్యవస్థ కూడా మేజర్ రోల్ ప్లే చేసింది. డీ 4 అంటే డ్రోన్, డిటెక్షన్, డెటర్, డెస్ట్రాయ్.. ఇందులో ప్రధానంగా రాడార్లు ఉంటాయి. లేజర్లు కూడా ఇమిడి ఉంటాయి. ఎలక్ట్రో ఆప్టికల్ వ్యవస్థలు ప్రధాన పాత్ర పోషిస్తుంటాయి. మన దేశానికి చెందిన డిఫెన్స్ రీసెర్చ్, డెవలప్ సెంటర్ వీటిని అభివృద్ధి చేసింది. అయితే ఎక్కువ సంఖ్యలో మ్యానుఫ్యాక్చర్ చేసే బాధ్యతను భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బిఇఎల్) భుజాలకు ఎత్తుకుంది. మ్యానుఫ్యాక్చరింగ్ స్టేజిలో బిఈఎల్ లోనే డ్రోన్లకు మళ్లీ ఫైనల్ టచింగ్ అందుతుంది. డి 4 వ్యవస్థలకు ఉపయోగపడే రాడార్లు బెంగళూరు యూనిట్ లో తయారవుతున్నాయి.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే14: ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్ గ్రామం వార్డ్ నెంబర్ 1 లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కౌట్, ముగ్గు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల కోసం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 5 లక్షలతో నిర్మించే ఈ పథకం ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని అన్నారు. అడ్లూర్ గ్రామానికి చెందిన గంధ్ర హేమలతకు ఇందిరమ్మ పథకం క్రింద తనకున్న 575 స్క్వేర్ ల ఇంటి స్థలంలో ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. తన భర్త మరణించాడని, తన ఇద్దరు కొడుకులతో బీడీలు తయారు చేస్తూ పిల్లలను చదివిస్తున్నానని, తనకు ప్రభుత్వం నుండి ఇండ్ల నిర్మాణానికి మంజూరు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.

తొలుత భూమి పూజ చేసి మంజూరు ఉత్తర్వులు కలెక్టర్ అందజేశారు. పేద వర్గాల కోసం ప్రభుత్వం ఆసరా కల్పిస్తున్నదని తెలిపారు. అర్హత ఉన్న వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. తొందరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని, బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మించుకున్న తర్వాత ప్రభుత్వం ఒక లక్ష తొలి విడతగా అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, హౌసింగ్ పిడి జైపాల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందిజేస్తుంది : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే14: పేద వర్గాల కుటుంబాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఆర్థిక సహాయం చేస్తుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం లింగంపేట్ మండలం ముస్తాపూర్ గ్రామంలో జూకంటి అనిత కు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పూజ నిర్వహించి, మార్కవుట్ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేద వర్గాల వారికి ప్రభుత్వ ఆర్థిక సహకారంతో ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. తన భర్త మరణించాడని, తన ఇద్దరు ఆడ పిల్లలతో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నానని, ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి సహకారంతో ఇంటి నిర్మాణం చేసుకుంటానని తెలిపారు. లబ్ధిదారులకి మంజూరు ఉత్తర్వులు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం కోమటి పల్లి గ్రామంలో పాక్స్ ద్వారా ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన వరి ధాన్యం తూకం వేసి సంచుల్లో నింపడం జరిగిందని, లారీల ద్వారా ఆయా రైస్ మిల్లులకు తరలించాలి ఉందని కేంద్రం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవిన్యూ) వి.విక్టర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, ఉన్నారు. అనంతరం పోతాయిపల్లి లోని సర్వే నెంబర్ 899 గల భూమిని కలెక్టర్ పరిశీలించారు. అలాగే పోతాయిపల్లి, లింగంపేట్ లలో భూ భారతి కి సంబంధించిన డెస్క్ వర్క్ లను కలెక్టర్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, భూ భారతి ప్రత్యేక అధికారి రాజేందర్, తహసీల్దార్ సురేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# మైనార్టీ గురుకుల అడ్మిషన్ల గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ క్రాంతి



సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, మే 14: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా అడ్మిషన్లకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆవిష్కరించారు. మైనార్టీ విద్యార్థులు 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలనిమైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఆర్ ఎల్ సి బహుమతి , జిల్లా మైనారిటీ గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# బోథ్ పోలీస్ ల ఆధ్వర్యంలో నిర్మల్ స్వప్న హాస్పిటల్ సహకారం తో మెగా ఉచిత వైద్య శిబిరం.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మే 14:ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని పాట్నపూర్ గ్రామంలో బోథ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్మల్ స్వప్న హాస్పిటల్ సహకారం తో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథిగా హాజరయ్యి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మారుమూల ఆదివాసి గ్రామాలలో వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వైసీపీకి షాక్ మీద షాక్

విజయవాడ, మే 14

వైసీపీకి బుధవారం వరుస షాకులు తగిలాయి. బుధవారం ఉదయం శాసనమండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ జకియా ఖానం వైసీపీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేశారు. అనంతరం ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో బీజేపీలో చేరారు జకియా ఖానం. ఇక చీరాల మున్సిపల్ ఛైర్మన్ పదవిని కూడా వైసీపీ కోల్పోయింది. చీరాల మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావుపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అయితే అంతకుముందే ఆయన మున్సిపల్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారు. మరోవైపు జంజనం శ్రీనివాసరావు ఇప్పటికే టీడీపీలో చేరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బుధవారం వరుస షాకులు తగిలింది. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం.. చాలా మంది నేతలు వైసీపీకి రాజీనామా చేశారు. విజయసాయిరెడ్డి, బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను, అవంతి శ్రీనివాస్ వంటి నేతలతో పాటుగా.. ద్వితీయ శ్రేణి నేతలు సైతం వైసీపీకి గుడ్‌బై చెప్పారు. వీరిలో కొంతమంది కూటమి పార్టీల్లో చేరగా.. మరికొంతమంది క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించారు. స్థానిక సంస్థల్లో వైసీపీ నుంచి గెలిచిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు కూడా చాలా మంది వైసీపీని వీడారు. టీడీపీ, జనసేన పార్టీల్లో చేరటంతో గుంటూరు, విశాఖపట్నం వంటి మేయర్ పదవులను, చాలా చోట్ల మున్సిపాలిటీ ఛైర్మన్ పదవులను కూటమి పార్టీలు కైవసం చేసుకున్నాయి. ఇక ఆరుగురు ఎమ్మెల్సీలు కూడా వైసీపీకి రాజీనామా చేశారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్సీ తమ పదవులకు రాజీనామా చేయగా.. బుధవారం ఏపీ శాసనమండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ జకియా ఖానం కూడా వైసీపీకి రాజీనామా చేశారు. వైసీపీ సభ్యత్వంతో పాటుగా ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేస్తూ జకియా ఖానం మండలి ఛైర్మన్‌కు లేఖ రాశారు. జకియా ఖానం 2020 జులైలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. గవర్నర్ కోటాలో ఆమె ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అనంతరం జకియా ఖానం బీజేపీలో చేరారు. అయితే జకియా ఖానం రాజీనామా మరువక ముందే మరో నేత వైసీపీకి, మున్సిపల్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బాపట్ల జిల్లా చీరాల మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు మున్సిపల్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారు. జంజనం శ్రీనివాసరావు ఇప్పటికే వైసీపీని వీడి టీడీపీలో చేరిన సంగతి తెలిసిందే. అయిత శ్రీనివాసరావుపై అవిశ్వాస తీర్మానం పెట్టడంతో జంజనం శ్రీనివాసరావు మున్సిపల్ ఛైర్మన్ పదవికి ముందుగానే రాజీనామా చేశారు. అవిశ్వాస తీర్మానానికి హాజరవ్వడానికి ముందు చీరాల మున్సిపల్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు జంజనం శ్రీనివాసరావు ప్రకటించారు.

# గంజాయి మత్తు జీవితాలు చిత్తు



మేడిపల్లి,మే 14):

:గంజాయి మత్తులో జీవితాలు చిత్తవుతున్నాయి. ప్రభుత్వం పటిష్ఠ నిఘా ఉంచినా గంజాయి సరఫరా ఆగడం లేదు. మత్తుకు అలవాటు పడిన యువకులు తీవ్రమైన నేరాలకు పాల్పడటమే కాకుండా ప్రమాదాల్లో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. బంగారు భవిష్యత్తు కలిగి ఉండాల్సిన వారు అర్ధాయువుతో లోకం వీడుతున్నారు. తల్లిదండ్రుల కళ్లెదుటే యువకులు గంజాయి మహమ్మారి బారిన పడుతుండటం ఆయా కుటుంబాలను బాధిస్తోంది. ఇప్పటికైనా అన్ని స్థాయిల వారు గంజాయి నిర్మూలనకు పాల్పడకపోతే తీవ్రమైన ప్రమాదాలు పొంచి ఉన్నాయి.

35 ఏళ్ల లోపు వారే అధికం..ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల్లో సరాసరి ఇద్దరు మృత్యువాత పడుతున్నారు. ఏడాదిలో 1,000కి పైగా ప్రమాదాల్లో 700 మంది వరకు మృతిచెందుతుండగా అందులో 35 సంవత్సరాల లోపు వారు సగం మంది ఉంటున్నారు. వీరిలో సగానికి పైగా మద్యం మత్తులో, గంజాయితో మృత్యు ఒడికి చేరుతున్నారు. గంజాయి మూలంగా అతివేగంగా వాహనాలు నడుపుతున్నట్లు పోలీసులు గమనించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో కొన్ని ప్రాంతాలను అడ్డాగా చేసుకొని గంజాయి ప్రభావంతో యువకులు మితిమీరి ప్రవర్తిస్తున్నారు. గతేడాది జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలానికి చెందిన ఇద్దరు యువకులు కొడిమ్యాల మండలంలో వాహన ప్రమాదంలో మృతిచెందారు. ఇద్దరూ గంజాయికి అలవాటుపడినట్లు కుటుంబసభ్యులు గమనించారు. ఇలా నాలుగు జిల్లాల పరిధిలో అటు అనారోగ్యానికి గురి కావడం.. ఇటు ప్రాణాలు కోల్పోతుండటం బాధాకరంగా పరిణమించింది.నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్‌కు చెందిన మేకల శేఖర్ అనే యువకుడు మేడిపల్లి మండలం కొండాపూర్ శివారులో గంజాయి విక్రయించేందుకు వస్తుండగా ఆగస్టు 1న పోలీసులు పట్టుకున్నారు. సదరు వ్యక్తి చాలా రోజులుగా గంజాయి విక్రయిస్తూ పలువురి యువకులను మత్తుకు అలవాటు చేసినట్లు తెలుస్తోంది.జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాయపట్నం వద్ద ఇద్దరు యువకులు గంజాయి అమ్ముతుండగా జులై 4న పోలీసులు అరెస్టు చేశారు.కరీంనగర్ రాంనగర్ ప్రాంతంలో జులై 5న గంజాయి అమ్ముతున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి, కొడిమ్యాల మండలం సూరంపేటకు చెందిన వారిగా నిందితులను గుర్తించారు. ఏపీలోని సీలేరు నుంచి గంజాయి తెచ్చి అమ్ముతున్నట్లు నిందితులు పోలీసుల విచారణలో తెలిపారు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో కొందరు యువకులు గతేడాది ఏటీఎం అద్దాలు పగలగొట్టి వాటితోనే ఒకరిపై మరొకరు దాడులు చేసుకున్నారు. గంజాయి మత్తులో తామేం చేస్తున్నామో మరిచిపోయి అతిగా ప్రవర్తించారు.కరీంనగర్ జిల్లా మానకొండూర్‌కు చెందిన ఇద్దరి మధ్య భూమి విషయంలో గొడవ జరిగింది. ఈ గొడవ చిలికి చిలికి గాలివానలా మారి హత్యకు దారి తీసింది. నిందితులు గంజాయి మత్తులో హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు. బంగారు భవిష్యత్తు కలిగిన యువకులు గంజాయి మత్తులో జీవితాలు చిత్తు చేసుకున్నారని కుటుంబసభ్యులు ఆవేదన చెందారు మేడిపల్లి మండలానికి చెందిన ఓ యువకుడు హైదరాబాద్‌లో ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. తల్లిదండ్రులు ఆర్థికంగా చితికిపోవడంతో చివరి వరకు ఆసరాగా ఉంటాడని భావించారు. కానీ యువకుడు గంజాయి మత్తుకు అలవాటుపడి అతివేగంగా వాహనం నడిపి ప్రమాదానికి గురయ్యాడు. తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స పొందుతూ రెండు నెలల క్రితం మృతి చెందాడు. పేద తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చాడు.డీఅడిక్షన్ సెంటర్లేవీమద్యం, గంజాయి మత్తు నుంచి పిల్లలను కాపాడుకునేందుకు తల్లిదండ్రులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కేవలం కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినా అవి నామమాత్రంగానే పనిచేస్తున్నాయి. స్వచ్ఛంద సంస్థలకు కూడా డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఓ స్వచ్ఛంద సంస్థ ఈ కేంద్రానికి అనుమతి తీసుకున్నా సిబ్బంది లేకపోవడంతో సేవలు అందుబాటులో లేకుండా పోయాయి. ప్రైవేటు సంస్థల వారు గంజాయి, మద్యం ప్రభావం నుంచి యువకులను బయటకు రప్పించేందుకు కనీసం మూడు నుంచి తొమ్మిది నెలల పాటు మందులు, కౌన్సెలింగ్ ద్వారా నయం చేస్తున్నారు. ఇవి కూడా వరంగల్, హైదరాబాద్ లాంటి చోట్ల ఉండటంతో ఆర్థిక భారం పడుతోంది.కుటుంబాల్లో విషాదం నింపొద్దుయువకులు గంజాయి మహమ్మారి బారిన పడుతుండటం ఆయా కుటుంబాల్లో విషాదం నింపుతోంది. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో యువకులు అతివేగంగా వాహనాలు నడపడమే ఒక కారణంగా తేలింది. మద్యం, గంజాయి మత్తులో ప్రాణాలు కోల్పోతే కుటుంబాలు దిక్కులేనివి అవుతున్నాయి. చాలా మంది యువకులు చదువుకుంటున్న సమయంలోనే నేరాలకు పాల్పడటం, కేసుల్లో ఇరుక్కోవడంతో జీవితాలు వృథాగా మారుతున్నాయి. ప్రభుత్వం గంజాయి లాంటి మత్తుపదార్థాల నివారణకు కృషి చేస్తుండటంతో పోలీసుశాఖ కూడా పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసింది. ప్రజలు గంజాయి నిర్మూలనకు సహకరించాలి.ఉమామహేశ్వర్ రావు, డీఎస్పీ, మెట్‌పల్లి

# నిర్లక్ష్యపు నీడలో సంపద వనాలు



జనగామ,మే 14):

: ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం దశాబ్ది సంపద వనాలకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, పచ్చదనం పెంపు, పర్యావరణ హితం, స్థానిక సంస్థలకు ఆదాయమే లక్ష్యంగా నీటి పారుదల ప్రాజెక్టులు, జలాశయాలు, చెరువులు, కుంటలు, ప్రధాన, ఉప కాల్వల పరిధిలో సంపద వనాలను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత వాటిని పట్టించుకునే వారు లేకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది.జిల్లాలో దేవాదుల పథకంలో నిర్మించిన చీటకోడూరు, బొమ్మకూరు, గండిరామవరం, వెల్దండ, అశ్వరావుపల్లి, నవాబుపేట, ఆర్ఎస్ ఘన్‌పూర్, మైలారం బాలెన్సింగ్ రిజర్వాయర్లున్నాయి. ఎస్సారెస్పీ కాల్వలతో పాటు, పెద్ద చెరువుల శిఖం భూముల్లోను, నీటిపారుదలశాఖ క్వార్టర్లు, కార్యాలయాల సముదాయం మిగులు స్థలాల్లోను, అర ఎకరం నుంచి 20 ఎకరాల వరకు వనాల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను గుర్తించాలి. వనాల నిర్వహణ బాధ్యతలను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ ఇంజినీరింగు, అటవీశాఖలకు అప్పగించారు. గుంతలు తీయడం, మొక్కలు నాటే పనులను ఉపాధిహామీ పథకంలో చేపట్టాలని సూచించారు. గుర్తించిన స్థలం చుట్టూ కంచె ఏర్పాటు బాధ్యతలను పంచాయతీరాజ్ విభాగానికి అప్పగించారు.జిల్లాలో 10 చోట్ల..తొలి దశలో నీటిపారుదల శాఖకు సంబంధించినవి 0.5 ఎకరం నుంచి 4 ఎకరాల విస్తీర్ణం ఉన్న 10 ప్రాంతాలను గుర్తించి మొక్కలు నాటారు. చుట్టూ కంచెతో పాటు, దశాబ్ది సంపదవనాల పేరిట బోర్డులను ఏర్పాటు చేశారు. జనగామలో ఇరిగేషన్ క్వార్టర్ల ఆవరణ, నవాబ్‌పేట బ్యాక్‌వాటర్ ఉండే కుందారం శివారు, బొమ్మకూరు, గండిరామవరం పంప్‌హౌస్, జలాశయం గట్టున, వెల్దండ, బమ్మెర రిజర్వాయర్ల ఒడ్డున, అశ్వరావుపల్లి రిజర్వాయర్, ఆర్ఎస్‌ఘన్‌పూర్ పంప్‌హౌస్, చీటకోడూరు రిజర్వాయర్ ఒడ్డున.. మొత్తం 13.95 ఎకరాల్లో ఏడువేల మొక్కలు నాటారు. పంచాయతీలు, మున్సిపాల్టీలకు అదనపు ఆదాయాన్నిచ్చేలా వీటిని పెంచాలని నిర్ణయించారు. ఈ వనాల్లో టేకు, వేప, వెదురు, రోజ్‌వుడ్, జామ, సీమ చింత, ఉసిరి, మామిడి, సీతాఫలం, వెలగ, మేడి తదితర మొక్కలను నాటాల్సి ఉంది.ఇలా ఉన్నాయిజనగామ మున్సిపల్ ఆధ్వర్యంలో స్థానిక పారిశ్రామికవాడలో మున్సిపల్ లేఅవుట్ స్థలంలో ఒక వైపు క్రీడా ప్రాంగణాన్ని, మరోవైపు సంపద వనాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో మొక్కలు వాడిపోయాయి. నామ ఫలకంపై వివరాలు చెదిరిపోతున్నాయి. వడ్లకొండ రోడ్డులోని నీటిపారుదలశాఖ వసతి గృహం సముదాయంలో నాటిన మొక్కలు పెరిగి పెద్దవయ్యాయి. ముళ్లచెట్లు, గడ్డి పెరిగి అడుగు వేయలేని పరిస్థితి ఉంది. చీటకోడూరు-వడ్లకొండ దేవాదుల జలాశయం బ్యాక్‌వాటర్ వైపు ఖాళీ స్థలం వద్ద బోర్డు పెట్టి కొన్ని మొక్కలు నాటారు. రెండు అడుగులకు మించి ఎదగలేదు. ఆదాయం ఇచ్చే మొక్కలకు బదులు, దొరికినవి నాటారు. పథకం ప్రారంభమైన మూడు మాసాలకు జిల్లాలో నాణ్యత నియంత్రణ అధికారులు చీటకోడూరు తదితర ప్రాంతాల్లోని వనాలను తనిఖీ చేసి వెళ్లారు. ఆ తర్వాత వాటి గురించి విస్మరించారు.సంపద వనాల పరిస్థితిపై సమీక్షించి చర్యలు తీసుకుంటామని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మొగిలప్ప అన్నారు. మున్సిపల్ పరిధిలో సంపద వనాన్ని సందర్శించి పునరుద్ధరణకు చర్యలు చేపడతామని మున్సిపల్ ఎంఈ మహిపాల్ వివరించారు.

# వేడుక.. అతివలకు ఉపాధి కానుక

కొత్తగూడెం: మే 14):

మహిళా స్వయం సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'మహిళా శక్తి' పేరిట వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. శాశ్వత ప్రాతిపదికన మహిళా సంఘాలకు నిరంతరం ఆదాయం సమకూరేలా పథకాలు రూపొందించింది. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాల నిర్వహణ (ఈవెంట్ మేనేజ్‌మెంట్) బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధికారులు కసరత్తు ప్రారంభించారు. పైలెట్ ప్రాజెక్టుగా భద్రాద్రి జిల్లాలో మణుగూరు, ఖమ్మం జిల్లాలో ఖమ్మం గ్రామీణ మండలాన్ని ఎంపిక చేశారు. ఒక్కో సంఘానికి బాధ్యతలు అప్పగించనున్నారు.కార్యక్రమాల నిర్వహణకు ముందుకొచ్చే మహిళా సంఘాల సభ్యులకు వేదిక అలంకరణ, ఆతిథ్యం, స్క్రీన్లు, సౌండ్‌బాక్సులు, వీడియోగ్రఫీ, క్యాటరింగ్, బ్యూటీషియన్ తదితర అంశాల్లో నిపుణులు శిక్షణ ఇస్తారు. తర్ఫీదు పూర్తయ్యి వనరులు సమకూర్చుకున్న అనంతరం ఆయా మహిళా సంఘాల సభ్యులను ప్రభుత్వ కార్యక్రమాల నిర్వాహకులుగా తీసుకుంటారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఎస్పీలు పాల్గొనే ప్రభుత్వ కార్యక్రమాలు, సదస్సులు, సమావేశాల ఏర్పాట్లను ఈ సంఘాలే చూసుకుంటాయి. ప్రభుత్వ కార్యకలాపాలు లేని సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో జరిగే వివాహాలు, ఇతర కార్యక్రమాలకు అవసరమయ్యే పనులను (భోజనాల ఏర్పాటు, ఫంక్షన్‌హాల్ డిజైనింగ్, వివాహాల్లో వధూవరులను అలంకరించటం తదితరాలు) మహిళా సంఘాలు సభ్యులు నిర్వహించే అవకాశముంటుందని అధికారులు



చెబుతున్నారు.రూ.31.20 లక్షల రుణ సదుపాయంప్రస్తుత కాలంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, సభలు, సమావేశాలు, శుభకార్యాలకు ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలను ఆశ్రయించాల్సి వస్తోంది. దీనికయ్యే వ్యయాన్ని ఆయా సంస్థలకు చెల్లిస్తున్నారు. ఇలాంటి పనులను మహిళా సంఘాలకు అప్పగించడం ద్వారా అతివలకు ఆదాయం సమకూరుతుందని ప్రభుత్వం యోచిస్తోంది. ఈవెంట్ మేనేజ్‌మెంట్‌ను 'మహిళా శక్తి' కార్యక్రమంలో ఒక ఉపాధి మార్గంగా చూపింది. ఆసక్తి కలిగిన మహిళా సంఘాలను ఎంపిక చేసి రూ.31.20 లక్షల రుణ సదుపాయాన్ని అందిస్తోంది. రుణం పొందిన మహిళలు వివిధ కార్యక్రమాలను నిర్వహించటానికి అవసరమయ్యే సామగ్రిని కొనాల్సి ఉంటుంది.మణుగూరులో పది మంది గిరిజన మహిళలను ఈవెంట్ మేనేజ్‌మెంట్ పథకానికి ఎంపిక చేశాం. ప్రస్తుతం వారికి శిక్షణ ఇప్పిస్తున్నాం. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు గ్రామాల్లో జరిగే శుభకార్యాలు, వేడుకలకు అవసరమైన సామగ్రి కొనుగోలుకు రుణ సదుపాయం కల్పిస్తున్నాం. ఇది విజయవంతమైతే ఇతర మండలాల్లోనూ ఆసక్తి కలిగిన మహిళలను ప్రోత్సహిస్తాం. విద్యాచందన, డీఆర్‌డీఓ, భద్రాద్రి కొత్తగూడెంఎంపికైన మండలాలు

# జర చూసుకో.. ఎర వేశారేమో

ఖమ్మం,మే 14):

ఖమ్మం నగరానికి చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగికి గుర్తు తెలియని వ్యక్తి ఒకరు వాట్సాప్‌లో ఆన్‌లైన్ పార్ట్ టైం జాబ్ పేరిట నమ్మించాడు. టాస్క్‌లు జారీ చేసి బ్యాంకు ఖాతా నుంచి విడతల వారీగా రూ.43,63,462 తీసుకున్నాడు. ఆలస్యంగా తేరుకున్న బాధితుడు.. పోలీసులను ఆశ్రయించినా అప్పటికే భారీ నష్టం జరిగిపోయింది...సులభంగా డబ్బు సంపాదించాలనే అత్యాశతో సైబర్ నేరస్థుల వలకు చిక్కుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఆన్‌లైన్‌లో పెట్టుబడులు పెడితే అధిక లాభాలొస్తాయని, ఉద్యోగాలు ఇప్పిస్తామని వివిధ రకాల లింకులను సైబర్ నేరస్థులు పంపి నిలువునా మోసగిస్తున్నారు. నమ్మకం కుదిరే వరకు ఎరగా రూ.వేలు కట్టబెడుతున్నారు. తీరా ఊబిలో చిక్కుకున్నాక బాధితుల ఖాతాల నుంచి రూ.లక్షలు కాజేస్తున్నారు.నగ్న వీడియోలతో కైపెక్కించి ఆతర్వాత కాసులు లాగేస్తున్న ఘటనలు ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు ఏడు నమోదయ్యాయి. తెలియని మొబైల్ నంబర్ల ద్వారా అందమైన అమ్మాయిలు వీడియో కాల్ చేయటం, తర్వాత సంబంధిత వీడియోలను కుటుంబ సభ్యులకు పంపుతామని, సామాజిక మాధ్యమాల్లో ఉంచుతామని బెదిరిస్తూ రూ.లక్షలకు లక్షలు కాజేస్తున్నారు. పరువుకు సంబంధించిన అంశమవటంతో బాధితులు ఫిర్యాదు చేసేందుకు ఆసక్తి కనబరచటం లేదుగంట వ్యవధిలో ఫిర్యాదు చేయాలి

సైబర్ నేరాల ద్వారా సొమ్ము పోగొట్టుకున్న గంట వ్యవధి(గోల్డెన్ అవర్)లో 1930కి ఫోన్ చేసి వివరాలు చెప్పాలి. లేదా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయవచ్చు. తద్వారా బాధితుల నుంచి కాజేసిన సొమ్మును స్తంభింపజేసేందుకు అవకాశాలున్నాయి. బాధితులకు తిరిగి అప్పగించవచ్చు. ఫిర్యాదు ఆలస్యమయ్యేకొద్దీ సైబర్ నేరస్థులు సొమ్మును వేర్వేరు ఖాతాల్లోకి బదిలీ చేస్తుంటారు. దర్యాప్తు, రికవరీకి ఆటంకాలు



ఎదురవుతాయి.కారేపల్లి మండలానికి చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగికి 'జోనాథన్ సైమన్ ఎలైట్ హబ్' అనే వాట్సాప్ లింకు వచ్చింది. దానిపై క్లిక్ చేసి అల్ఫా యాక్సిక్ ప్రో ట్రేడింగ్ గ్రూపులో సదరు ఉద్యోగి చేరారు. రూ.18,48,000 పెట్టుబడి పెట్టారు. ఇప్పటివరకు ఆ ట్రేడింగ్ ఖాతా నుంచి ఒక్క రూపాయి కూడా అందుకోలేదు. సైబర్ మోసగాళ్ల చేతుల్లో మోసపోయినట్లు గ్రహించి పోలీసులను ఆశ్రయించారు.ఖమ్మం నగరానికి చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగికి గుర్తు తెలియని వ్యక్తి.. టెలిగ్రామ్ ఖాతా ద్వారా ఫోన్ చేసి ఆన్‌లైన్ వ్యాపారంలో అధిక లాభాలు వస్తాయని నమ్మించాడు. డ్రాగన్ ఫ్లై టాస్క్‌గ్రూప్, 66-గూగుల్ గ్లోబల్ వర్కింగ్ గ్రూప్ యాప్ పేరిట పంపిన టాస్క్‌ల్లో సదరు ఉద్యోగి పాల్గొన్నారు. తొలుత కొంతమొత్తం పొందిన తర్వాత క్రిప్టో కరెన్సీలో మరింత డబ్బు పొందేందుకు భారీగా డిపాజిట్ చేయాలని సూచించటంతో ఏకంగా రూ.18.50 లక్షలు పంపించారు. చివరకు మోసపోయానని గ్రహించి ఖమ్మం టూటౌన్ పోలీసులను ఆశ్రయించారు.ఈ ఏడాది ఏప్రిల్ 2 నుంచి ఇప్పటివరకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 162 సైబర్ మోసాల కేసులు నమోదవటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

# ట్రైకార్ రుణాలు అందేనా..!

ఇల్లెందు ,మే 14):

:గిరిజనుల ఆర్థికాభ్యున్నతికి 80 శాతం రాయితీపై ప్రభుత్వం ఏటా ట్రైకార్(ట్రైబల్ కార్పొరేషన్) రుణాలు కేటాయిస్తుంది. స్వయం ఉపాధి కోసం వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేస్తుంటారు. మండలానికి మంజూరైన యూనిట్ల ప్రాతిపదికన లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేసి మూడేళ్లు గడుస్తోంది. ప్రభుత్వం రాయితీ రుణాలను మంజూరు చేయకపోవటం, బ్యాంకర్లు సైతం మిగిలిన 20శాతం అప్పు ఇచ్చేందుకు కొర్రీలు పెడుతుండటంతో క్షేత్రస్థాయిలో యూనిట్లు ఏర్పాటు కావటం లేదు. ఒక్కో యూనిట్‌కు 80 శాతం ప్రభుత్వ రాయితీ వర్తిస్తుంది. మిగతా 20 శాతం నిధులను బ్యాంకులు రుణం పేరిట లబ్ధిదారులకు మంజూరు చేయాలి.ఉభయ జిల్లాల్లో..భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 4,04,942 మంది ఎస్టీలు ఉన్నారు. 2020-21లో 875 యూనిట్లకు రూ.7.40 కోట్లు, 2021-22లో 3,490 యూనిట్లకు రూ.27.94 కోట్ల రుణం కేటాయించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. మొత్తమ్మీద 4,365 యూనిట్లకు సుమారు రూ.35.35 కోట్లు మంజూరు కావాల్సి ఉంది. ఖమ్మం జిల్లాలో ఎస్టీలు 1,99,342 మంది ఉన్నారు. 2021-22లో 1,775 యూనిట్లకు రూ.14.20కోట్ల రుణం మంజూరవగా.. 794 మంది లబ్ధిదారుల దరఖాస్తులు పరిశీలన దశలో ఉన్నాయి. వీరికి త్వరలో రాయితీ రుణం అందనుంది. మిగిలిన వారికి వారం వ్యవధిలో రాయితీ రుణం వస్తుందని అధికారులు చెబుతున్నారు. 2020-21లో రూ.3.76కోట్ల ట్రైకార్ రుణాలను 475 మందికి అందించగా, 126 యూనిట్లు నెలకొల్పారని ఐటీడీఏ ఉన్నతాధికారులు వివరించారు.ఎంపికలో అవకతవకలుమండల స్థాయిలో లబ్ధిదారుల ఎంపికలో అధికారులు, ప్రజాప్రతినిధులు అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.ద‌రఖాస్తుదారుల సమక్షంలో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. అయితే లబ్ధిదారులను పక్కనపెట్టి వేరేవారిని జాబితాలో చేర్చటంతో కొన్నిచోట్ల వాగ్వాదాలు



గిరిజనుల ఆర్థికాభ్యున్నతికి 80 శాతం రాయితీపై ప్రభుత్వం ఏటా ట్రైకార్(ట్రైబల్ కార్పొరేషన్) రుణాలు కేటాయిస్తుంది. స్వయం ఉపాధి కోసం వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేస్తుంటారు.

చోటుచేసుకున్నాయి లబ్ధిదారు రూ.5లక్షల యూనిట్‌కు దరఖాస్తు చేసుకుంటే.. రూ.1లక్షకే సరిపుచ్చి మిగిలిన రూ.4లక్షలను మరికొంతమందిని ఎంపిక చేశారు. ఇలా ఎంపిక సమయంలో మామూళ్ల ఒప్పందాలు జరిగాయనే విమర్శలున్నాయి.నేను 2021-22లో ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రూ.10లక్షల కోసం ట్రైకార్‌లో దరఖాస్తు చేసుకున్నాను. లాటరీ పద్ధతిలో ఎంపికయ్యాను. బడ్జెట్ లేదంటూ రూ.లక్షకే కుదించారు. ప్రక్రియ పూర్తయ్యి మూడేళ్లు అవుతోంది. త్వరితగతిన రుణం మంజూరు చేయాలి.రాజా, చంద్రుతండా, టేకులపల్లి మండలంప్రభుత్వం నుంచి కొంతమందికి రాయితీ రుణం రాలేదు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో 439 మందికి ట్రైకార్ రుణాలు మంజూరు చేశాం. బ్యాంకర్లతో మాట్లాడుతున్నాం. అతి త్వరలోనే యూనిట్లు నెలకొల్పేలా చొరవ చూపుతాం.విజయలక్ష్మి, డీడీ, గిరిజన సంక్షేమ శాఖట్రైకార్ రుణాల రాయితీ నిధులు రాగానే యూనిట్లు ఏర్పాటు చేసేలా చూస్తాం. 2020-21లో కొన్ని యూనిట్లు ఏర్పడ్డాయి.

# ప్రయోగం విఫలం

ఖమ్మంమే 14):

,సాగు నీటిని పరీక్షించేందుకు భూగర్భ జలశాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.75 లక్షల వ్యయంతో ఖమ్మంలో ప్రయోగశాలను ఏర్పాటు చేసి మూడేళ్లు అవుతోంది. కావాల్సిన సామగ్రి అంతా అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం సిబ్బందిని నియమించలేదు. దీంతో ప్రయోగశాల నిరుపయోగంగా మారింది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, ములుగు జిల్లాలకు సంబంధించి సాగునీటిని ఇక్కడ పరీక్షించేందుకు దీన్ని ఏర్పాటు చేశారు. దీంతో నమూనాలను హైదరాబాద్ పంపిస్తున్నారు. ఏడాదికి రెండుసార్లు..నీటి నమూనాలను ఏడాదికి రెండుసార్లు.. అంటే ఖరీఫ్, రబీ సీజన్లకు ముందు పరీక్షిస్తారు. 2022, మేలో 186, నవంబరులో 200 నమూనాలు పరీక్షించారు. అప్పట్లో పొరుగు సేవల విధానంలో ఉద్యోగులను నియమించారు. 2023 నుంచి ఉద్యోగులను తొలగించారు. అప్పట్నుంచి నమూనాలను హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపారు. ఈ ఏడాది మేలో 203 నమూనాలు సేకరించారు. ఖమ్మం ప్రయోగశాలను ప్రతి సీజన్‌కు కనీసం 200 నీటి నమూనాలు పరీక్షించే సామర్థ్యంతో ఏర్పాటు చేశారు. భూగర్భజలశాఖ ఫీజో మీటర్లు ఏర్పాటు చేసిన బావులు, బోర్లు తదితర నీటి వనరుల్లోంచి ఆయా నమూనాలు సేకరిస్తారు. ఆ నీటిలో నైట్రేట్స్, ఫ్లోరైడ్, పీహెచ్, గాఢత, సహా ఇతర రసాయనాలు, పురుగుమందుల అవశేషాలు ఏ స్థాయిలో ఉన్నాయో పరీక్షల్లో తేలుస్తారు. దీన్ని బట్టి సాగునీటిలో ఏ మార్పులు చేయాలి? ఎరువులు, పురుగుమందులు ఎంత మోతాదులో వినియోగించాలో వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తారు. సాగర్ ఆయకట్టులో ప్రాంతాల వారీగా పరీక్షలు చేస్తారు.'ప్రయోగశాలలో ఒక అసిస్టెంట్ కెమిస్ట్, ఇద్దరు ల్యాబ్ అసిస్టెంట్స్, ఒక అటెండర్‌ను నియమించాలని ఉన్నతాధికారులకు నివేదించాం.

# భారత మార్కెట్లలో మరో బాంబు పేలనుందా?

## హిండెన్‌బర్గ్ పోస్ట్‌కు అర్థమేంటి?

అదానీ గ్రూప్ కంపెనీలపై గతేడాది అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక దేశ వ్యాపార రంగాన్ని కుదిపేసిన సంగతి తెలిసిందే. దానిపై ఇప్పటికీ వివాదం కొనసాగుతూనే ఉంది. ఈ పరిణామాల వేళ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ తాజాగా మరో పోస్ట్ చేసింది. శనివారం ఉదయం తన 'ఎక్స్' ఖాతాలో 'సమ్‌థింగ్ బిగ్ సూన్ ఇండియా' అని రాసుకొచ్చింది. దీంతో భారత (%×అ-ఎఋ%) మార్కెట్లలో మరో బాంబు పేల్చనుందా? అని నెట్టింట్లో ఆందోళన మొదలైంది. ఈసారి ఏ కంపెనీపై నివేదిక విడుదల చేయనుందో అనే చర్చ జరుగుతోంది.గత కొన్ని రోజులుగా భారత స్టాక్ మార్కెట్లు కొత్త శిఖరాలను అధిరోహిస్తున్నాయి. ఇలాంటి సమయంలో హిండెన్‌బర్గ్ ఇచ్చే నివేదిక ట్రేడింగ్‌పై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. మన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే హిండెన్‌బర్గ్ ఇలా కుట్రపూరిత ఆరోపణలు చేస్తోందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.ఐటీశాఖ నుంచి రిఫండ్ రాలేదా...? రీ-ఇష్యూ కోరవచ్చు ఇలా..!నాటి హిండెన్‌బర్గ్ నివేదిక ఇది..అదానీ గ్రూప్ తమ నమోదిత కంపెనీల షేర్ల ధరల్ని కృత్రిమంగా పెంచిందని 2023 జనవరి 23న వెలువడిన నివేదికలో హిండెన్‌బర్గ్ ఆరోపించిన విషయం తెలిసిందే. అలా విలువ పెరిగిన షేర్లను తనఖా పెట్టి రుణాలు పొందిందని ఆరోపించింది. అకౌంటింగ్ మోసాలకు సైతం పాల్పడినట్లు పేర్కొంది. పన్నుల విషయంలో స్నేహపూరితంగా ఉండే కరేబియన్, మారిషస్‌ల నుంచి యూఏఈ దేశాల్లో అదానీ కుటుంబం పలు డొల్ల కంపెనీలను నియంత్రిస్తోందని తెలిపింది. వీటిద్వారానే అవినీతి, అక్రమ నగదు బదలాయింపులకు పాల్పడుతోందని ఆరోపించింది.

దీంతో అప్పట్లో ఈ గ్రూప్ షేర్లు దారుణంగా పతనమయ్యాయి. ఈ ఆరోపణల్ని అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది. ఇన్వెస్టర్లు, రుణదాతల్లో విశ్వాసం నింపడం కోసం పలు చర్యలు చేపట్టింది. దీంతో భారీగా కుంగిన షేర్లు తిరిగి గాడినపడ్డాయి. ఈ నివేదికపై ఆ మధ్య సెబీ దర్యాప్తు చేపట్టి కీలక విషయాలు వెల్లడించింది. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతోందంటూ రూపొందించిన నివేదికను అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ (%ఎఱఅసవఅఎబతీస్త్ర%) ముందే తమ క్లయింట్లతో పంచుకుందని సెబీ ఆరోపించింది. నివేదిక విడుదల తర్వాత ఆయా క్లయింట్లు షార్ట్ పొజిషన్ల ద్వారా ఆర్జించిన లాభాల్లో వాటా తీసుకుందని పేర్కొంది. మరోవైపు, హిండెన్‌బర్గ్ నివేదిక వెనక చైనా హస్తం ఉందన్న ఆరోపణలూ వినిపించాయి.

# ఐటీశాఖ నుంచి రిఫండ్ రాలేదా...?

## రీ-ఇష్యూ కోరవచ్చు ఇలా..

ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలు గడువు పూర్తవ్వడంతో ఇప్పుడు చాలా మంది రిఫండ్ల కోసం ఎదురుచూస్తున్నారు. రిటర్నులు సక్రమంగా దాఖలు చేసినా రిఫండ్ల జారీ సమయంలో ఏదైనా కారణంతో ఆ ప్రక్రియ నిలిచిపోవచ్చు. అలాంటప్పుడు రిఫండ్లను రీఇష్యూ కోరొచ్చు. ఇంతకీ ఏయే సందర్భాల్లో రిఫండ్లు నిలిచిపోయే అవకాశం ఉంది? ఎలా కోరాలి?సాధారణంగా చెల్లించాల్సిన దానికంటే అదనపు పన్ను చెల్లించినప్పుడు ఆదాయపు పన్ను శాఖ నుంచి రిఫండ్ అందుతుంది. రిటర్నులు దాఖలు చేసిన వెంటనే రిఫండ్ రాదు. దానికి కొంత సమయం పడుతుంది. మీరు దాఖలు చేసిన రిటర్నులను ఐటీ శాఖ ప్రాసెస్ చేస్తుంది. పన్ను వివరాలు, మీకు చెల్లించాల్సిన బకాయిల వివరాలతో ఇంటిమేషన్‌ను పంపుతుంది. ఆ తర్వాతే రిఫండ్ మొత్తం మీ బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. సాధారణంగా రిఫండ్ రావడానికి 4-5 వారాల గడువు పడుతుంది. ఆ లోగా మీకు రిఫండ్ జమ కాకపోతే.. వెంటనే స్పందించాల్సి ఉంటుంది. ఏదైనా కారణంతో రిఫండ్ల జారీ నిలిచిపోతే మరోసారి రిఫండ్లను జారీ చేయాలని ఆదాయపు పన్ను శాఖను కోరొచ్చు. ఏయే సందర్భంలో కొరొచ్చో ఇప్పుడు చూద్దాం..బ్యాంకు ఖాతా నంబర్, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్, పేరులో తప్పులు వంటి వివరాల్లో పొరపాట్లు కారణం కావొచ్చు. ఇ-ఫైలింగ్ సమయంలో బ్యాంక్ అకౌంట్ ప్రీ వ్యాలిడేట్ కాకపోవడం. లేదంటే బ్యాంక్ కేవైసీ పెండింగ్‌లో ఉండడంఐటీ శాఖకు మీరు సమర్పించిన ఖాతా కరెంట్ లేదా సేవింగ్స్ ఖాతా కానప్పుడు. లేదా అకౌంట్ డిస్క్రిప్షన్ తప్పుగా పేర్కొనడం వంటి




కారణాలతో రిఫండ్ నిలిచిపోయే అవకాశం ఉంది.రీ ఇష్యూ ఎలా కోరాలి?బ్యాంక్ ఖాతాలో పొరపాట్లు, ఇతర సాంకేతిక కారణాలతో రిఫండ్ నిలిచిపోయిన సందర్భంలో ఇ-ఫైలింగ్ పోర్టల్ స్టేటస్‌లో 'రిఫండ్ ఫెయిల్యూర్' అని చూపిస్తుంది. అలాంటి సందర్భంలో రీ-ఇష్యూ కోరాలి. రిఫండ్ల జారీలో తీవ్ర జాప్యం జరిగిన సందర్భంలోనూ రీ-ఇష్యూ కోరొచ్చు. లేదంటే ఐటీశాఖ గ్రీవెన్స్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. రీ-ఇష్యూ కోసం ఐటీఆర్ ఇ-ఫైలింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వాలి. సర్వీసెస్ ట్యాబ్‌లోకి వెళ్లి 'రీఫండ్ రీఇష్యూ' ఆప్షన్ ఎంచుకోవాలి. అందులో 'క్రియేట్ రిఫండ్ రీఇష్యూ రిక్వెస్ట్' ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఏ బ్యాంక్ ఖాతాలో రిఫండ్ పడాలని కోరుకుంటున్నారో ఆ ఖాతాను ఎంచుకోవాలి. తర్వాత ఆధార్ ఓటీపీతో వెరిఫికేషన్ పూర్తి చేయాలి.

# పొదుపు ఖాతా.. నిర్వహణ జాగ్రత్తగా..

ఆర్థిక ప్రయాణం ప్రారంభమయ్యేది పొదుపు ఖాతాతోనే.. ప్రతి వ్యక్తికీ ఇదొక ప్రాథమిక ఆర్థిక అవసరం. అందుబాటులో అనేక బ్యాంకులున్నప్పటికీ, ఒకటి రెండు బ్యాంకులతోనే మన పొదుపు ఖాతా బంధం కొనసాగుతుంది. ఎంతో ప్రాముఖ్యం ఉన్న ఈ ఖాతా నిర్వహణలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.పొదుపు ఖాతాలు మీ ఆర్థిక లక్ష్యాలు సాధించేందుకు, అత్యవసర నిధిని దాచుకునేందుకూ ఎంతో ఉపయోగం. వేతనం నుంచి ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే మొత్తం వరకూ అన్నీ ఇందులోకే వస్తుంటాయి. పొదుపు ఖాతాను ప్రారంభించడంతోనే పని పూర్తి కాదు. దాన్ని నిర్వహించడంలోనూ అప్రమత్తత అవసరం. రుణం తీసుకోవాలన్నా మీ పొదుపు ఖాతానే ముందుగా పరిశీలిస్తారన్న సంగతి మర్చిపోవద్దు. ఖర్చుల కోసం ప్రత్యేకంగా..వేతనం లేదా ప్రాథమిక పొదుపు ఖాతా నుంచే ప్రతి చిన్న ఖర్చూ చేయడం మానుకోండి. దీనికోసం ప్రత్యేకంగా ఒక ఖాతాను ఏర్పాటు చేసుకొని, నెలకు ఒకసారి దానిలో నిర్ణీత మొత్తం జమ అయ్యేలా చూసుకోండి. డిజిటల్ చెల్లింపు యాప్‌లను ఉపయోగించేందుకు ఈ ఖాతానే అనుసంధానం చేసుకోవడం మంచిది. దీనివల్ల మీ ఖర్చులు ఎంత అవుతున్నాయనేదీ కచ్చితంగా తెలుసుకునేందుకు వీలవుతుంది.సరైన ఖాతా..పొదుపు ఖాతాను ప్రారంభించేందుకు ముందు సరైన బ్యాంకును ఎంచుకునే ప్రయత్నం చేయండి. వివిధ బ్యాంకులు అందిస్తున్న ప్రయోజనాలపై కొంచెం పరిశోధన చేయండి. వడ్డీ రేట్లు, ఖాతాలో కనీస నిల్వ నిర్వహణ, ఏటీఎం ఛార్జీలు ఇలా అన్నింటి వివరాలూ చూసుకోవాలి. ఇప్పుడు కొత్తతరం బ్యాంకులు రూ. రెండు లక్షలకు మంచి నిల్వ ఉన్న పొదుపు ఖాతాపై దాదాపు 7 శాతం వరకూ వడ్డీని ఇస్తున్నాయి. ఒకవేళ పొదుపు ఖాతాలో కనీస నిల్వ లేకపోతే దానిపై విధించే రుసుములనూ చూసుకోవాలి.పెట్టుబడులకు..పెట్టుబడులు పెట్టేందుకు మరో ప్రత్యేక ఖాతాను వినియోగించండి. ఇందులో నుంచే మీ మొత్తం పెట్టుబడులకు వెళ్లేలా చూసుకోండి. దీనివల్ల మీరు మదుపు చేస్తున్న మొత్తం ఎంత, దానిపై వస్తున్న డివిడెండ్లు, ఇతర ప్రయోజనాలను సులభంగా నిర్వహించేందుకు



ఆర్థిక ప్రయాణం ప్రారంభమయ్యేది పొదుపు ఖాతాతోనే.. ప్రతి వ్యక్తికీ ఇదొక ప్రాథమిక ఆర్థిక అవసరం. అందుబాటులో అనేక బ్యాంకులున్నప్పటికీ, ఒకటి రెండు బ్యాంకులతోనే మన పొదుపు ఖాతా బంధం కొనసాగుతుంది. ఎంతో ప్రాముఖ్యం ఉన్న ఈ ఖాతా నిర్వహణలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి

వీలవుతుందికనీస నిల్వ తక్కువగా ఉండేలా..పెట్టుబడులు, ఖర్చులకు కేటాయించిన ఖాతాలను నిర్వహించేందుకు కనీస నిల్వ తక్కువగా ఉన్న ప్రముఖ బ్యాంకులను ఎంచుకోవాలి. దీనివల్ల మీకు రుసుముల బాధ ఉండదు. బ్యాంకు ఖాతా నిర్వహణ యాప్‌లోనే ఉండేలా చూసుకోవాలి. కావాల్సినప్పుడు ఖాతా వివరాలు చూసుకునే వీలుండాలి.ఫిక్స్‌డ్ డిపాజిట్‌లా..పొదుపు ఖాతాలో అధిక మొత్తం ఉన్నప్పుడు ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో జమ అయ్యేలా ప్రత్యేక ఖాతాలు అందుబాటులో ఉంటాయి. మీ పొదుపు ఖాతాను నిర్వహిస్తున్న బ్యాంకులో ఇలాంటి వెసులుబాటు ఉందా తెలుసుకోండి. దీన్ని ఎంచుకోవడం ద్వారా కాస్త అధిక వడ్డీని సాధించేందుకు వీలవుతుంది. అధికంగా వద్దు..పొదుపు ఖాతాలు మూడు నుంచి నాలుగు వరకే ఉండాలి. అంతకు మించి ఉన్నప్పుడు అనవసరంగా కనీస నిల్వ పేరుతో డబ్బును వాటిల్లో జమ చేయాల్సి ఉంటుంది. దీనివల్ల ఇతర పెట్టుబడి అవకాశాలను కోల్పోతాం.

# క్రమానుగత పెట్టుబడులు పెరుగుతున్నాయ్



హైదరాబాద్: ఆర్థిక పెట్టుబడులపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. అంతర్జాతీయంగా పలు అంశాలు దేశీయ స్టాక్ మార్కెట్‌పై ప్రభావం చూపిస్తున్నా, మదుపరులు క్రమానుగత పెట్టుబడులు (సిప్) కొనసాగిస్తున్నారు. గత ఎనిమిదేళ్లుగా సిప్‌ల ద్వారా మ్యూచువల్ ఫండ్లలోకి వస్తున్న మొత్తం 7.5 రెట్ల వరకు పెరిగింది. జులైలో జీవన కాల గరిష్ఠమైన రూ.23,331.75 కోట్ల మేరకు సిప్ రూపంలో స్టాక్ మార్కెట్లోకి వచ్చినట్లు భారతీయ మ్యూచువల్ ఫండ్ల సంఘం (యాంఫీ) శుక్రవారం వెల్లడించింది. జూన్‌లో ఈ మొత్తం రూ.21,262.22 కోట్లుగా ఉంది. గత 4 నెలలుగా చూస్తే, ఈ రూపేణ ఫండ్లలోకి వస్తున్న మొత్తం రూ.20వేల కోట్లకు పైగానే ఉంది.44% అధికంగా..గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో వచ్చిన పెట్టుబడులతో పోలిస్తే ఈ మొత్తం 44% అధికమని యాంఫీ తెలిపింది. జులైలో కొత్తగా 72,61,928 సిప్ ఖాతాలు ప్రారంభమయ్యాయి. దీంతో ఈ ఖాతాల మొత్తం సంఖ్య 9,33,96,174కు చేరింది.ఏయూఎం రూ.65 లక్షల కోట్లకు చేరువగా: మ్యూచువల్ ఫండ్ల నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ (ఏయూఎం) జులై చివరకు రూ.64.96 లక్షల కోట్లకు చేరింది. జూన్ ఆఖరుకు ఈ మొత్తం రూ.61.15 లక్షల కోట్లుగా ఉంది. నికర పెట్టుబడులు జులైలో రూ.37,113 కోట్లుగా ఉన్నాయి. జూన్‌లో వచ్చిన రూ.40,608 కోట్లతో పోలిస్తే ఇది 9% తక్కువ. అయినా 2021 మార్చి నుంచి వరుసగా 41 నెలల పాటు నికర పెట్టుబడులు సానుకూలంగానే ఉన్నాయి. రిటైల్ మ్యూచువల్ ఫండ్ల ఫోలియోల సంఖ్య 15.89 కోట్లకు పైగా ఉంది.దీర్ఘకాలిక, క్రమానుగత పెట్టుబడుల గురించి మదుపరులలో అవగాహన పెరిగిందని యాంఫీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని వెల్లడించారు. ఆదాయపు పన్ను ఆదా కోసం ఉపయోగపడే ఈక్విటీ ఆధారిత పొదుపు పథకాలు (ఈఎల్‌ఎస్‌ఎస్) మినహా అన్ని విభాగాల్లోని ఫండ్లలోకి పెట్టుబడులు అధికంగానే వచ్చాయి.

# సిప్... చేస్తూనే ఉండండి

మార్కెట్ గరిష్ఠ స్థాయిలో ఉన్నప్పుడు ఒకేసారి పెద్ద మొత్తం మదుపు చేయలేం. తగ్గితే నష్టపోతాం. ఇందుకు భిన్నంగా నెలనెలా నిర్ణీత మొత్తాన్ని మదుపు చేస్తూ వెళ్లడం ద్వారా మార్కెట్ హెచ్చుతగ్గుల నుంచి ప్రయోజనం అందుకోవచ్చు.స్టాక్ మార్కెట్ అంటే అనిశ్చితి. ఒక్క రోజులో బీఎస్ఈ సూచీ రెండు వేలకు పైగా పాయింట్లు నష్టపోతుంది. మరో రెండు మూడు రోజుల్లో తిరిగి కోలుకుంటుంది. ఇది సహజమే. దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టేవారికి ఈ హెచ్చుతగ్గులు ప్రయోజనమే కలిగిస్తాయి. ముఖ్యంగా మ్యూచువల్ ఫండ్లలో క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్) ద్వారా మదుపు చేస్తున్న వారు ఎలాంటి ఆందోళనా చెందాల్సిన అవసరం లేదు. మార్కెట్ గమనం ఎటు వైపున్నా.. మదుపు చేస్తూ వెళ్లడమే వీరికి కలిసొస్తుంది. ఈ నేపథ్యంలో సిప్ చేయడం వల్ల ఫలితాలు ఎలా ఉంటాయి? పాటించాల్సిన జాగ్రత్తలను తెలుసుకుందాం. మార్కెట్ గరిష్ఠ స్థాయిలో ఉన్నప్పుడు ఒకేసారి పెద్ద మొత్తం మదుపు చేయలేం. తగ్గితే నష్టపోతాం. ఇందుకు భిన్నంగా నెలనెలా నిర్ణీత మొత్తాన్ని మదుపు చేస్తూ వెళ్లడం ద్వారా మార్కెట్ హెచ్చుతగ్గుల నుంచి ప్రయోజనం అందుకోవచ్చు. ఇదే సిప్ సూత్రం. కొద్ది మొత్తంతో ప్రారంభించి, ఏటా కొంత శాతం పెంచుకుంటూ వెళ్తే తక్కువ సమయంలోనే పెద్ద మొత్తంలో డబ్బు కూడబెట్టవచ్చు.లక్ష్యాలపై స్పష్టతతో..ఆర్థిక లక్ష్యాలు ఏమున్నాయి? వాటిని సాధించేందుకు ఏం చేయాలి? అనే స్పష్టమైన ప్రణాళికతోనే సిప్‌ను ప్రారంభించాలి. మీరు ఇప్పుడు పెట్టుబడి పెట్టే లక్ష్యాలు భవిష్యత్‌లో మారిపోవచ్చు. మీ అవసరాలను తీర్చేందుకు అధిక మొత్తంలో డబ్బు అవసరం కావచ్చు. చాలామంది అనేక పెట్టుబడి పథకాల్లో మదుపు చేస్తుంటారు. కానీ, లక్ష్య సాధనకు కావాల్సిన మొత్తం వారికి అందకపోవడం కనిపిస్తుంది. దీనికి ప్రధాన కారణం భవిష్యత్ ఖర్చులపై అవగాహన లేకపోవడమే. లక్ష్యం చేరుకునేందుకు ఎంత వ్యవధి ఉంది, అప్పటికి కనీసం 6-7 శాతం ద్రవ్యోల్బణంతో కావాల్సిన మొత్తం ఎంత? ఎంత అధికంగా కావాల్సి వస్తుందన్న లెక్కలు వేసుకోవాలి. దానికి అనుగుణంగా సిప్ మొత్తాన్ని నిర్ణయించుకోవాలి. ఒక్కో లక్ష్యానికి ప్రత్యేక సిప్ ఉండేలా చూసుకోవాలి. మీ నష్టభయం భరించే సామర్థ్యం, రాబడి అంచనాలు, ఆర్థిక లక్ష్యాలు, వ్యవధి ఇలా పలు అంశాలను పరిశీలించాకే తగిన పథకాన్ని ఎంచుకోవాలి. నష్టభయం ఉన్నప్పటికీ అధిక రాబడి కావాలనుకుంటే దీర్ఘకాలిక వ్యవధికి ఈక్విటీ పథకాలు, తక్కువ నష్టభయం ఉండాలి అనుకుంటే డెట్ పథకాలు అందుబాటులో ఉంటాయి. కాస్త మధ్యస్థంగా నష్టభయం ఉండాలి



అనుకున్నప్పుడు హైబ్రిడ్ ఫండ్లు ఎంచుకోవాలి. ఆందోళన వద్దు..

మ్యూచువల్ ఫండ్లలో సిప్ చేస్తున్నవారు స్వల్పకాలిక హెచ్చుతగ్గుల విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మార్కెట్లో ఏ సమయంలో మదుపు చేస్తున్నాం అనేదానికన్నా.. ఎంత కాలం కొనసాగుతున్నాం అని చూసుకోవాలి. దీర్ఘకాలం కొనసాగినప్పుడే ఫలితాలు బాగుంటాయి అని చరిత్ర చెబుతోంది. కోటి సులభంగానే..మ్యూచువల్ ఫండ్లలో క్రమానుగత పెట్టుబడి విధానంలో మదుపు చేస్తూ.. రూ.కోటిని సంపాదించడం కష్టమేమీ కాదు. కావాల్సిందల్లా దీర్ఘకాలం కొనసాగే ఓపిక, నెలనెలా పెట్టుబడి విషయంలో క్రమశిక్షణ.. ఇక్కడ ఒక ఉదాహరణ చూద్దాం... సిప్ మొత్తాన్ని ఏటా 10 శాతం పెంచుకుంటూ వెళ్తూ.. కనీసం 15 శాతం సగటు వార్షిక రాబడి వస్తుందని భావిస్తే... రూ.కోటికి మించి జమ అయ్యేందుకు వ్యవధి... చూశారుగా.. మార్కెట్ పరిస్థితులు బాగుండి, మీ పెట్టుబడి 15 శాతానికి మించి రాబడినిచ్చింది అనుకోండి.. ఇంకా త్వరగానే రూ.కోటిని సంపాదించేందుకు వీలవుతుంది. వడ్డీ భారం లేకుండా..మీరు గృహరుణంలాంటివి తీసుకున్నారా? రుణ వాయిదాలతోపాటు కొంత మొత్తం సిప్ చేస్తూ వెళ్తే.. రుణానికి చెల్లించిన వడ్డీని తిరిగి సంపాదించుకోవచ్చు.. ఎలా అంటారా?ఉదాహరణకు మీరు 20 ఏళ్ల వ్యవధికి 9 శాతం వడ్డీ రేటుకు రూ.30 లక్షల రుణం తీసుకున్నారనుకుందాం. రుణం తీరే నాటికి మొత్తం వడ్డీ రూ.34,78,027 అవుతుంది. దీన్ని తిరిగి పొందాలంటే.. రుణ మొత్తంలో 0.10 శాతం మేరకు అంటే.. రూ.3,000 నెలనెలా సిప్ చేయండి. రుణ వ్యవధి 20 ఏళ్లపాటు దీన్నీ కొనసాగించండి. అప్పుడు మొత్తం పెట్టుబడి రూ.7 లక్షల వరకూ అవుతుంది. కనీసం 13 శాతం సగటు రాబడి అంచనాతో.. 20 ఏళ్లలో రూ.34,36,557 చేతిలో ఉంటుంది. అంటే, మీరు చెల్లించిన వడ్డీ దాదాపు తిరిగి వచ్చినట్లే.

# ఆరోగ్య నిధి ఉందా?


జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న వారు ఎక్కువవుతున్నారు. ఎలాంటి ఆరోగ్య అత్యవసర పరిస్థితి వచ్చినా సిద్ధంగా ఉండేలా ఆరోగ్య బీమా తోడ్పడుతుంది. అయినప్పటికీ, అన్ని పరిస్థితులూ ఒకేలా ఉండవు. కొన్నిసార్లు ఈ బీమాను ఉపయోగించుకోలేని పరిస్థితులు రావచ్చు. బీమా మొత్తం సరిపోకపోవచ్చు. ఇలాంటప్పుడు అవసరమయ్యేదే ఆరోగ్య నిధి.ఆసుపత్రిలో చేరినప్పుడు, వైద్య చికిత్సల ఖర్చులను చెల్లించేది ఆరోగ్య బీమా. అధిక మొత్తంలో అయ్యే వ్యయాలను తట్టుకునే శక్తిని ఇది ఇస్తుంది. పొదుపు, పెట్టుబడులు కరిగిపోకుండా రక్షిస్తుంది. ఆరోగ్య బీమా ఆర్థిక ప్రణాళికలో ఎంతో కీలకం. అదే సమయంలో ఆకస్మిక ఖర్చుల కోసం కొంత వైద్య నిధిని ప్రత్యేకంగా పెట్టుకోవాలి. తగినంత బీమా లేనప్పుడు ఇది అదనపు రక్షణగా పనిచేస్తుంది. మీ ఆర్థిక లక్ష్యాలు దెబ్బతినకుండా, అత్యవసర నిధిని వాడుకునే అవసరం లేకుండా ఇది చూసుకుంటుంది.ఎందుకు ఉండాలంటే..

ఆరోగ్య బీమా పాలసీలో రాని వైద్యేతర ఖర్చులు, తగ్గింపులు, సహ-చెల్లింపులు, ఇతర ఖర్చులను తట్టుకునేందుకు ఆరోగ్య నిధి తోడ్పడుతుంది.ఆసుపత్రిలో చేరక ముందు, ఇంటికి వచ్చాక అయ్యే వైద్య ఖర్చులను చెల్లించేందుకు ఈ నిధిని వాడుకోవచ్చు. ఆరోగ్య బీమా సంస్థ నుంచి ఈ ఖర్చులను తిరిగి పొందిన తర్వాత, మళ్లీ దీనిని భర్తీ చేయాలి.ఎవరికి అవసరం..చాలా వైద్య అత్యవసర పరిస్థితులకు ఆరోగ్య బీమా సరిపోతుంది. అయినప్పటికీ చిన్న మొత్తంలో వైద్య నిధిని ఏర్పాటు చేసుకోవడం అవసరం. ఉదాహరణకు రూ.10వేల లోపు బిల్లులు అయినప్పుడు దానికోసం ఆరోగ్య బీమాను క్లెయిం చేసుకోకపోవడమే మంచిది. క్లెయిం చేస్తే.. పునరుద్ధరణ సమయంలో వచ్చే అదనపు బోనస్ ప్రయోజనాలను కోల్పోయే ఆస్కారం ఉంది. ఇలాంటి చిన్న ఖర్చుల కోసం ఆరోగ్య నిధిని ఏర్పాటు చేసుకోవాలి.పదవీ విరమణకు చేరువలో ఉన్న




వారికి ఆరోగ్య బీమా ప్రీమియాలు పెరుగుతాయి. ఇలాంటప్పుడు కొంత సహ చెల్లింపు చేస్తామనే నిబంధనతో పాలసీ తీసుకుంటే, ప్రీమియం ఖర్చు తగ్గుతుంది. ఈ సందర్భంలో కచ్చితంగా తమ దగ్గర వైద్య అత్యవసర నిధి ఉండేలా చూసుకోవాలి. అనుకోని పరిస్థితులు వచ్చినప్పుడు ఈ నిధి తోడుంటుంది. కాబట్టి, ఆందోళన ఉండదు.జీవన శైలి వ్యాధులున్నవారికి కొన్ని ఖర్చులను ఆరోగ్య బీమా చెల్లించదు. ఇలాంటప్పుడు డబ్బుల కోసం వెతుక్కోవాల్సిన అవసరం లేకుండా ముందే వైద్య నిధిని ఏర్పాటు చేసుకోవాలి. కొన్ని ఆరోగ్య బీమా పాలసీలు ప్రతి అంశంలోనూ పరిమితులు విధిస్తుంటాయి. ఇలాంటి వాటిని ఎంచుకున్నప్పుడు చేతి నుంచి కొంత మొత్తం భరించాల్సి వస్తుంది. అన్ని వైద్య అవసరాలకు తగ్గట్టుగా బీమా పాలసీ ఉండాలి. లేకపోతే.. కొంత డబ్బు ఆరోగ్య నిధిగా మీ దగ్గర పెట్టుకోవాల్సిందే.అంచనా మేరకే..ఆరోగ్య బీమా పాలసీకి ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. కానీ, వైద్య నిధిని మీరు సొంతంగా ఏర్పాటు చేసుకోవాలి. ఎంత మొత్తం అవసరం అనేదానికి కచ్చితమైన అంచనా వేయలేం. ఆసుపత్రిలో చేరితే, సొంతంగా ఎంత భరించాల్సి వస్తుందనే ఒక అంచనాతో దీన్ని ఏర్పాటు చేసుకోవాలి.

# ఇక అంతా అతడి చేతుల్లో




స్టార్ సంస్కృతికి నెలవైన భారత క్రికెట్లో ఆటగాళ్లను దాటి కోచ్ అందరి దృష్టిలో నిలవడం, ఆధిపత్యం చలాయించడం అరుదు! గతంలో గ్రెగ్ చాపెల్, అనిల్ కుంబ్లే లాంటి ఒకరిద్దరు కోచ్‌లు ఆటగాళ్లను అదుపు చేయాలని ప్రయత్నించి, అది సాధ్యం కాక తమ పదవులకు దూరమయ్యారు! కానీ ఇప్పుడు కొత్త కథ చూడబోతున్నాం. ఎక్కువగా జూనియర్ ఆటగాళ్లతో నిండిన భారత జట్టును కోచ్ గౌతమ్ గంభీర్ శాసించే సంకేతాలు కనిపిస్తున్నాయి. టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీల నిష్క్రమణతో గౌతీ ఇక సర్వాధికారి కాబోతున్నట్లే!

కేవలం అయిదు రోజుల వ్యవధిలో ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు భారత టెస్టు జట్టును వీడారు. ముందుగా కెప్టెన్ రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్‌కు టాటా చెప్పేయగా.. తాజాగా కోహ్లి సైతం అతడి బాటలోనే నడిచాడు. దీంతో ఒక్కసారిగా భారత టెస్టు జట్టు కళ తప్పిన భావన కలుగుతోంది అభిమానులకు. రోహిత్, కోహ్లి చరమాంకంలో ఉన్న సంగతి తెలిసిందే కానీ.. ఇప్పుడిలా ఉన్నట్లుండి ఇద్దరూ ఒకేసారి రిటైరైపోతారని అభిమానులు ఊహించి ఉండరు! రోహిత్ నిష్క్రమణతో జట్టుకు కొత్త కెప్టెన్ రాబోతున్నాడు. కుర్రాడైన శుభ్‌మన్ గిల్ పగ్గాలు అందుకోవచ్చని భావిస్తున్నారు. ఇక సచిన్, కోహ్లి లాంటి దిగ్గజ బ్యాటర్లు ఆడిన నాలుగో స్థానాన్ని ఇకపై ఎవరు భర్తీ చేస్తారన్నది ఆసక్తికరం. ఈ సంగతి పక్కన పెడితే.. జట్టులో ఇక మిగిలిన సీనియర్ ఆటగాళ్లంటే రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్, జస్‌ప్రీత్ బుమ్రా మాత్రమే. జడేజా కూడా ఇంకెంతో కాలం జట్టులో కొనసాగకపోవచ్చు. బుమ్రా గాయాలతో జట్టులోకి వస్తూ పోతూ ఉన్నాడు. రాహుల్ నిలకడ అందుకుంటే తప్ప స్టార్ ఆటగాడిగా గుర్తింపు రాదు. ఈ నేపథ్యంలో ఎక్కువగా వర్ధమాన ఆటగాళ్లతో కూడిన జట్టుపై కోచ్ గంభీర్‌కు పూర్తిగా పట్టు చిక్కడం ఖాయం. జట్టు సెలక్షన్, మ్యాచ్ ప్రణాళికలు.. ఇలా అన్నింట్లోనూ గౌతీ ముద్ర ఉండబోతోందన్నది స్పష్టం. ప్రస్తుతం జట్టులో అతడి మాటకు ఎదురుండదని చెప్పొచ్చు. ప్రయోగాలు చేయడానికి ఆస్కారముంది. అయితే అనుభవం కొరవడిన ఈ జట్టును నడిపించడం గంభీర్‌కు అంత తేలికేమీ కాదు. రోహిత్, కోహ్లి రిటైరయ్యాక ఆడబోయే తొలి సిరీసే అత్యంత కఠినమైంది. ఇంగ్లాండ్‌లో యువ జట్టుతో నెట్టుకురావడం సవాలే. ఈ సిరీస్‌లో జట్టు విఫలమైతే.. కోచ్‌గా గంభీర్ ఖాతాలో వరుసగా మూడో పరాభవం జమ అవుతుంది. అప్పుడతను తీవ్ర ఒత్తిడిలో పడతాడు. కానీ ఈ జట్టుతో ఇంగ్లాండ్‌లో విజయం సాధిస్తే మాత్రం కోచ్‌కు గొప్ప పేరు వస్తుంది. అప్పుడు భారత క్రికెట్లో నవశకం ఆరంభమైనట్లే. మరి సంధి దశలో ఉన్న జట్టును గంభీర్ ఎలా నడిపిస్తాడో చూడాలి.



# జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్సీకి అర్హుడు కానీ..: అశ్విన్

: సుదీర్ఘ ఫార్మాట్‌కు రోహిత్ శర్మ ( విరాట్ కోహ్లీ ) ఇటీవలే కొన్ని రోజుల వ్యవధిలో ఒకరి తర్వాత మరొకరు తమ రిటైర్‌మెంట్లను వరుసగా ప్రకటించారు. జూన్‌లో టీమ్‌ఇండియా అయిదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఈ నేపథ్యంలో ఆటగాళ్ల ఎంపికతో పాటు.. భారత జట్టుకు సారథిని ఎన్నుకునే బాధ్యత సెలక్టర్లపై ఉంది. జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్ పాత్రకు సరిగ్గా సరిపోతాడని టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడుతున్నాడు. కానీ మరోవైపు శుభ్‌మన్‌గిల్ ( పేరు ఎక్కువగా వినిపిస్తోంది.

'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ ఇలా ఒకేసారి ఎందుకు రిటైర్‌మెంట్ ప్రకటించారో నాకు తెలియదు. ఇది నిజంగా ఇండియన్ క్రికెట్‌కు పరీక్ష సమయం. ఇకపై టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ (లకం కానున్నాడు. ఇంగ్లండ్‌లో పర్యటించబోయే భారత జట్టులోని ఆటగాళ్ల దాదాపు కొత్తవాళ్లు. ఈ టీమ్‌లో బుమ్రానే సీనియర్. నా అభిప్రాయం ప్రకారం అతడికి కెప్టెన్ అయ్యే అన్ని అర్హతలూ ఉన్నాయి. కానీ తుది నిర్ణయం మాత్రం సెలక్టర్లదే' అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్‌తో అన్నాడు.

# వాళ్లిద్దరూ 2027 ప్రపంచకప్‌లో ఆడకపోవచ్చు




దిల్లీ: టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడొచ్చని చాలా మంది భావిస్తున్న సంగతి తెలిసిందే. కానీ వాళ్లిద్దరూ ఆ టోర్నీలో ఆడతారని తాను అనుకోవట్లేదని మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ అభిప్రాయపడ్డాడు. ''నిజాయితీగా చెబుతున్నా.. వచ్చే వన్డే ప్రపంచకప్‌లో వాళ్లు ఆడతారని నేను భావించట్లేదు. కానీ ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు. వాళ్లు గొప్ప ఫామ్‌ను అందుకుని సెంచరీల మీద సెంచరీలు కొడతారేమో. అప్పుడు దేవుడు కూడా వాళ్లను జట్టు నుంచి తప్పించలేడు'' అని అన్నాడు. రోహిత్, కోహ్లి ఈ ఏడాది భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ''ఈ ఫార్మాట్లో వాళ్లు గొప్పగా రాణించిన మాట నిజమే. కానీ ఇంతకాలం ఆడినట్లే ఇప్పుడూ ఆడగలరా? సెలక్షన్ కమిటీ ఇలాగే ఆలోచించవచ్చు. ఒకవేళ కమిటీ.. వాళ్లు కీలక పాత్ర పోషిస్తారని భావిస్తే వాళ్లిద్దరూ ప్రపంచకప్ ఆడతారు'' అని గావస్కర్ అన్నాడు. కోహ్లి, రోహిత్‌లు ఇద్దరూ సెలక్టర్లను సంప్రదించాకే నిర్ణయం తీసుకుని ఉంటారని అన్న గావస్కర్.. వాళ్లంతట వాళ్లు నిష్క్రమించినందుకు అభినందించాడు.

బుమ్రాకు టెస్టు కెప్టెన్సీ ఇవ్వాలి: టీమ్‌ఇండియా తదుపరి కెప్టెన్‌గా బుమ్రాను నియమించాలని గావస్కర్ అభిప్రాయడ్డాడు. అతడిపై పనిభారం ఎక్కువవుతుందేమోనన్న ఆందోళనను కొట్టిపారేశాడు. ''బుమ్రాకే టెస్టు కెప్టెన్సీని ఇవ్వాలన్నది నా ఉద్దేశం. ఇంకెవరిని సారథిగా నియమించినా వాళ్లు ఎప్పుడూ అతడి నుంచి అదనపు ఓవర్‌ను కోరుకుంటారు. ఎందుకంటే అతడు నంబర్‌వన్ బౌలర్, ఏ సమయంలోనైనా వికెట్లు పడగొట్టగలడు. అదే బుమ్రా కెప్టెనైతే అవసరమైనప్పుడు విశ్రాంతి తీసుకుంటాడు. గత ఓవర్లో వికెట్ తీసుకున్నప్పటికీ.. దేహం సహకరించట్లేదు అనుకుంటే విరామం తీసుకోవడానికి వెనుకాడడు. కాబట్టి కెప్టెన్సీ బుమ్రాకే ఇవ్వాలి అన్నది నా అభిప్రాయం'' అని గావస్కర్ అన్నాడు. రోహిత్ రిటైర్మెంట్ గురించి స్పందిస్తూ.. అతడెప్పుడూ మైలురాళ్ల కోసం ఆడలేదని చెప్పాడు. ''రోహిత్ ఇంకా సాధించాల్సింది అని జనం అనొచ్చు. కానీ రోహిత్ ఎప్పుడూ సంతోషం కోసమే ఆడాడు తప్ప వ్యక్తిగత మైలురాళ్ల కోసం కాదు. అతడు వేగంగా చేసే 60-70 పరుగులతో సంతృప్తి చెందేవాడు. క్రీజులో నిలదొక్కుకున్నాక కూడా రిస్క్ చేయడానికి వెనుకాడేవాడు కాదు. దాని వల్ల అతడు కొన్ని సెంచరీలు కోల్పోయి ఉండొచ్చు'' అని చెప్పాడు.




# 2025: డబ్ల్యూటీసీ ఫైనల్‌కు మేం సిద్ధం

వెల్‌బోర్న్: ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అస్త్రాలు సిద్ధమయ్యాయి. లార్డ్స్‌లో జూన్ 11న ఆరంభమయ్యే తుది పోరులో పోటీపడనున్న ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తమ జట్లను ప్రకటించాయి. ప్యాట్ కమిన్స్ సారథ్యం వహించే కంగారూ జట్టులో ఓపెనర్ సామ్ కొన్‌స్టాస్, ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ చోటు దక్కించుకున్నారు. వెన్ను గాయానికి గతేడాది శస్త్ర చికిత్స చేయించుకున్న గ్రీన్.. పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత్‌పై అరంగేట్రంలో ఆకట్టుకున్న 19 ఏళ్ల కొన్‌స్టాస్.. ఇప్పటిదాకా రెండు టెస్టులే ఆడాడు. నాథన్ లైయన్‌తో పాటు మరో స్పిన్నర్ మాట్ కునెమాన్ కూడా జట్టులో చోటు సంపాదించాడు.

దక్షిణాఫ్రికా జట్టులో ఎంగిడి: బవుమా సారథ్యంలో బరిలో దిగనున్న దక్షిణాఫ్రికా జట్టులో పేసర్ లుంగి ఎంగిడికి చోటు లభించింది. గతేడాది అక్టోబర్‌లో చివరిగా అతడు జాతీయ జట్టుకు ఆడాడు. డోప్ పరీక్షలో దొరికి ఒక నెల నిషేధానికి గురైన స్టార్ పేసర్ కాగిసో రబాడ కూడా ఈ బృందంలో ఉన్నాడు. యాన్సెన్, ముల్డర్, బోష్ లాంటి బౌలింగ్ ఆల్‌రౌండర్లతో దక్షిణాఫ్రికా బలంగా కనబడుతోంది. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ముందు జూన్ 3 నుంచి 6 వరకు జింబాబ్వేతో దక్షిణాఫ్రికా వార్మప్ మ్యాచ్ ఆడనుంది.

ఆస్ట్రేలియా: కమిన్స్ (కెప్టెన్), బోలెండ్, కేరి, గ్రీన్, హేజిల్‌వుడ్, హెడ్, ఇంగ్లిస్, ఖవాజా, కొన్‌స్టాస్, కునెమాన్, లబుషేన్, లైయాన్, స్టీవ్ స్మిత్, స్టార్క్, వెబ్‌స్టర్‌బీ రిజర్వ్: బ్రెండన్ డగెట్

దక్షిణాఫ్రికా: బవుమా (కెప్టెన్), బెడింగ్‌హామ్, బోష్, జోర్జి, యాన్సెన్, కేశవ్ మహరాజ్, మార్క్రమ్, ముల్డర్, ముత్తుస్వామి, ఎంగిడి, పీటర్సన్, రబాడ, రికిల్‌టన్, స్టబ్స్, వెరీన్

# వాళ్ల రిటైర్మెంట్ ఆశ్చర్యం కలిగించింది

దిల్లీ: ఇంగ్లాండ్ పర్యటన నేపథ్యంలో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ టెస్టు క్రికెట్ నుంచి రిటైర్ కావడం చాలా ఆశ్చర్యం కలిగించిందని మాజీ కెప్టెన్ అనిల్ కుంబ్లే అన్నాడు. వాళ్లిద్దరూ మైదానంలో వీడ్కోలుకు అర్హులని చెప్పాడు. కోహ్లి సోమవారం టెస్టు క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన నేపథ్యంలో కుంబ్లే స్పందించాడు. ''వాళ్ల రిటైర్మెంట్ చాలా ఆశ్చర్యకరం. ఇద్దరు గొప్ప ఆటగాళ్లు కొన్ని రోజుల వ్యవధిలో రిటైరయ్యారు. ఇది నేను ఊహించలేదు. ముఖ్యంగా టెస్టు క్రికెట్ ఇంకొన్నేళ్లు ఆడగల సామర్థ్యం కోహ్లిలో ఉందని అనుకున్నా. అతడిప్పుడు కేవలం వన్డే క్రికెట్లో కొనసాగుతాడు. బాగా ఆలోచించే కోహ్లి నిర్ణయం తీసుకున్నాడని అనుకుంటున్నా'' అని కుంబ్లే చెప్పాడు. ''వాళ్లిద్దరూ ఎలాంటి సందడి లేకుండా నిష్క్రమించారు. ప్రతి ఆటగాడూ తాను కోరుకున్నప్పుడు రిటైర్ కావడానికి అర్హుడు. కానీ మైదానంలో వీడ్కోలు తీసుకుంటే బాగుంటుంది. అశ్విన్ ఇంతకుముందు సిరీస్ మధ్యలో రిటైరయ్యాడు.




# విదేశీ ఆటగాళ్ల కోసం..

దిల్లీ: ఈ నెల 17న ఐపీఎల్‌ను పునరుద్ధరించాలని నిర్ణయించిన బీసీసీఐ.. విదేశీ ఆటగాళ్లను తిరిగి రప్పించడం కోసం గట్టిగా ప్రయత్నిస్తోంది. ఆటగాళ్లను భారత్‌కు పంపేలా విదేశీ బోర్డులపై ఒత్తిడి పెంచుతోంది. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ లాంటి బోర్డులతో స్వయంగా మాట్లాడాలని ఐపీఎల్ సీఓఓ హేమాంగ్ అమిన్‌ను బీసీసీఐ పెద్దలు ఆదేశించారు. ''మేం విదేశీ బోర్డులతో మాట్లాడుతున్నాం. ఐపీఎల్ ఫ్రాంఛైజీలు నేరుగా ఆటగాళ్లతో మాట్లాడుతున్నాయి. చాలా మంది విదేశీ ఆటగాళ్లు వెనక్కి వస్తారని మేం ఆశిస్తున్నాం'' అని ఓ బీసీసీఐ అధికారి చెప్పాడు. ఈ నెల 9న ఐపీఎల్ సస్పెండయ్యాక చాలా మంది విదేశీ ఆటగాళ్లు స్వదేశాలకు వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. మరోవైపు ఐపీఎల్ కోసం తిరిగి భారత్‌కు వెళ్లడంపై నిర్ణయాన్ని ఆటగాళ్లకే వదిలేస్తున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా చెప్పింది. క్రికెటర్ల నిర్ణయానికి మద్దతిస్తామని తెలిపింది.

మే 17 నుంచి పీఎస్ఎల్

లాహోర్: భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా వాయిదా పడిన పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) మే 17న తిరిగి ఆరంభం కాబోతోంది. ఈ లీగ్ సవరించిన షెడ్యూల్‌ను పీసీబీ ఛైర్మన్ మోసిన్ నఖ్వి త్వరలో విడుదల చేయనున్నారు. మే 25న ఫైనల్ జరగబోతోంది. పీఎస్ఎల్‌ను యూఏఈకి తరలించాలని అనుకున్నా.. అందుకు యూఏఈ తిరస్కరించడంతో పీసీబీ ఆ ఆలోచనను విరమించుకుంది. ఈ లీగ్‌లో మిగిలిన ఎనిమిది మ్యాచ్‌లు (ఎలిమినేటర్, క్వాలిఫయర్, ఫైనల్ కలిపి) రావల్పిండి, లాహోర్‌లో జరిగే అవకాశాలున్నాయి.

# రెండో స్థానానికి స్మృతి

దుబాయ్: ఐసీసీ మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో భారత స్టైలిష్ ఓపెనర్ స్మృతి మంధాన రెండో స్థానానికి ఎగబాకింది. శ్రీలంకలో భారత్ ముక్కోణపు సిరీస్ నెగ్గడంలో కీలక పాత్ర పోషించిన ఆమె ఒక ర్యాంకును మెరుగుపర్చుకుంది. సిరీస్‌లో స్మృతి అయిదు ఇన్నింగ్స్‌ల్లో 264 పరుగులు సాధించింది. ఫైనల్లో శ్రీలంకపై 101 బంతుల్లో 116 పరుగులు చేసింది. నంబర్‌వన్ బ్యాటర్ లారా వోల్వార్ట్‌కు ఆమె కేవలం 11 రేటింగ్ పాయింట్ల దూరంలో ఉంది. స్మృతి చివరిసారి 2019లో అగ్రస్థానం సాధించింది. బౌలర్ల ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ నాలుగో స్థానంలో ఉంది. సోఫీ ఎకిల్‌స్టోన్ నంబర్‌వన్ బౌలర్‌గా కొనసాగుతోంది. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో ఆష్లీ గార్డ్‌నర్ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది.

బ్యాంకాక్: థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో భారత కుర్రాడు మన్నేపల్లి తరుణ్ మెయిన్‌డ్రాకు అర్హత సాధించాడు. మంగళవారం పురుషుల సింగిల్స్ క్వాలిఫయర్స్‌లో అతడు 21-6, 21-19తో స్టార్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్‌కు షాకిచ్చాడు. అంతకుమందు కువాన్ (తైపీ)పై 17-21, 21-19, 21-17తో తరుణ్ విజయం సాధించాడు. తొలి రౌండ్లో నెగ్గిన అయూష్ శెట్టి.. రెండో రౌండ్లో ఓడిపోయాడు. అతడు 14-21, 20-22తో జస్టిన్ హో (మలేసియా)కు తలొంచాడు. మహిళల సింగిల్స్‌లో ఇరాశర్మ ముందంజ వేసింది. ఆమె 21-12, 21-18తో తమెవాన్ (థాయ్‌లాండ్)ను ఓడించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మోహిత-లక్షిత జంట ఇంటిముఖం పట్టింది. క్వాలిఫయర్స్ తొలి రౌండ్లో లక్షిత ద్వయం 8-21, 10-21తో యు-చాన్ (హాంకాంగ్) జోడీ చేతిలో ఓడింది.




# లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్.. ఏ మూవీ కోసం వెయిటింగ్?

'లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్' తో భారతీయ సినీ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచారు దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ( . ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ' మూవీ పనుల్లో బిజీగా ఉన్నారాయన. ఈ సినిమా విడుదలైన (ఆగస్టు 14న) తర్వాత 'పై మళ్లీ ఫోకస్ పెట్టనున్నట్టు ఇప్పటికే తెలిపారు. కార్తి 'ఖైదీ 2' 2), కమల్ హాసన్ 'విక్రమ్ 2' 2) అందులో భాగమే. విజయ్ 'లియో 2' లోకేశ్ యూనివర్స్‌లో భాగం కానుందని సమాచారం. లోకేశ్ కథ అందించి, నిర్మాతగా వ్యవహరిస్తున్న 'బెంజ్' (రాఘవ లారెన్స్) ఆ విశ్వంలోనిదే అని కోలీవుడ్ టాక్. సూర్య ప్రధాన పాత్రలో 'రోలెక్స్' )కి త్వరలో శ్రీకారం చుట్టనున్నారు లోకేశ్. మరి వీటిలో మీరు ఏ సినిమా కోసం ఎక్కువ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దిగువ పోల్‌లో మీ అభిప్రాయం తెలపండి.

# రణ్‌బీర్‌ను బాయ్‌కాట్ చేసే ధైర్యం ఎవరికీ లేదు: దర్శకుడు



ముంబయి: బాలీవుడ్‌లోని తాజా పరిస్థితులపై దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి ( కీలక వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్‌లోని దర్శక - నిర్మాతలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. హిందీ ఫిల్మ్ మేకర్స్‌కు నటీనటులపై కోపం ఉన్నా.. వాళ్లు ధైర్యం చేసి బయటకు వచ్చి చెప్పలేరన్నారు. ముఖ్యంగా 'యానిమల్' చిత్రానికి వచ్చిన విమర్శలపై ఆయన వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమా విడుదలైనప్పుడు కేవలం దర్శకుడు సందీప్ రెడ్డి వంగానే టార్గెట్ చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. రణ్‌బీర్ కపూర్ ను విమర్శించే ధైర్యం ఇండస్ట్రీలో ఎవరికీ లేదని వ్యాఖ్యానించారు.

'యానిమల్' చిత్రానికి సందీప్‌నే తప్పుపట్టడంపై మాట్లాడుతూ రణ్‌బీర్‌ను విమర్శించే ధైర్యం ఎవరికీ లేదని.. ఇండస్ట్రీలో అతడు ఎంతో పవర్‌ఫుల్ అని తెలిపారు. "అతడికి వ్యతిరేకంగా మాట్లాడే ధైర్యం ఎవరికైనా ఉందా. అతడిని విమర్శించేవారు ఎవరు? ఒక్కసారి ప్రయత్నించమని చెప్పండి. నేను సవాలు చేస్తోన్న నటీనటుల గురించి తప్పుగా మాట్లాడని ఒక్క దర్శక-నిర్మాతను చూపించండి. ఎవరినీ చూపించలేరు. ఎందుకంటే ప్రతిఒక్కరూ ఏదో ఒక సమయంలో ఎవరో ఒకరిని తిట్టినవారే. కాకపోతే పబ్లిక్‌లో మాత్రం మాట్లాడే ధైర్యం చేయరు. కాబట్టి, వాళ్లు ఇబ్బందిపడక తప్పదు. దారుణంగా యాక్ట్ చేసినా రూ.150 కోట్లు చెల్లిస్తారు. తమ అదృష్టాన్ని కూడా నటీనటులకే కట్టబెడతారు. అందుకే బాలీవుడ్‌కు దూరంగా ఉండాలనిపిస్తుంది" అని వివేక్ తెలిపారు. నిజమైన స్టార్స్‌తో తనకు ఏ ఇబ్బంది లేదన్నారు. కెరీర్ పరంగా ఏమీ సాధించకుండా స్టార్ అనే ట్యాగ్ పెట్టుకొని చలామణి అయ్యే నటీనటులంటేనే తనకు నచ్చదన్నారు.

ఇదే విషయంపై గతంలో సందీప్ రెడ్డి వంగా మాట్లాడారు. "యానిమల్'ను విమర్శించినవారంతా రణ్‌బీర్‌ను తెలివైన వ్యక్తి అని అన్నారు. ఎవరూ హీరోను విమర్శించలేదు. నాకు ఈ విషయంలో అనయాయం లేదు. కానీ.. విషయం ఏమిటంటే.. వారంతా రణ్‌బీర్‌తో కలిసి పనిచేయాలనుకుంటున్నారని నాకు స్పష్టంగా అర్థమైంది. నేను పరిశ్రమకు కొత్త కాబట్టి నన్ను విమర్శించడం చాలా సులభం. యానిమల్‌ను విమర్శించిన వారంతా రణ్‌బీర్‌తో సినిమా చేయాలనుకుంటున్నారు కాబట్టే అతడిని ఏమీ అనలేదు. ఇది నిజం" అని అన్నారు.

# రాజమౌళి 'ఈగ'తో మా సినిమాకు సంబంధం లేదు: నటుడు




'ప్రేమలు' తో తెలుగు ప్రేక్షకులను అలరించిన మలయాళ నటుడు మాథ్యూ థామస్. ఆయన ప్రధాన పాత్రలో నటించిన సరికొత్త చిత్రం 'లవ్లీ' ( ఒక మనిషికి ఈగతో ఏర్పడిన స్నేహం గురించి తెలియజేస్తూ రూపొందిన చిత్రమిది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మాథ్యూ థామస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ చిత్రానికి ప్రముఖ దర్శకుడు రాజమౌళి (%ఝయిఝఎశీబఱ్రీఱ%) రూపొందించిన 'ఈగ')కు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. 'ఈగ' ఒక యాక్షన్ థ్రిల్లర్ చిత్రమన్నారు. తమ సినిమా ఏమాత్రం అలా ఉండదని తెలిపారు.

"ఇదొక విభిన్న కథా చిత్రం. ఒక మనిషికి, ఈగకు మధ్య ఉండే స్నేహాన్ని మనసుని హత్తుకునేలా రూపొందించాం. చాలా సరదాగా ఉంటుంది. ఇదొక ఫీల్‌గుడ్ ఫిల్మ్. ప్రేక్షకులు తప్పకుండా ఎంజాయ్ చేస్తారు. మా సినిమా ట్రైలర్ చూసి చాలామంది 'ఈగ'తో పోలుస్తున్నారు. కాకపోతే, ఈ రెండు చిత్రాలకు ఎలాంటి సంబంధం లేదు. మా సినిమా కథ విభిన్నంగా ఉంటుంది. 'ఈగ' ఒక యాక్షన్ థ్రిల్లర్ మూవీలా ఉంటుంది. ఆ సినిమాలో ఈగను ఒక హీరోగా చూపించారు. కానీ, మా సినిమాలో అలాంటిది ఏమీ ఉండదు. మా సినిమాలో ఈగ పేరు లవ్లీ. అందుకే మా చిత్రానికి ఆ పేరు పెట్టాం" అని మాథ్యూ తెలిపారు.

తన గత చిత్రం 'బ్రొమాన్స్' గురించీ ఆయన మాట్లాడారు. ఆ సినిమాలో తన యాక్టింగ్‌పై వచ్చిన విమర్శలకు ఆయన స్పందించారు. "బ్రొమాన్స్'లో నేను బింటో పాత్రలో నటించా. కోపాన్ని కంట్రోల్ చేసుకోలేని వ్యక్తిగా కనిపించా. అందులోని కొన్ని సన్నివేశాల్లో నా యాక్టింగ్ బాగా లేదని చాలామంది కామెంట్స్ చేశారు. అయితే, పాత్రకు అనుగుణంగానే నేను యాక్ట్ చేశానని అనుకుంటున్నా. షూటింగ్ సమయంలోనూ ఎంతో ఆలోచించి.. చివరకు నా పాత్ర ఆవిధంగా రియాక్ట్ అయితేనే బాగుంటుందని వేము నిర్ణయించుకున్నాం. కాకపోతే సినిమా విడుదలయ్యాక ప్రేక్షకులకు అది నచ్చలేదని అర్థమైంది. వాళ్ల కామెంట్స్ విన్నాక నాక్కూడా కాస్త ఓవర్ యాక్టింగ్ చేసిన ఫీలింగ్ వచ్చింది" అని ఆయన చెప్పారు. మే 16న 'లవ్లీ' సినిమా విడుదల కానుంది. మలయాళంతోపాటు తెలుగులోనూ ఇది ప్రేక్షకులను అలరించనుంది.

# 'కింగ్‌డమ్' వాయిదా.. కొత్త రిలీజ్ డేట్ ఎప్పుడంటే




విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రానున్న చిత్రం 'కింగ్‌డమ్' మే 30న విడుదల కావాల్సిన ఈ సినిమా తాజాగా వాయిదా పడింది. దీన్ని జులై 4న విడుదల చేయనున్నట్లు టీమ్ తెలిపింది. ఈమేరకు ఓ నోట్‌ను పంచుకుంది.

"అనుకున్న సమయానికి సినిమాను రిలీజ్ చేయాలని ఎంతో ప్రయత్నించాం. కానీ, ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా దీన్ని వాయిదా వేస్తున్నాం. ఇలాంటి సమయంలో ప్రచారాలు, సెలబ్రేషన్స్ అంటూ సందడి చేయకూడదు. అందుకే మేం సినిమా జులై 4న ప్రపంచవ్యాప్తంగా మీ ముందుకు తీసుకురానున్నాం. మీ అందరూ సహకరిస్తారని ఆశిస్తున్నాం" అని టీమ్ తెలిపింది.

మొదట ఈ సినిమాను మార్చిలో విడుదల చేయాలని భావించారు. మే 30కు వాయిదా పడింది. ఇప్పుడు మరోసారి జులై 4కు వెళ్లింది. విజయ్ సరసన భాగ్యశ్రీ బోర్సే ( నటిస్తున్న ఈ సినిమాలోని పాటలు ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంటున్నాయి. ఇటీవలే ఇందులో 'హృదయం లోపల' అంటూ సాగే పాటని విడుదల చేయగా సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న 'కింగ్‌డమ్'లో విజయ్ దేవరకొండ గూఢచారిగా కనిపించనున్నారు.

# సందిగ్ధతకు తెర దించేదెప్పుడు?




సంక్రాంతి పూర్తయిందంటే చాలు సినీప్రియుల దృష్టంతా వేసవి సీజన్‌పైకి మళ్లిపోతుంది. పోటాపోటీగా అగ్ర హీరోల సినిమాలు బాక్సాఫీస్ ముందుకు వరుస కట్టేది.. థియేటర్లలో హౌస్‌ఫుల్ బోర్డులు దర్శనమిచ్చేది మళ్లీ అప్పుడే. అయితే ఈ వేసవి అగ్ర తారల మెరుపుల్లేకుండానే చప్పగా ముగియబోతుంది. అలాగని ఇండస్ట్రీలో సినిమాల్లేవని కాదు. చిరంజీవి, ప్రభాస్, పవన్ కల్యాణ్.. ఇలా క్రేజీ ప్రాజెక్ట్‌లతో ప్రేక్షకుల్ని ఊరిస్తున్న వాళ్లు చాలా మందే ఉన్నారు. వీరిలో చాలా మంది సినిమాలు ఇప్పటికే ముగింపు దశకు చేరుకున్నాయి. అందులో కొన్ని వేసవి రేసులో సందడి చేయనున్నట్లు ప్రకటనలూ వినిపించాయి. కానీ, తీరా ఆ సమయానికొచ్చే సరికి వాయిదా కబురుతో ఉసూరుమనిపించాయి. ఇప్పుడివన్నీ ద్వితీయార్ధంలో థియేటర్లలో దూకుడు చూపించనున్నట్లు ప్రచారం సాగుతున్నా.. ఆయా చిత్ర బృందాలు విడుదల తేదీ విషయంలో సందిగ్ధతను కొనసాగిస్తున్నాయి. దీంతో వీళ్లెప్పుడు థియేటర్లలో సందడి చేస్తారన్నది అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది.

నిజానికి తొలుత అనుకున్న ప్రణాళిక ప్రకారమైతే చిరంజీవి 'విశ్వంభర' సంక్రాంతి బరిలో సందడి చేయాల్సి ఉంది. కానీ, గ్రాఫిక్స్ పనులు ఆలస్యం కావడంతో వేసవిలో తెరపైకి రావడం పక్కా అనే సంకేతాలందాయి. అయితే ఇప్పటికీ ఆ వీఎఫ్‌ఎక్స్ పనులు ఓ కొలిక్కి రాకపోవడంతో.. చిత్ర బృందం విడుదల తేదీ వినిపించడంలో సందిగ్ధతను కొనసాగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇప్పుడిది 'ఇంద్ర' విడుదల తేదీ అయిన జులై 24ను లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రచారం ఊపందుకుంది. మరి ఆ తేదీనైనా చిత్ర బృందం పక్కా అంటుందా? లేదా ఆగస్టు, అక్టోబరు అంటూ సస్పెన్స్ కొనసాగిస్తుందా? అన్నది తేలాల్సి ఉంది. భారీ బడ్జెట్‌తో సోషియో ఫాంటసీ థ్రిల్లర్‌గా ముస్తాబైన ఈ సినిమాని వశిష్ఠ తెరకెక్కించారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రంలోని 'రామ రామ' పాట 25 మిలియన్లకు పైగా వీక్షణలతో ట్రెండింగ్‌లో ఉందని చిత్రవర్గాలు మంగళవారం ప్రకటించాయి.

కథానాయకుడు ప్రభాస్ ( 'ది రాజాసాబ్' విడుదల విషయంలోనూ కొన్నాళ్లుగా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఏప్రిల్‌లో విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని.. వీఎఫ్‌ఎక్స్ పనుల జాప్యం వల్ల వాయిదా వేసినట్లు చిత్ర బృందం ఆ మధ్య ప్రకటించింది. కానీ, ఇప్పుడు పూర్తి చేయాల్సిన చిత్రీకరణ కూడా చాలానే ఉన్నట్లు ప్రచారం మొదలైంది. దీంతో అసలీ సినిమా (ఏ దశలో ఉంది.. గ్రాఫిక్స్ పనులు ఎంత వరకొచ్చాయి.. అసలిది ఈ ఏడాది తెరపైకి వస్తుందా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది.. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న ప్రభాస్ తిరిగి రాగానే.. ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేసేందుకు చిత్ర వర్గాలు సన్నాహాలు చేసుకుంటున్నాయి. మరి ఆ టీజర్‌తో పాటే విడుదల తేదీ విషయంపైనా స్పష్టత ఇస్తారేమో వేచి చూడాలి. రొమాంటిక్ కామెడీ హారర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమాకి మారుతి దర్శకత్వం వహిస్తున్నారు.

కథానాయకుడు పవన్ కల్యాణ్ 'హరి హర వీరమల్లు' చిత్ర వాయిదాల పర్వం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అది ఈ ఏడాది ఇప్పటికే మార్చి, మే.. ఇలా రెండుసార్లు వాయిదా పడింది. పవన్ రాజకీయాల్లో బిజీగా ఉండటం.. దాని వల్ల ఆయన పాత్రకు సంబంధించిన చిత్రీకరణ పూర్తి కాకపోవడంతో వాయిదా వేయక తప్పని పరిస్థితి ఎదురైంది. అయితే ఎట్టకేలకు ఇటీవలే పవన్ తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణ పూర్తి చేయడంతో చిత్ర బృందం ఈ సినిమాకి (%ఝతీఱ ఝతీఖ ఎవవతీఖఎఖశ్రీశ్రీబ%) గుమ్మడికాయ కొట్టింది. ఇప్పుడిది జూన్ నెలాఖరున బరిలో దిగనున్నట్లు ప్రచారం ఊపందుకుంది. త్వరలోనే దీనిపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది.

దీంతో పాటు పవన్ చేస్తున్న మరో సినిమా 'ఓజీ' కూడా ముగింపు దశకు చేరుకున్న సంగతి తెలిసిందే. సుజిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సెప్టెంబరులో థియేటర్లలోకి దించేందుకు చిత్ర వర్గాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే పవన్ పాత్రకు సంబంధించిన చిత్రీకరణ ఓ కొలిక్కి వచ్చాకే చిత్ర బృందం విడుదల తేదీ ప్రకటించాలన్న ఆలోచనతో ఉన్నట్లు తెలిసింది.

# పిక్కకు పోషణ



అర్ధరాత్రి మంచి గాఢనిద్రలో ఉండగా పిక్క కండరాలు పట్టేయటం, తీవ్రమైన నొప్పితో నిద్రలోంచి లేవటం చాలామందికి అనుభవమే. ఇది వృద్ధుల్లో మరింత ఎక్కువ. పిక్కలు పట్టేయటానికి ప్రధాన కారణం కదలికలకు తోడ్పడే చలన నాడులు వేగంగా, మాటిమాటికీ ఉత్తేజితం కావటం. వయసు మీద పడుతున్నకొద్దీ ఈ నాడులు క్షీణిస్తూ వస్తాయి కాబట్టి వృద్ధాప్యంలో మరింత ఎక్కువగా పిక్కలు పట్టేస్తుంటాయి. అరవై ఏళ్లు పైబడ్డవారిలో సుమారు మూడింట ఒకరు, 80 ఏళ్లు దాటినవారిలో దాదాపు సగం మంది పిక్క కండరాలు పట్టేయటంతో సతమతమవుతుంటారు. కండరాలు బలంగా ఉండటానికి, పిక్కలు పట్టేయకుండా చూసుకోవటానికి వ్యాయామం కీలకమే అయినా పోషకాహారమూ ముఖ్యమే. కండరాల పనితీరును కాపాడే అలాంటి కొన్ని పోషకాలు ఇవిగో..


మెగ్నీషియం: ఇది కండరాలు వదులుగా ఉండేలా చేస్తుంది. మెగ్నీషియం మోతాదులు తగ్గితే తరచూ కండరాలు పట్టేస్తుంటాయి, బిగుసుకుపోతుంటాయి. వృద్ధుల్లో ఇది మరింత ఎక్కువ.

విటమిన్ డి: ఇది కండరాలు బలోపేతం కావటానికి, సమన్వయంతో పని చేయటానికి తోడ్పడుతుంది. క్యాల్షియాన్ని శరీరం గ్రహించుకునేలా చేయటంలో సాయం చేస్తుంది. దీంతో కండరం సరిగా సంకోచించేలా చేస్తుంది. విటమిన్ డి తగ్గితే కండర బలహీనత, కింద పడిపోయే ముప్పు పెరుగుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

విటమిన్ ఇ: యాంటీఆక్సిడెంట్‌గా పనిచేసే ఇది రక్త ప్రసరణను పెంచుతుంది. వాపు ప్రక్రియను తగ్గిస్తుంది. ఇలా కండరాలు కోలుకోవటానికి తోడ్పడుతుంది. నిస్సత్తువను నివారిస్తుంది.

కాడ్ లివర్ నూనె: ఇందులో సహజంగానే విటమిన్ డి, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలుంటాయి. ఇవి వాపు ప్రక్రియ తగ్గటానికి, కండరాలు కోలుకోవటానికి సహకరిస్తాయి. అందువల్ల కండరాలు బలంగా ఉండేలా చూసుకోవటానికి కాడ్ లివర్ నూనె మంచి పోషకమని చెప్పుకోవచ్చు. పిక్కలు పట్టేయటాన్ని తగ్గించుకోవటానికి, కదలికలు సాఫీగా సాగటానికి వృద్ధులకు బాగా తోడ్పడుతుంది.

కదలికలకు, ఇతరుల మీద ఆధారపడకుండా ఉండటానికి, మొత్తంగా ఆరోగ్య సంరక్షణకు కండరాలే కీలకం. మెగ్నీషియం, విటమిన్ డి, విటమిన్ ఇ వంటి పోషకాలను తగినంతగా తీసుకోవటం.. అలాగే చురుకుగా ఉండటం ద్వారా కండరాలను బలంగా ఉంచుకోవచ్చు. ఆహారం, అవసరమైతే మాత్రలు లేదా తేలికైన జీవనశైలి మార్పులతో కండరాలను కాపాడుకోవటం మీద శ్రద్ధ పెట్టాలి. ముఖ్యంగా వయసు మీద పడుతున్నకొద్దీ హాయిగా జీవించటానికి ఇది అత్యవసరమని గుర్తించాలి.



# పేగుపూత వేధిస్తుంటే..

కడుపు నొప్పి, మలబద్ధకం, విరేచనాలు, కడుపుబ్బరం వంటి లక్షణాలతో పేగుపూత (ఇరిటబుల్ బవల్ సిండ్రోమ్) తెగ వేధిస్తుంది. దీని బారినపడ్డవారు ఏం తినాలో అనే కాదు, ఏం తినకూడదో కూడా తెలుసుకోవాలి. ఇది కష్టమైన పనే. ఎందుకంటే పేగుపూత గలవారంతా ఒకేలా ఉండరు. ఎవరికేది సరిపడుతుందో చెప్పలేం. కానీ సరైనవి ఎంచుకుంటే లక్షణాలను అదుపులో ఉంచుకోవచ్చు.

పరిమితం చేయాల్సినవి, వదిలేయాల్సినవి

బీన్స్, శనగలు, సోయాబీన్స్, పప్పుల్లో జీర్ణం చేసుకోలేని శాక్రైడ్లు పెద్దమొత్తంలో ఉంటాయి. వీటిని మానెయ్యటమో, తగ్గించటమో చేయాలి.

క్యాబేజీ, గోబీపువ్వు, బ్రోకలీ వంటివి గ్యాస్, కడుపునొప్పికి దారితీస్తాయి. ముఖ్యంగా పచ్చిగా తింటే ఇబ్బందులు కలగజేస్తాయి.

కొందరికి పాలు, పెరుగు, మజ్జిగ, ఛీజ్ వంటివి మలబద్ధకం లేదా విరేచనాలకు దారితీయొచ్చు.

ఫ్రక్టోజ్ అనే చక్కెర ఎక్కువగా ఉండే యాపిల్స్, పుచ్చకాయ వంటివి పేగుపూత లక్షణాలను ప్రేరేపించొచ్చు.

కొందరికి కాఫీ తాగితే సాఫీగా విరేచనం కావొచ్చు గానీ కొందరిలో మలబద్ధకం లేదా విరేచనాలకు కారణం కావొచ్చు.

కూల్‌డ్రింకులు, సోడాలు కడుపుబ్బరానికి దారితీస్తాయి కాబట్టి వీటికి దూరంగా ఉండటం మేలు.

మద్యం పేగులను చికాకుకు గురిచేసి, పేగుపూత లక్షణాలను ప్రేరేపిస్తుంది.

కొవ్వు, వేపుళ్లు జీర్ణం కావటానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. దీంతో పేగుల్లో చెడు బ్యాక్టీరియా వృద్ధి చెందే ప్రమాదముంది.

కృత్రిమ తీపి పదార్థాలు గ్యాస్, విరేచనాలు కలగజేస్తాయి.

# క్యాన్సర్ కణాలు ఎందుకు విస్తరిస్తాయి?



%తొలిదశ రొమ్ముక్యాన్సర్ ఇతర భాగాలకు విస్తరిస్తుందో, లేదో అంచనా వేసే పరికరాన్ని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా సాన్‌డీగో పరిశోధకులు రూపొందించారు. ఇది కణితి కణాలు ఎంత దగ్గరగా అతుక్కున్నాయో అనేది గుర్తిస్తుంది. అంతగా అతుక్కోని కణాలు ఇతర భాగాలకు విస్తరించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ పరికరం క్యాన్సర్ ముదరకుండా చూసుకోవటానికి, మరింత మెరుగైన చికిత్సలను నిర్ణయించటానికి తోడ్పడగలదని భావిస్తున్నారు. ఇంతకీ ఇదెలా పనిచేస్తుంది? ఇది కణితి కణాలను ద్రవాలతో నిండిన సూక్ష్మ గదుల్లోంచి బలంగా నెడుతుంది. ఇలా గదుల గోడలకు అతుక్కునే సామర్థ్యాన్ని బట్టి కణాలను వేరు చేస్తుంది. వేర్వేరు దశల్లో రొమ్ము క్యాన్సర్లు గలవారి నుంచి సేకరించిన కణాలతో దీన్ని పరీక్షించగా ఆశ్చర్యకరమైన విషయాలు వెల్లడయ్యాయి. తీవ్రమైన క్యాన్సర్ కణాలు బలంగా అతుక్కొని ఉండటం లేదని, అంత తీవ్రం కాని క్యాన్సర్ కణాలు బలంగా అతుక్కొని ఉంటున్నాయని తేలింది. అంటే క్యాన్సర్ కణాల జిగురుదనంతో ఏది తీవ్రమైందో తెలుసుకోవటమే కాకుండా, ఇతర భాగాలకు విస్తరించే అవకాశాన్నీ గుర్తించే వీలుండటం విశేషం. ఈ పద్ధతితో జబ్బు నిర్ధరణ సామర్థ్యాలను మెరుగుపరచుకుంటే కణితుల తీరును బట్టి ఆయా వ్యక్తులకు అనుగుణమైన చికిత్సలను నిర్ణయించుకోవటానికీ తోడ్పడగలదని పరిశోధకులు చెబుతున్నారు. సాధారణంగా క్షీరనాళాల్లో తలెత్తే రొమ్ము క్యాన్సర్ అక్కడికే పరిమితమవుతుంది. కానీ కొందరిలో రొమ్ము లోపలి కణజాలానికీ విస్తరించి, ప్రాణాంతకంగా పరిణమిస్తుంటుంది. ఇలాంటి క్యాన్సర్ గలవారిలో ఎవరికి తీవ్రమైన చికిత్స చేయాలి? ఎవరికి మామూలు చికిత్స ఇవ్వాలి? అనేది తెలుసుకోవటానికి శాస్త్రవేత్తలు, వైద్యులు చాలాకాలంగా ప్రయత్నిస్తున్నారు. తాజా అధ్యయనంతో ఒక మార్గం లభించినట్టయ్యింది.



# నడుముకు వ్యాయామ దన్ను

నడుం నొప్పి తరచూ చూసేదే. కండరాలు పట్టేయటం, భంగిమ దెబ్బతినటం, వయసు మీద పడటం వంటివి దీనికి దోహదం చేస్తుంటాయి. కొందరిని దీర్ఘకాలం వేధించొచ్చు గానీ చాలామందిలో కొద్దిరోజులు, వారాల్లోనే తగ్గిపోతుంటుంది. ఇది తరచూ రాకుండా చూసుకోవటానికి కొన్ని వ్యాయామాలు తోడ్పడతాయి. ముఖ్యంగా నడుము భాగానికి దన్నుగా నిలిచే కండరాల బిగువు తగ్గించే, బలోపేతం చేసేవి మేలు చేస్తాయి. ఇవి అలాంటివే.

మోకాళ్లను ఛాతీకి తాకించటం

వెల్లకిలా పడుకొని కాళ్లను చాచాలి. ఒక మోకాలును పైకి లేపాలి.

మోకాలిని రెండు చేతులతో పట్టుకొని, ఛాతీ వద్దకు లాగాలి.

కడుపు కండరాలను బిగుతుగా పట్టి ఉంచి, వెన్నెముకతో నేలను అదమాలి.

5 సెకండ్లు అలాగే ఉండి, యథాస్థితికి రావాలి. రెండో మోకాలితోనూ ఇలాగే చేయాలి.

ఉదయం, సాయంత్రం 2-3 సార్లు చేయాలి.

నడుం అటూఇటూ తిప్పటం

వెల్లకిలా పడుకొని మోకాళ్లను వంచాలి. పాదాలను నేలకు తాకించాలి.

భుజాలను నేలకు బలంగా తాకించి ఉంచాలి.

రెండు మోకాళ్లను వీలైనంతవరకూ ఒక వైపునకు వంచాలి. 5-10 సెకండ్లు అలాగే ఉండాలి.

యథాస్థితికి వచ్చి, మరోవైపూ ఇలాగే చేయాలి.

దీన్ని ఐదు సార్లతో ఆరంభించి క్రమంగా పెంచుకుంటూ రావాలి.

కడుపు బిగువుగా

వెల్లకిలా పడుకొని మోకాళ్లను వంచాలి. పాదాలను నేలకు తాకించాలి.

కడుపు కండరాలను కటి భాగం నుంచి దూరంగా వస్తున్నట్టుగా బిగువుగా పట్టి ఉంచాలి. 5 సెకండ్లు అలాగే ఉండాలి.

వీపును చదునుగా, వదులుగా ఉండేలా చేసి.. బిగువుగా పట్టి ఉంచిన కడుపు కండరాలను నేల వైపు లాక్కోవటానికి ప్రయత్నించాలి.

5 సెకండ్లు అలాగే ఉండి, కండరాలను వదులుగా చేసి, యథాస్థితికి రావాలి.

దీన్ని ఐదు సార్లతో ఆరంభించి క్రమంగా పెంచుకుంటూ రావాలి.

# అలర్జీతోనూ చెవి నొప్పి



అలర్జీ అనగానే తుమ్ములు, ముక్కు దిబ్బడ, కళ్లు దురద పెట్టటం, ఉబ్బటం వంటివే ముందుగా గుర్తుకొస్తాయి. కానీ చెవి నొప్పి, దురద కూడా తలెత్తొచ్చు. అప్పటికే నొప్పి ఉంటే తీవ్రం కావొచ్చు కూడా. మన చెవి బయటి, మధ్య, లోపలి.. ఇలా మూడు భాగాలుగా ఉంటుంది. మధ్య చెవి నుంచి వచ్చే సన్నటి గొట్టం (యూస్టేషియన్ ట్యూబ్) ముక్కు వెనకాల కలుస్తుంటుంది. ఇది మధ్య చెవి నుంచి ద్రవాలను బయటకు తీసుకు రావటం ద్వారా లోపల ఒత్తిడిని తగ్గిస్తుంది. అలర్జీతో ముక్కు బిగుసుకుపోతే వాచిన కణజాలం యూస్టేషియన్ గొట్టాన్ని పాక్షికంగా లేదా పూర్తిగా మూసేయొచ్చు. దీంతో పొడుస్తున్నట్టుగా లేదా స్వల్పంగా నొప్పి పుట్టొచ్చు. చెవి దిబ్బడ వేసినట్టుగానూ అనిపించొచ్చు.

# కళ్లలో డిమెన్షియా జాడ



మ్మశక్యం కానివైనా కొన్నింటిని నమ్మి తీరాల్సిందే. డిమెన్షియా, చూపు మధ్య సంబంధం ఇలాంటిదే. చూపు తగ్గటం వంటి మార్పులు డిమెన్షియాకు సంకేతం కావొచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. డిమెన్షియా నిర్ధరణ కావటానికి 12 ఏళ్ల ముందే ఇవి జబ్బును పట్టి చూపుతుండటం విశేషం. అంటే క్రమం తప్పకుండా చూపును పరీక్షించుకోవటం, సమస్యలకు చికిత్స తీసుకోవటం ద్వారా డిమెన్షియా లక్షణాలను ముందే గుర్తించే అవకాశముందన్నమాట. ఇంతకీ ఈ రెండింటికీ సంబంధమేంటి?

కళ్లు మెదడుకు వాకిళ్లని చెప్పుకోవచ్చు. చూపు పోవటం, ఇతరత్రా మార్పులు చాలావరకూ డిమెన్షియా తొలి లక్షణాలతో ముడిపడి ఉండటమే దీనికి నిదర్శనం. మనం కళ్లతో చూసే దృశ్యాల ఆధారంగానే మెదడు ఆయా విషయాలను విడమరచుకుంటుంది, అంచనా వేస్తుంది, సమాచారాన్ని సంగ్రహిస్తుంది. పుస్తకం చదవటం దగ్గరి నుంచి వాహనాలను నడుపుతున్నప్పుడు పరిసరాలను గమనించటం వరకూ కళ్లు మనకు దారి చూపటవేం కాదు.. చుట్టుపక్కల పరిస్థితులను మనమెలా అర్థం చేసుకుంటున్నామో కూడా తెలియ జేస్తాయి. దృశ్యాలను సరిగా విడమరచుకోలేక పోతున్నామంటే మెదడులో ఎంతోకొంత ప్రేరణ తగ్గిందనే అర్థం. చూపు తగ్గటం డిమెన్షియా తొలి హెచ్చరిక సంకేతం కావొచ్చని తాజా అధ్యయనం ఒకటి గట్టిగా చెప్పటం గమనార్హం. సుమారు 15 ఏళ్ల పాటు పరిశీలించి ఈ విషయాన్ని గుర్తించారు. ఇందులో కొందరిని ఎంచుకొని, దృశ్యాలను గుర్తించే సామర్థ్య పరీక్షను నిర్వహించారు. కదులుతున్న చుక్కల మధ్య ఉన్న త్రికోణాలను గుర్తించాలని సూచించారు. వీటిని ఎంత వేగంగా పసిగడుతున్నారో అధ్యయనం మొదట్లో నమోదు చేశారు. త్రికోణాలను నెమ్మదిగా గుర్తించినవారు,

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy